ninadam.in


# నినాదం

తెలుగు దినపత్రిక

సోమవారం 3- 11 - 2025 | సంపుటి : 22 | సంచిక : 42 | పేజీలు : 12 + 8 వెల : రూ. 7/-

నిఖార్సైన జర్నలిజం

Published from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## బాహుబలి రాకెట్ ప్రయోగం
# సక్సెస్..
## 16 నిమిషాల్లోనే..

బహుబలి రాకెట్ ప్రయోగం విజయవంతం అయింది. ఇస్రో శాస్త్రవేత్తలు శ్రీహరి కోట నుంచి ఎంవీ3-వీ5 రాకెట్‌ను సక్సెస్‌ఫుల్‌గా నింగిలోకి ప్రయోగించారు. ఆదివారం సాయంత్రం 5.26 నిమిషాలకు రాకెట్ నింగిలోకి నిప్పులు చిమ్ముకుంటూ ఎగిరింది. ఈ CMS-3 వీ5 రాకెట్ CMS-3 ఉపగ్రహాన్ని నింగిలోకి మోసుకెళ్లింది. 16 నిమిషాల 09 సెకన్లలోనే CMS-3 ఉపగ్రహం కక్ష్యలోకి ప్రవేశించింది. కాగా, ఇస్రో ప్రవేశపెట్టిన ఉపగ్రహాల్లో CMS-3అతిపెద్దది కావటం విశేషం.

ఈ ఉపగ్రహం బరువు 4,410 కిలోలు. CMS-3ఉపగ్రహం భారత్‌కు సమాచార సేవలు అందించనుంది. ఈ ఉపగ్రహం ద్వారా సమాచార వ్యవస్థ మెరుగుపడడంతోపాటు సముద్ర వాతావరణ పరిస్థితులను తెలుసుకునే అవకాశం కలుగుతుంది. ఇక, కౌంట్ డౌన్ ప్రారంభానికి ముందు ఇస్రో ఛైర్మన్ వీ నారాయణ, షార్ డైరెక్టర్ పద్మ కుమార్‌లు రాకెట్ నమూనాలకు తిరుమల శ్రీవారి ఆలయంలో.. శ్రీకాళహస్తిలోని స్వామి వారి సన్నిధిలో.. సూళ్లూరుపేటలోని చెంగాళమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మరోసారి మోడీపై రాహుల్ విమర్శలు



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదివారం బిహార్ ఎన్నికల ప్రచారంలో మరోసారి ప్రధాని నరేంద్ర మోడీపై తీవ్ర విమర్శలు గుప్పించారు.

2

## మెక్సికో షాపింగ్ కాంప్లెక్స్‌లో భారీ పేలుడు..
### 23 మంది మృతి
### సొనోరా గవర్నర్ సంతాపం




# లండన్‌లో సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు . సతీమణి భువనేశ్వరితో కలిసి వ్యక్తిగత పర్యటన నిమిత్తం లండన్ చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం దంపతులకు అక్కడి తెలుగు కుటుంబాలు ఘన స్వాగతం పలికాయి. తెలుగు వారిని చంద్రబాబు దంపతులు ఆప్యాయంగా పలకరించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ, హెరిటేజ్ ఫుడ్స్ ఎండీగా ఉన్న భువనేశ్వరికి 'ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్' (ఐఓడీ) సంస్థ 2025 సంవత్సరానికి డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డును నవంబరు 4న లండన్‌లో ప్రదానం చేయనుంది. హెరిటేజ్ ఫుడ్స్‌కు 'ఎక్సలెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్స్' విభాగంలో గోల్డెన్ పీకాక్ అవార్డునూ ఆ సంస్థ ఎండీ హోదాలో అదే వేదికపై భువనేశ్వరి అందుకోనున్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ప్రజాసేవ, సామాజిక సాధికారతకు పాటుపడుతున్నందుకు భువనేశ్వరిని విశిష్ట వ్యక్తిగా గుర్తిస్తూ ఐఓడీ సంస్థ డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డును అందిస్తోంది. ఈ కార్యక్రమం లండన్‌లోని గ్లోబల్ కన్వెన్షన్‌లో జరగనుంది. గతంలో మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం, హిందూజా గ్రూప్ కో ఛైర్మన్ గోపీచంద్, ఆదిత్య బిర్లా సెంటర్ ఫర్ కమ్యూనిటీ ఇనిషియేటివ్స్ ఛైర్‌పర్సన్ రాజశ్రీ బిర్లా తదితరులు ఈ అవార్డును అందుకున్నారు. వ్యక్తిగత పర్యటన తర్వాత సీఎం లండన్ పారిశ్రామికవేత్తలు, ప్రవాసాంధ్రులతో భేటీ



అవుతారు. విశాఖలో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు వారిని ఆహ్వానిస్తారు. నవంబరు 6న ఆయన తిరిగి అమరావతికి చేరుకుంటారు.

## తీవ్ర విషాదం.. ముగ్గురు మృతి



**నెల్లూరు, (నినాదం):** ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లాలో ఆదివారం తీవ్ర విషాదం నెలకొంది. ఇందుకూరుపేట మండలం మైపాడు బీచ్‌లో ఈతకెళ్లి ముగ్గురు యువకులు మృతి చెందారు. మృతులు నారాయణరెడ్డిపేటకి చెందిన వారిగా గుర్తించారు. సెలవు దినం కావడంతో ముగ్గురు స్నేహితులు బీచ్‌కి వెళ్లారు. ఈ క్రమంలోనే ఈతకు వెళ్లి గల్లంతయ్యారు. ఘటనాస్థలికి వెంటనే చేరుకున్న మెరైన్ పోలీసులు.. సముద్రంలో గాలించి మృతదేహాలని వెలికి తీశారు. ఈ ఘటనకు సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

Bihar Elections

## అర్బన్ నక్సలైట్లకు
# నిద్ర కరువైంది
### ప్రధాని మోడీ

**ఆపరేషన్ సిందూర్ దెబ్బకు కాంగ్రెస్ ఇంకా కోలుకోలేదు.. బిహార్‌లో మోడీ ఫైర్**



**బిహార్,(నినాదం):** కాంగ్రెస్ తలపై తుపాకీ పెట్టి సీఎం పోస్టును ఆర్జేడీ లాగేసుకుందని ప్రధాని మోడీ ఆరోపించారు. సీఎం అభ్యర్థిగా ఆర్జేడీ ఉండాలని కాంగ్రెస్ ఏన్నడూ కోరుకోలేదని కానీ ఆ అవకాశాన్ని ఆర్జేడీ ఎన్నడూ కోల్పోలేదన్నారు. ఇవాళ బిహార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మోడీ కాంగ్రెస్, ఆర్జేడీపై నిప్పులు చెరిపారు.

నేను అంతర్గతంగా జరిగిన విషయం మీతో పంచుకుంటాను. నామినేషన్ల ఉపసంహరణ గడువుకు ఒక రోజు ముందు బిహార్ లో మూసిన తలుపుల వెనుక దొంగాట సాగిందనని చెపపారు. తుపాకీ పట్టుకుని కాంగ్రెస్ నుంచి ఆర్జేడీ ముఖ్యమంత్రి పదవిని దొంగిలించిందని, తమను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకిటించమని కాంగ్రెస్ పై ఆర్జేడీ బలవంతం చేసిందని ఆరోపించారు. ఈ రెండు పార్టీల మధ్య తీవ్రమైన గొడవలు ఉన్నాయనీ, మేనిఫెస్టోపై కాంగ్రెస్ ను ఆర్జేడీ సంప్రదించనే లేదని ఆరోపించారు. ఎన్నికలకు ముందే పరస్పరం ఇంత ద్వేశం ఉంటే ఆ తర్వాత ఒకరి తలలు మరొకరు బద్దలు కొట్టుకుంటారని ఇలాంటి వ్యక్తులు బిహార్ అభివృద్ధి కోసం పని చేయగలరా అని ప్రశ్నించారు. లాలూ ప్రసాద్ యాదవ్ పాలనను అడవి రాజ్యం అని అభివర్ణించారు.

ఇక ఆపరేషన్ సిందూర్ విజయవంతం తర్వాద యావత్ దేశం గర్వపడింది కానీ కాంగ్రెస్ దాని మిత్రపక్షమైన ఆర్జేడీ ఇష్టపడలేదని పీఎం ఆరోపించారు. ఆపరేషన్ సిందూర్ లో పాకిస్థాన్ లో పేలుళ్లు జరిగాయి కానీ కాంగ్రెస్ రాజకుటుంబం నిద్రలేని రాత్రులు గడుపుతోందనన్నారు. ఆపరేషన్ సిందూర్ షాక్ నుం పాకిస్తాన్, కాంగ్రెస్ నామ్?దార్లు, దాని మిత్రపక్షమైన ఆర్జేడీ ఇంకా కోలుకోలేదని ధ్వజమెత్తారు.

## తొక్కిసలాట ఘటనను వైకాపా రాజకీయంగా వాడుకుంటోంది
### మంత్రి సంధ్యారాణి



**కాశీబుగ్గ(నినాదం):** శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనను వైకాపా రాజకీయంగా వాడుకుంటోందని మంత్రి సంధ్యారాణి ) విమర్శించారు. తొక్కిసలాటపై రాజకీయాలు చేయడం దుర్మార్గమన్నారు. తొక్కిసలాట ఘటనను వైకాపా రాజకీయంగా వాడుకుంటోంది: మంత్రి సంధ్యారాణి

వైకాపా చర్యలు ప్రజాస్వామ్య విలువలు, మానవత్వానికి విరుద్ధమని మండిపడ్డారు. తొక్కిసలాటపై విచారణకు ఇప్పటికే ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని గుర్తుచేశారు. బాధిత కుటుంబాల బాధను అర్థం చేసుకుని అన్ని వర్గాలు ఐక్యంగా నిలిచి సహాయం చేయాలన్నారు. దుఃఖంలో ఉన్న కుటుంబాల పట్ల వైకాపా నేతలు అనవసర ప్రచారాలు చేయడం దారుణమని చెప్పారు. ప్రజల భద్రత తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమన్నారు.

**ఘటనాస్థలాన్ని పరిశీలించిన మంత్రి ఆనం**

తొక్కిసలాట నేపథ్యంలో దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఘటనాస్థలాన్ని పరిశీలించారు. స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఆయన పరామర్శించారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

### కాశీబుగ్గ ఘటనను మరిపించేందుకు
# జోగి అరెస్ట్
### వైసీపీ అధినేత వైఎస్ జగన్



**కడప,(నినాదం)** నిన్న కాశీబుగ్గలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తుల మధ్య జరిగిన తొక్కిసలాట ఘటన నుంచి ప్రజలను డైవర్ట్ చేసేందుకు నేడు జోగి రమేష్ ను అక్రమంగా అరెస్ట్ చేశారని వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో ప్రభుత్వ వైఫల్యాలు వర్సెస్ డైవర్షన్ పాలిటిక్స్ పేరుతో వీడియో షేర్ చేశారు. జోగి రమేష్ అరెస్ట్ అక్రమమని, ఆయన అరెస్టును ఖండిస్తున్నానని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలోనే నకిలీ మద్యం తయారు చేసి.. ఇప్పుడు తమ పార్టీవారిపై బురదజల్లి అక్రమంగా అరెస్టులు చేస్తున్నారని జగన్ ఆరోపించారు. మొంథాతుపాన్, కాశీబుగ్గ ఘటనల్లో ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఇలా కుట్ర పన్నారని ఆరోపించారు.

02

### జగన్ హయాంలో ప్రకృతి విపత్తులు వస్తే
# గాలికొదిలేశారు..
## మంత్రి నిమ్మల ఫైర్
### తుఫాను బాధితులకి సాయం అందజేత



**పశ్చిమగోదావరి(నినాదం):** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై మంత్రి నిమ్మల రామానా యుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో ప్రకృతి విపత్తులు వస్తే పట్టించుకోకుండా గాలికొదిలేశా రని విమర్శించారు. ఆదివారం పశ్చిమగోదావరి జిల్లా యలమం చిలి మండలంలో మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన లక్ష్మీపాలెం, గంగడపాలెం గ్రామాల్లో మంత్రి నిమ్మల రామానాయుడు పర్యటిం చారు. ఈ క్రమంలో తుఫాను వల్ల నష్టపోయిన బాధితులకి ప్రభుత్వ సహాయం అందజేశారు.

02

### మణుగూరు బీఆర్ఎస్
## పార్టీ ఆఫీస్‌పై దాడి..
### 144 సెక్షన్ అమలు

02



**మణుగూరు,(నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు వివాదంతో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద పోలీసులు 144 సెక్షన్ అమలు చేశారు. ప్రజలు గుంపులు, గుంపులుగా ఉండవద్దని పోలీసులు హెచ్చరించారు.

### జోగి రమేశ్‌ని విచారిస్తున్న
# పోలీసులు..
## సంచలన విషయాలు వెలుగులోకి..!
### ఏ19గా జోగి సోదరుడు జోగి రాము?
### రమేశ్ ఇంట్లో ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు



**విజయవాడ, నినాదం :** నకిలీ మద్యం కేసు లో మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత జోగి రమేశ్‌ని ఆదివారంఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. నకిలీ మద్యం కేసులో జోగి రమేశ్ విచారణ పూర్తి అయింది. సుమారు 7గంటల పాటు జోగి రమేశ్‌ని సిట్, ఎక్సైజ్ పోలీసులు విచారించారు. జోగి రమేశ్, ఆయన సోదరుడు జోగి రాముని వేర్వేరుగా అధికారులు విచారిం చారు. అధికారుల విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ కేసులో ఏ18గా జోగి రమేశ్‌ని అధికారులు చేర్చనున్నారు. ఏ19గా జోగి సోదరుడు జోగి రాముని చేర్చనున్నారు అధికారులు. జనార్ధన్‌తో ఉన్న సంబంధాలు, ఆఫ్రికా వెళ్లే ముందు జనార్ధన్ ఇంటికి వచ్చి కలిసిన భేటీపై జోగి బ్రదర్స్‌ని అధికారులు ప్రశ్నించారు. అయితే, జోగి రాముకి, జనార్ధన్‌కు మధ్య ఫైనాన్షియల్ లింకులపై వరుస ప్రశ్నలని అధికారులు సంధించారు. ఈ నేపథ్యంలోనే జోగి రమేశ్‌ను, విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించేందుకు పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నారు. జోగి రమేశ్‌కి ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం విజయవాడ కోర్టులో ప్రవేశపెట్టనున్నారు.

అలాగే, నకిలీ లిక్కర్ కేసులో జోగి రమేశ్ ఇంట్లో ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు చేస్తున్నారు. జోగి రమేశ్‌కి సంబంధించిన రెండు ఫోన్లు, ఆయన భార్య వాడిన మరో ఫోన్‌ని ఎక్సైజ్ పోలీసులు సీజ్ చేశారు. జోగి రమేశ్ ఇంటి సీసీటీవీ ఫుటేజీని కూడా స్వాధీనం చేసుకున్నారు. జోగి రమేశ్ ఇంట్లో క్లూస్ టీమ్ అధికారులు సోదాలు పూర్తి చేశారు.

# విశాఖలో డ్రగ్స్ కలకలం..
## అడ్డంగా దొరికిన వైసీపీ డ్రగ్స్ దొంగలు!

**విశాఖపట్నం, (నినాదం) :** విశాఖపట్నం లో ఈగల్ టీం , సిటీ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆదివారం తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు. డ్రగ్స్ తరలిస్తున్నారనే సమాచారం రావడంతో అధికారులు వెంటనే రంగంలోకి దిగి ఆపరేషన్ చేపట్టారు. ఈ ఆపరేషన్‌లో డ్రగ్స్ తరలిస్తున్న చరణ్ అనే యువకుడిని పోలీసులు పట్టుకున్నారు. యువకుడి దగ్గరి నుంచి 36 ఎల్ఎస్‌డీ బ్లాట్స్ స్వాధీనం చేసుకున్నారు.



యువకుడు చరణ్‌ని పోలీసులు సమగ్రంగా విచారిస్తున్నారు. ఈ విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ క్రమంలో విశాఖపట్నంలో కొంతమంది ప్రముఖుల కోసం ఈ డ్రగ్స్ తీసుకువచ్చినట్లు విచారణలో వెల్లడైంది. ఈ నేపథ్యంలోనే పట్టుబడ్డ యువకుడు ఇచ్చిన సమాచారంతో వైసీపీ స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడు కొండారెడ్డిని అదుపులోకి తీసుకొన్నట్లు సమాచారం. యువకుడు చరణ్‌ని పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.

కొండారెడ్డిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే కొంతమంది రాజకీయ నేతలపై కూడా పోలీసులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. అయితే, పట్టుబడిన యువకుడు చరణ్ బెంగళూరు నుంచి విశాఖపట్నానికి డ్రగ్స్ తీసుకువచ్చినట్లు పోలీసులు గుర్తించారు. డ్రగ్స్ అమ్మినా, కొన్నా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏపీలో డ్రగ్స్ దందాని పూర్తిగా అరికడతామని పేర్కొన్నారు. డ్రగ్స్‌పై ఎలాంటి సమాచారం తెలిసినా తమకు వెంటనే తెలియజేయాలని ఈగల్ టీం, విశాఖపట్నం టాస్క్‌ఫోర్స్ పోలీసులు సూచించారు.



## పేదలకు ఒక న్యాయం పెద్దలకు మరో న్యాయమా?..
### కేటీఆర్ ఫైర్

**హైదరాబాద్, (నినాదం):** బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ హయాంలో నగరంలో ఫ్లై ఓవర్లు, అండర్ పాసులు నిర్మించామని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కొత్త జిల్లాలను ఏర్పాటు చేశామని, ఫ్లోరైడ్ మహమ్మారిని తరిమేశామని చెప్పారు. రేవంత్ సర్కార్ కొత్తగా ఒక్క నిర్మాణం చేపట్టలేదని దుయ్యబట్టారు. 500 రోజుల్లో కేసీఆర్ తిరిగి అధికారంలోకి వస్తారని ధీమా వ్యక్తం చేశారు.



02

## కేకే సర్వే దుమారం..
### సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా వస్తున్న సర్వేలపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఫేక్ సర్వేలను ప్రజలు నమ్మొద్దన్నారు.

## గాలికొదిలేశారు.. మంత్రి నిమ్మల ఫైర్

పశ్చిమగోదావరి: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో ప్రకృతి విపత్తులు వస్తే పట్టించుకోకుండా గాలికొదిలేశారని విమర్శించారు. ఆదివారం పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలంలో మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన లక్ష్మీపాలెం, గంగడపాలెం గ్రామాల్లో మంత్రి నిమ్మల రామానాయుడు పర్యటించారు. ఈ క్రమంలో తుఫాను వల్ల నష్టపోయిన బాధితులకి ప్రభుత్వ సహాయం అందజేశారు. అలాగే, మత్స్యకార కుటుంబాలకు 50 కేజీల బియ్యం,5 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడారు.
మొంథా తుఫాను ప్రభావంతో ఏపీలోని పలు జిల్లాల్లో తీరని నష్టం కలిగిందని చెప్పుకొచ్చారు. తుఫాను చర్యలపై సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడూ అధికారులని, మంత్రులని అప్రమత్తం చేశారని తెలిపారు. మొంథా తుఫాన్ తీరం దాటిన మరుసటి రోజు నుంచే కూటమి ప్రభుత్వంలో సహాయం అందిస్తున్నామని స్పష్టం చేశారు మంత్రి నిమ్మల రామానాయుడు. గత వైసీపీ పాలనలో ప్రకృతి విపత్తులు వస్తే సాయం మాట అటు ఉంచి కనీసం పలకరించే వారే లేరని విమర్శించారు. నాడు జగన్ గాలిలో పర్యటించి ఇచ్చిన హామీలు గాలిలోనే కలిసిపోయాయని ఎద్దేవా చేశారు. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో గత వైసీపీ ప్రభుత్వం రూ.10 వేలు ఇస్తే, నేడు రూ.20 వేలకు పెంచి ఇచ్చామని మంత్రి నిమ్మల రామానాయుడు ఉద్ఘాటించారు.

## మణుగూరు బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌పై దాడి..
### 144 సెక్షన్ అమలు

**మణుగూరు:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు వివాదంతో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద పోలీసులు 144 సెక్షన్ అమలు చేశారు. ప్రజలు గుంపులు, గుంపులుగా ఉండవద్దని పోలీసులు హెచ్చరించారు. సాయంత్రం 5 గంటలకు పార్టీ కార్యాలయం ముందు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ తరుణంలో ఆయన వ్యాఖ్యలపై ఉత్కంఠ నెలకొంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరుగకుండా పార్టీ కార్యాలయం వద్ద పోలీస్ బలగాలు భారీగా మోహరించాయి.
2018 అసెంబ్లీ ఎన్నికల్లో పినపాక నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా రేగా కాంతారావు విజయం సాధించి కొద్దికాలం తరువాత బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లారు. ఆ సమయంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని కాంతారావు.. బీఆర్ఎస్ పార్టీ ఆఫీసుగా మార్చారు. దీనిపై అప్పట్లోనే కాంగ్రెస్ కార్యకర్తలు రేగాకాంతారావు తీరుపై మండిపడ్డారు. ప్రస్తుతం గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున పోటీ చేసిన రేగా కాంతారావు ఓటమి పాలయ్యారు.

కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన పాయం వేంకటేశ్వర్లు గెలుపొందారు. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉండటంతో మళ్లీ కార్యాలయ వివాదం తెరమీదకు వచ్చింది. ఈ క్రమంలోనే ఆదివారం ఉదయం ఆఫీసు వద్దకు వెళ్లిన కాంగ్రెస్ కార్యకర్తలు.. ఫర్నిచర్ ధ్వంసం చేసి నిప్పంటించారు. అప్రమత్తమైన అగ్నిమాపక సిబ్బంది.. ఘటనా స్థలికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.

### కాశీబుగ్గ ఘటనను మరిపించేందుకు
# జోగి అరెస్ట్

నకిలీ మద్యం వ్యవహారంతో చంద్రబాబుకు భయం పట్టుకుంది... అందుకే సీబీఐ విచారణ జరిపించాలని పిటిషన్ వేసిన మర్నాడే జోగి రమేష్ ను అక్రమంగా అరెస్ట్ చేశారని దుయ్యబట్టారు. నకిలీ మద్యంలో వారి ప్రమేయమే లేకపోతే సీబీఐ ఎంక్వైరీకి భయమెందుకని జగన్ ప్రశ్నించారు "నారా చంద్రబాబు నాయుడు గారూ.. మీ నకిలీ మద్యం ఫ్యాక్టరీలు బయటపడ్డ వ్యవహారంలో అడ్డంగా మీరు దొరికిపోయి, దీని నుంచి తప్పించుకోవడానికి నిస్సిగ్గుగా కుట్రలకు పాల్పడుతూ మా పార్టీకి చెందిన బీసీ నాయకుడు, మాజీ మంత్రి జోగిరమేష్‌ను అన్యాయంగా అరెస్టు చేశారు. ముమ్మాటికీ ఇది అక్రమ అరెస్టు. జోగిరమేష్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాను.
గత 18 నెలలుగా ప్రభుత్వం మీది పాలన మీది. పట్టుబడ్డ నకిలీ మద్యం మీ హయాంలోనిది. పట్టుబడ్డవారిలో మీ పార్టీనుంచి ఎన్నికల్లో పోటీచేసిన ఎమ్మెల్యే అభ్యర్థి మొదలు, మీతోనూ, మీ కొడుకుతోనూ, మీ మంత్రులతోనూ, మీ ఎమ్మెల్యేలతోనూ, అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నవారే.

మీరు తయారు చేసిన మీ నకిలీ మద్యాన్ని అంతా అమ్మేది, మీరు తీసుకు వచ్చిన మీ ప్రైవేటు లిక్కర్ షాపుల్లోనే, మీ కార్యకర్తలు, నాయకులు నడిపే బెల్టుషాపుల్లోనే, పర్మిట్ రూముల్లోనే. మరి తయారీ మీది, చేసిన వారు మీవారు, అమ్మేదీ మీరే, కాని బురదజల్లేది, అక్రమ అరెస్టులు చేసేది మాత్రం మావాళ్లని.

నిన్న కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాటకు కారణమైన ప్రభుత్వ వైఫల్యాల నుంచి దృష్టిమళ్లించడానికి, మొంథా తుపాను కారణంగా కుదేలైన రైతు గోడును పక్కదోవపట్టించడానికి ఈ అక్రమ అరెస్టుకు పాల్పడి, దుర్మార్గానికి ఒడిగట్టారు. నకిలీ మద్యం వ్యవహారంపై సీబీఐ విచారణ జరిపించాలంటూ జోగిరమేష్ హైకోర్టులో పిటిషన్ వేసిన మరుసటిరోజే అరెస్టుకు దిగారంటే చంద్రబాబుగారు.. మీరు ఎంతగా భయపడుతున్నారో అర్థం అవుతోంది. నకిలీ మద్యం వ్యవహారంలో మీ ప్రమేయం, మీ మనుషుల ప్రమేయం లేకపోతే సీబీఐ చేత విచారణకు భయమెందుకు చంద్రబాబుగారూ? ఎందుకు వెనకడుగు వేస్తున్నారు? మీ జేబులో ఉన్న సిట్ మీరు ఏం చెప్తే అది చేస్తుంది. మీరు సిట్ అంటే సిట్.. స్టాండ్ అంటే స్టాండ్. మీ మాఫియా వ్యవహారాల మీద మీరే విచారణ చేయించడం హాస్యాస్పదం కాదా? ఇలాంటి రాక్షస పాలనలో మీ నుంచి ఏమి ఆశించగలం." అని జగన్ ఎక్స్ లో చేసిన పోస్టులో పేర్కొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరి మృతి

బీబీ నగర్, నవంబర్ 2: యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం



జరిగింది. బీబీ నగర్ హైవేపై ఓ వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఆ వెంటనే అక్కడ నిలుచుని ఉన్న యువతి, యువకుడిపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో యువకుడు అక్కడికక్కడే మృతిచెందగా.. పక్కనే ఉన్న చెరువులో పడి యువతి మృతి చెందింది. ప్రమాద సమయంలో వాహనంలో ఉన్న మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం భువనగిరి ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదానికి సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

## మరోసారి మోడీపై రాహుల్ విమర్శలు

**న్యూఢిల్లీ,(నినాదం):** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదివారం బిహార్ ఎన్నికల ప్రచారంలో మరోసారి ప్రధాని నరేంద్ర మోడీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బెగుసరాయ్ లో నిర్వహించిన సభలో మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో బిహార్‌కు వచ్చి అనేక ప్రసంగాలు, వాగ్దానాలు చేస్తారని కానీ ఎన్నికల తర్వాత రాష్ట్రం వైపు కన్నెత్తి కూడా చూడరని ఆరోపించారు. రాష్ట్రంలో నిరుద్యోగం గురించి ప్రశ్నలు లేవనెత్తకుండా యువత దృష్టిని మళ్లించడానికి వారిని రీల్స్ చూడమని మోడీ కోరుతున్నారని విమర్శించారు. తమ ఇండియా కూటమి బిహార్‌లో అధికారంలోకి వస్తే విద్య, ఉద్యోగ అవకాశాలు అందిస్తామని అన్నారు. కేంద్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన రోజు నలంద వంటి ప్రఖ్యాత విశ్వవిద్యాలయాన్ని బిహార్‌లో ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. భారత్–పాక్ సైనిక ఘర్షణను ఆపానని ట్రంప్ పదేపదే చెబుతున్నప్పటికీ ఆయనను నిలదీసి ప్రశ్నించే ధైర్యం మోడీకి లేదని ఎద్దేవా చేసారు. మోదీ ప్రభుత్వం తీసుకున్న నోట్ల రద్దు, జీఎస్టీ సంస్కరణలు వంటి నిర్ణయాలతో దేశంలోని అదానీ, అంబానీలకు మాత్రమే లాభం కలిగిందని ఆరోపించారు. కానీ తాము చిరు వ్యాపారులు అభివృద్ధి చెందాలనే ఆలోచనతో ముందుకు వెళ్తామని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

### మెక్సికో షాపింగ్ కాంప్లెక్స్‌లో
## భారీ పేలుడు.. 23 మంది మృతి
### సొనోరా గవర్నర్ సంతాపం

మెక్సికో: మెక్సికోలోని ఓ షాపింగ్ సెంటర్‌లో భారీ పేలుడు సంభవించడంతో ఏకంగా



23 మంది మృత్యువాత పడ్డారు. సొనోరా రాష్ట్రంలోని హెర్మోసిల్లో ప్రాంతంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది . పేలుడు కారణంగా చెలరేగిన మంటల్లో భవనం దగ్ధమైపోయింది. సమీపంలోని కారు మంటలకు ఆహుతైంది. వెంటనే రంగంలోకి దిగిన అగ్నిమాపక సిబ్బంది కష్టపడి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. మృతుల్లో చిన్నారులు కూడా ఉండటం విచారకరమని సొనోరా గవర్నర్ తెలిపారు. బాధిత కుటుంబాలకు సంతాపం తెలియజేశారు. బాధితులకు అండగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. ఈ ప్రమాదంపై మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్ కూడా విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు సంతాపం తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో వారికి అండగా ఉండేందుకు కేంద్ర బృందాన్ని సొనోరాకు పంపించినట్టు కూడా తెలిపారు.

## వన్డే ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్.. విజయవాడలో భారీ ఎల్ఈడీ స్క్రీన్

విజయవాడ నవంబర్ 1: మహిళల వన్డే ప్రపంచకప్2025 ఫైనల్ మ్యాచ్ కాస్తా ఆలస్యంగా ప్రారంభమయ్యేలా కనిపిస్తోంది. వర్షం కారణంగా భారత్, సౌతాఫ్రికా మధ్య జరగాల్సిన ఈ తుది పోరు ఆలస్యమవుతున్నట్లు కనిపిస్తోంది. మ్యాచ్ ను ప్రత్యక్షంగా వీక్షించేందుకు నవీ ముంబైలోని డీవై పాటిల్ స్పోర్ట్స్ అకాడమీకి క్రికెట్ ఫ్యాన్స్ భారీగా తరలి వచ్చారు. అలానే చాలా మంది క్రికెట్ అభిమానులు పెద్ద పెద్ద స్క్రీన్లు వేసుకుని మ్యాచ్ ను వీక్షించేందుకు సిద్ధమయ్యారు. ఇక మ్యాచ్ ను చూసేందుకు దేశ వ్యాప్తంగా భారీగా ఏర్పాట్లు చేసుకున్నారు క్రికెట్ ఫ్యాన్స్.

ఏపీలో కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పార్క్ సిద్ధం చేశారు. అక్కడ భారీ ఎల్ఈడీ స్క్రీన్ ను ఏర్పాటు చేశారు. మరోవైపు ఫైనల్ మ్యాచ్ దృష్ట్యా శాప్ కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ప్రతి జిల్లా క్రీడాప్రాధికార సంస్థ వద్ద ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేసిందని శాప్ ఛైర్మన్ రవి నాయుడు వెల్లడించారు. ఇండియా విజయం సాధించాలని దేశమంతా ఆకాంక్షిస్తోందని చెప్పారు. దేశంలోని కొన్ని ప్రాంతాల్లో అయితే భారత్ జట్టు గెలవాలని ప్రత్యేక పూజలు, ప్రార్థనలు చేస్తున్నారు.




ఇక మ్యాచ్ విషయానికి వస్తే... ఇండియా , సౌతాఫ్రికా జట్లలో ఎవరు గెల్చిన చరిత్రే అవుతుంది. కారణం ఈ రెండు జట్లకు ఇప్పటి వరకు ఒక్కసారి కూడా వరల్డ్ కప్ ను ముద్దాడలేదు. మిథాలి రాజ్సా రథ్యంలో భారత్ రెండు సార్లు ఫైనల్ కు చేరినా.. కప్ ను మాత్రం అందుకోలేకపోయింది. అయితే ఈసారి హర్మన్ ప్రీత్ కౌర్ జట్టు కప్ గెలుస్తుందని అందరూ భావిస్తున్నారు. సెకండ్ సెమీ ఫైనల్ లో బలమైన ఆస్ట్రేలియా జట్టుపైన భారత్ జట్టు అద్భుత విజయం అందుకుంది. అదే స్ఫూర్తి, పట్టుదల ఫైనల్ మ్యాచ్ లో చూపిస్తే.. ప్రపంచ విజేతగా నిలవడం భారత్ కు పెద్ద కష్టమేమీ కాదని క్రీడా నిపుణులు చెబుతున్నారు.

## పేదలకు ఒక న్యాయం, పెద్దలకు మరో న్యాయమా?.. కేటీఆర్ ఫైర్

హైదరాబాద్, (నినాదం): బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ హయాంలో నగరంలో ఫ్లై ఓవర్లు, అండర్ పాసులు నిర్మించామని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కొత్త జిల్లాలను ఏర్పాటు చేశామని, ఫ్లోరైడ్ మహమ్మారిని తరిమేశామని చెప్పారు. రేవంత్ సర్కార్ కొత్తగా ఒక్క నిర్మాణం చేపట్టలేదని దుయ్యబట్టారు. 500 రోజుల్లో కేసీఆర్ తిరిగి అధికారంలోకి వస్తారని ధీమా వ్యక్తం చేశారు. నగరంలో హైడ్రా బాధితులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. పేదలకు ఒక న్యాయం, పెద్దలకు మరో న్యాయమా? అంటూ హైడ్రాపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో హైడ్రా ఎగ్జిబిషన్ ప్రోగ్రాంలో భాగంగా హైడ్రా కూల్చివేతలపై తెలంగాణ భవన్‌లో ఆదివారం కేటీఆర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ఇ చ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

హైడ్రాపై భట్టి విక్రమార్క పీపీటీ పేరుతో 15 బిల్డర్ల పేర్లు చెప్పారని.. కానీ ఇప్పటివరకూ ఒక్కరిపై కూడా యాక్షన్ ఎందుకు తీసుకోలేదని కేటీఆర్ ప్రశ్నించారు. హైడ్రా చేసేది మంచే అయితే భట్టి విక్రమార్క చెప్పిన వారిపై చర్యలు ఎందుకు లేవని మండిపడ్డారు. ఎఫ్టీఎల్ పరిధిలో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామన్న హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కి పొంగులేటి ఇంటిని కూల్చే ధైర్యం ఉందా? అని సవాల్ విసిరారు. మంత్రి వివేక్ ఇల్లు, రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి ఇల్లు ఎఫ్టీఎల్ పరిధిలో ఉందని చెప్పారు. పట్నం మహేందర్ రెడ్డి గెస్ట్‌హౌస్ చెరువు మధ్యలో ఉందని చెప్పారు. శాసన మండల ఛైర్మన్ సుఖేందర్ రెడ్డి ఇల్లు చెరువు పక్కనే ఉందన్నారు. వీరిపై చర్యలు ఉండవు కానీ.. సున్నం చెరువు వద్ద పేదల ఇళ్లను మాత్రం వెంటనే కూల్చి వేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

గాజులరామారం వద్ద బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ భూమిని అలానే ఉంచారని.. పేదల ఇల్లు మాత్రం కూల్చివేశారని మండిపడ్డారు. తమ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు కాబట్టే ఆయన భూమిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. సీఎం ఒత్తిడితో అధికారులు అక్కడ ఉండే ఆయన భూమికి ఫెన్సింగ్ వేశారని చెప్పారు. మూసీ నదిలో అడ్డంగా కట్టిన ప్రాజెక్టును మంత్రులు, అధికారులు ఎందుకు కూల్చలేదన్నారు.

యూపీలో బుల్డోజర్ వస్తే అడ్డుకుంటానన్న రాహుల్ గాంధీ.. తెలంగాణలో బుల్డోజర్ పేదల ఇల్లు కూలుస్తుంటే ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉండగా కూల్చివేతలు తప్పన్న రేవంత్ రెడ్డి.. ఇప్పుడు ఎందుకు కూల్చేస్తున్నారని ఆగ్రహించారు. హైడ్రా కూల్చివేతలపై కేటీఆర్‌తో తమ బాధను బాధితులు వ్యక్తం చేశారు. కనీసం నోటీసులు లేకుండానే తమ ఇళ్లను హైడ్రా అధికారులు కూల్చివేశారని కన్నీటి పర్యంతమయ్యారు. సామాన్లు సైతం తీసుకోకుండా కూల్చివేయడంతో రోడ్డును పడ్డామన్నారు.


## శాసనమండలి బీజేపీ ఫ్లోర్‌లీడర్‌గా సోము వీర్రాజు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో బీజేపీ ఫ్లోర్ లీడర్‌గా ఎమ్మెల్సీ సోము వీర్రాజును ఆ పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది. ఈ మేరకు ఆ పార్టీ అధిష్టానం ఆదివారం ప్రకటించింది. ఈ ఏడాది మార్చిలో ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటులో భాగంగా బీజేపీకి ఒక సీటును కూటమి ప్రభుత్వం కేటాయించింది. అయితే ఈ పదవికి బీజేపీ సీనియర్ నేత పీవీఎన్ మాధవ్‌ను ఎంపిక చేస్తారంటూ ఒక ప్రచారం అయితే తొలుత ఊపందుకుంది. కానీ చివరి నిమిషంలో సోము వీర్రాజు పేరు అనూహ్యంగా తెరపైకి వచ్చింది. దీంతో ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా సోము వీర్రాజు ఎన్నికయ్యారు. ఇక శాసన మండలిలో వైసీపీ, టీడీపీకి ఫ్లోర్ లీడర్లు ఉన్నారు. కానీ బీజేపీకి లేరు. దీంతో ఈ పదవికి సోము వీర్రాజును తాజాగా ఆ పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది.ఇక గతంలో అంటే 2014 అనంతరం సోము వీర్రాజు.. ఎమ్మెల్సీగా పని చేసిన సంగతి తెలిసిందే. అంతేకాదు.. అదే సమయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కూడా ఆయన పని చేశారు. ఆ తర్వాత అంటే.. 2024 ఎన్నికలకు కొన్ని మాసాలకు ముందు ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా దగ్గుబాటి పురందేశ్వరిని పార్టీ




అధిష్టానం ఎంపిక చేసింది. ఇంతలో 2024 సార్వత్రిక ఎన్నికలతోపాటు ఏపీ అసెంబ్లీ జరిగాయి. ఈ ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ, జనసేన కలిసి కూటమిగా ఏర్పడి ఎన్నికలకు వెళ్లాయి. ఈ ఎన్నికల్లో కూటమిలోని పార్టీలు 175 స్థానాలకు గాను 164 స్థానాలను కైవసం చేసుకున్నాయి. ఇక ఈ ఎన్నికల్లో రాజమండ్రి లోక్ సభ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా దగ్గుబాటి పురందేశ్వరి బరిలో నిలిచి గెలిచారు. అటు ఎంపీగా.. ఇటు పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలిగా ఆమెపై తీవ్ర ఒత్తిడి పెరిగింది. ఈ నేపథ్యంలో ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా ఇటీవల మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్‌ను ఆ పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది.

## తొక్కిసలాట రచ్చ..
### ఎమ్మెల్సీ బొత్స సంచలన డిమాండ్



శ్రీకాకుళం: శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వెంకటేశ్వరస్వామి ఆలయంలో తొక్కిసలాట జరిగి 9 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే ఈ ఘటనపై రాజకీయ దుమారం చెలరేగింది. భక్తుల రద్దీ కి సంబంధించి ఆలయ నిర్వాహకులు ముందుగానే పోలీసులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోలేదని వైసీపీ నేతలు విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ సంచలన డిమాండ్ చేశారు. కాశీబుగ్గ ఘటన బాధితులను పరామర్శించిన ఆయన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇది మూడో ఘటన అని గుర్తు చేశారు. తిరుపతి, సింహాచలం ఘటనలో ఎవరిపై చర్యలు తీసుకున్నారో చెప్పాలన్నారు. భక్తుల రద్దీగా ఉంటే పోలీసులు లేకపోవడం నిర్లక్ష్యం కాదా అని నిలదీశారు. కాశీబుగ్గ ఘటనపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని బొత్స డిమాండ్ చేశారు.

## భారీగా ఐపీఎస్‌ల బదిలీలు, పోస్టింగ్‌లు




**అమరావతి,(నినాదం):** రాష్ట్రంలో భారీగా ఐపీఎస్ అధికారులు బదిలీ అయ్యారు. మొత్తం 21 మంది అధికారులను బదిలీ చేయడంతో పాటు పోస్టింగ్‌లు సైతం కేటాయించింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విశాఖ పట్నం లా అండ్ ఆర్డర్ డీసీపీ కృష్ణకాంత్ పాటిల్ బదిలీ కాగా విశాఖ లా అండ్ ఆర్డర్ డీసీపీగా వి.ఎన్ మణికంఠ చందోలుకు ఆ బాధ్యతలు అప్పగించారు. ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమిషనరేట్ పరిధిలో లా అండ్ ఆర్డర్ డీసీపీగా కృష్ణ కాంత్ పాటిల్‌గా నియమించింది. ఇప్పటివరకూ వెయిటింగ్‌లో ఉన్న అధిరాజ్ సింగ్ రాణాకు సీఐడీ సైబర్ క్రైమ్స్ ఎస్పీగా పోస్టింగ్ ఇచ్చింది. వెయిటింగ్‌లో ఉన్న మరో ఐపీఎస్ అధికారి కే శ్రీనివాసరావును ఇంటలిజన్స్ ఎస్పీగా నియమించింది.
ఇక తాడేపల్లి వక్ఫు సర్వే కమిషనర్ షేక్ షరీన్ బేగంను ఎన్టీఆర్ పోలీసు కమిషనరేట్‌లో డీసీపీ ట్రాఫిక్‌గా బదిలీ చేసింది. ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా ఈజీ అశోక్ కుమార్, సీఐడి ఉమన్ సేఫ్టీ సెల్ –2 ఎస్పీగా వి రత్న, విజయనగరం ఏపీఎస్పీ 5వ బెటాలియన్ కమాండెంట్‌గా వై. రవిశంకర్ రెడ్డిని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే సీఐడీ ఎస్పీగా ఆర్ గంగాధర రావు, డీజీపీ కార్యాలయం అసిస్టెంట్ ఐజీగా టి. పనసారెడ్డి, డీజీపీ కార్యాలయంప్లానింగ్ కో ఆర్డినేషన్ విభాగం అసిస్టెంట్ ఐజీగా పి. వెంకటరత్నం, డీజీపీ కార్యాలయం అసిస్టెంట్ ఐజీగా ఎం. సత్తిబాబును ప్రభుత్వం బదిలీ చేసింది. వీరితో పాటు మరికొందరికి కూడా ఆయా స్థానాలకు బదిలీలు చేసింది. బదిలీ అయి పోస్టింగ్ ఇవ్వని ఐపీఎస్ లను డీజీపీ కార్యాయంలో రిపోర్టు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

## బస్సు ప్రమాదం.. నేడు కర్నూలుకు కేంద్ర బృందం




కర్నూలు జిల్లా చిన్నటేకూరు దగ్గర ప్రయివేట్ ట్రావెల్స్ కు చెందిన బస్సు కాలిపోయిన ఘటనలో 19 మంది సజీవ దహనం అయిన సంగతి తెలిసిందే. కాగా కర్నూలులోని ఘటనా స్థలానికి కేంద్ర రవాణా అధికారుల బృందం సోమవారం రానుంది. అగ్ని ప్రమాదంలో దగ్ధమైన వేమూరి కావేరీ బస్సును పరిశీలించి, ప్రమాదంపై అధికారుల బృందం దర్యాప్తు చేయనున్నారు. అయితే ఈ ప్రమాదంపై విచారణ జరిపిన ఏపీ పోలీసుల బృందం.. బస్సు ప్రమాద ఘటనలో 19 మంది మృతి చెందడానికి కిటికీలకు ఉన్న ఇనుప కడ్డీలే కారణమని తేల్చారు.

## విశాఖలో డ్రగ్స్ కలకలం..
### గోరంట్ల బుచ్చయ్య చౌదరి సంచలన వ్యాఖ్యలు



**విశాఖ, (నినాదం):** విశాఖలో మరోసారి డ్రగ్స్ కలకలం రేపాయి. విశాఖ వ్యాప్తంగా ఈగల్ టీం, సిటీ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆదివారం విస్తృతంగా దాడులు చేశారు. ఈ దాడుల్లో భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు. డ్రగ్స్ తరలిస్తున్న చరణ్ అనే యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. చరణ్‌ని పోలీసులు విచారించగా.. సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. పట్టుబడిన డ్రగ్స్‌తో వైసీపీ స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడు కొండారెడ్డికి లింక్ ఉన్నట్లు తేలింది. దీంతో కొండారెడ్డిని అదుపులోకి తీసుకునేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. అయితే డ్రగ్స్ పట్టుబడటంపై టీడీపీ సీనియర్ నేత, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా సంచలన పోస్టు పెట్టారు. 'మరోసారి డ్రగ్స్‌తో వైసీపీ దొంగలు దొరికారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డ్రగ్స్ వద్దు బ్రో అంటూ, రాష్ట్ర ప్రభుత్వం క్యాంపెయిన్ ఉద్యమంలా చేపట్టి యువతను రక్షిస్తుంటే, వైసీపీ పార్టీ మాత్రం, యువతని డ్రగ్స్‌కి బానిసలుగా మార్చటానికి, అనేక ప్రయత్నాలు చేస్తోంది.. కానీ ఈగల్ టీం వాళ్ళకు చెక్ పెడుతోంది. బెంగళూరు నుంచి రైలులో విశాఖపట్నానికి వస్తుండగా, చరణ్ అనే వ్యక్తిని ఈగల్ టీం, సిటీ టాస్క్ ఫోర్స్ కలిసి పట్టుకున్నాయి. అతని వద్ద నుండి 36 ఎల్ఎస్‌డీ స్ట్రిప్స్ స్వాధీనం చేసుకున్నారు. విచారణలో, ఈ స్ట్రిప్స్‌ను వైఎస్సార్‌సీపీ స్టూడెంట్ విం?గ్ అధ్యక్షుడు కొండారెడ్డి కోసం తీసుకువస్తున్నట్టు వెల్లడైంది. అనంతరం కొండా రెడ్డిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. యువతని డ్రగ్స్ బానిసలుగా మార్చటానికి, వైసీపీ విద్యార్థి విభాగం నేతలే రంగంలోకి దిగటంతో, ఆ పార్టీ సమాజానికి ఎంత ప్రమాదకరమో అర్థమవుతుంది' అని బుచ్చయ్య చౌదరి ట్వీట్‌లో పేర్కొన్నారు.

### ఇస్రోకు జగన్ హృదయపూర్వక అభినందలు



కడప,(నినాదం): ఇస్రో శాస్త్రవేత్తలు శ్రీహరికోట నుంచి ప్రయోగించిన బాహుబలి రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. 4410 కిలో బరువున్న సీఎంఎస్–03 ఉపగ్రహాన్ని ఈ రాకెట్ భారత భూభాగం కక్ష్యలోకి తీసుకెళ్లింది. దీంతో ఈ ప్రయోగం విజయవంతమైనట్లు అధికారులు ప్రకటించారు. అయితే ఈ ప్రయోగం విజయవంతంపై మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి స్పందించారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. ఇస్రో శాస్త్రవేత్తలకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భారతదేశ అంతరిక్ష సామర్థ్యాలను బలోపేతం చేయడం,

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

తిరుమల,(నినాదం): నేడు ఆదివారం కావడంతో పలువురు సినీ రాజకీయ ప్రముఖులు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవలే వివాహం చేసుకున్న టాలీవుడ్ హీరో నారా రోహిత్ సతీసమేతంగా తిరుమల స్వామి వారి దర్శనానికి విచ్చేశారు. అంతే కాకుండా తెలంగాణ మంత్రి వాకిటి శ్రీహరి సైతం తిరుమల స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. వీరితో పాటు మాజీ హైకోర్టు న్యాయమూరి జస్టిస్ ఏ.వి రవీంద్రబాబు, తమిళనాడు మంత్రి రామచంద్ర కూడా వెంటేశ్వరుడిని దర్శించుకున్నారు. ఇక కార్తీకమాసం కావడంతో తిరుమలకు భక్తులు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రతీరోజూ ఇద్దరు ముగ్గురు సినిమా రాజకీయ ప్రముఖులు వచ్చి స్వామివారి ఆశీర్వాదం తీసుకుంటున్నారు.






### నన్నెందుకు అరెస్ట్ చేశారో చెప్పలేదు : జోగి రమేశ్ ప్రధాన అనుచరుడు



అమరావతి,(నినాదం): ఇబ్రహీంపట్నం కల్తీ మద్యంకేసులో వైసీపీ మాజీ మంత్రి జోగి రమేష్, ఆయన సోదరుడు జోగి రాములను సిట్ అధికారులు అరెస్ట్ చేసి, విజయవాడలోని ఈస్ట్ ఎక్సైజ్ కార్యాలయానికి తరలించారు. అంతకుముందే జోగిరమేష్ ప్రధాన అనుచరుడైన ఆరేపల్లి రామును పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్ కు తరలించారు. కొద్దిసేపటి క్రితమే అతనిని విడిచిపెట్టగా.. తనను ఎందుకు అరెస్ట్ చేశారో పోలీసులు చెప్పలేదని మీడియాకు తెలిపాడు. నకిలీ మద్యంకేసుతో తమకు ఎలాంటి సంబంధం లేదన్నాడు. తన స్టేట్మెంట్ ను రికార్డు చేసుకున్న పోలీసులు.. వెంటనే విడిచిపెట్టారని చెప్పాడు. ఇక ఈ కేసులో ఏ1 నిందితుడిగా ఉన్న జనార్ధన్ రావుతో కేవలం పరిచయం మాత్రమే ఉందని, అతనితో ఎలాంటి లావాదేవీలు జరపలేదని రాము తెలిపాడు.

## తెలుగులో మాట్లాడండి.. తెలుగులో బోర్డులు పెట్టండి
### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

**అమరావతి,(నినాదం):** మాతృభాషలోనే ప్రాథమిక విద్యాబోధన ఉండాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. ఆదివారం కడపలోని సీపీ బ్రౌన్ గ్రంథాలయంలో డాక్టర్ జానమద్ది హనుమచ్ఛాస్త్రి శతజయంతి ముగింపు ఉత్సవాల్లో వెంకయ్యనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసేందుకు హనుమచ్ఛాస్త్రి విశేష కృషి చేశారని కొనియాడారు. ఆఫీసులు, రెస్టారెంట్లకు తెలుగులో బోర్డులు ఉండేలా తెలుగు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవాలని కోరారు. ఉత్తర్వులు కూడా తెలుగులోనే ఇవ్వాలని, అధికారులు, అధినేతలు తెలుగులోనే మాట్లాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జ్యోతిర్మయి తెలుగులో మాట్లాడటం సంతోషంగా ఉందన్నారు. సీపీ బ్రౌన్ గ్రంథాలయాన్ని సందర్శించిన ఆయన.. అక్కడి పుస్తకాలు, తాళపత్ర గ్రంథాల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయ అభివృద్ధికి స్వర్ణ భారత్ ట్రస్ట్ తరపున రూ.5 లక్షల విరాళం ప్రకటించారు.



# ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ పూజలో పాల్గొన్న డిప్యూటీ మేయర్




**హైదరాబాద్, నవంబర్ 2(నినాదం):** మేడ్చల్ నియోజకవర్గంలోని తూముకుంట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిర్మితమైన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ పూజా కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి గారు మరియు టి టి యు సి రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ రాజు దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఈ ఇళ్లను అందించిందని తెలిపారు. ప్రభుత్వ ప్రతిష్ఠాత్మకమైన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా లక్షలాది మంది పేద కుటుంబాలకు లబ్ధి కలిగిందని చెప్పారు. అలాగే స్థానికులు పలు చిన్న చిన్న సమస్యల మీద అధికారులకు ఆదేశించిన డిప్యూటీ మేయర్. అలాగే లబ్ధిదారులు మాట్లాడుతూ పేదోడి సొంతిల్లు కల నెరవేర్చినందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అలాగే డిప్యూటీ మేయర్‌కి, జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు.

# ఆలయ అభివృద్ధికి మేము ఎల్లప్పుడూ కృషి చేస్తాం



**హైదరాబాద్, నవంబర్ 2(నినాదం):** నాచారం ఎర్రగుంటలోని శ్రీశ్రీ మాతే నల్ల పోచమ్మ దేవాలయం ప్రధాన ద్వారాన్ని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ, "దేవాలయ అభివృద్ధికి మేము ఎల్లప్పుడూ కృషి చేస్తాం. ప్రజల ఆధ్యాత్మికాభివృద్ధి కోసం ఈ దేవాలయం మరింత ఆకర్షణీయంగా మారాలని ఆశిస్తున్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, ప్రాంతీయ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న డిప్యూటీ మేయర్



**హైదరాబాద్, నవంబర్ 2(నినాదం):** ఈరోజు వనస్థలిపు రం లోని కమలానగర్ కాలనీ కమ్యూనిటీ హాల్లో నిర్వహించబడిన సామూహిక సత్యనారాయణ కథ లో గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా పాల్గొని, ఈరోజు కార్తీక శుక్ల ఏకాదశి ను పురస్కరించుకొని తులసి వివాహం నిర్వహించారు అలాగే శ్రీ సత్యనారాయణ కథ లో భాగస్వాములు అయ్యారు, ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ గారు మాట్లాడుతూ నేడు కార్తీక శుక్ల ఏకాదశి. దీనినే ఉత్థాన ఏకాదశి అని కూడా పిలుస్తారు. ఈ పవిత్రమైన రోజునే శ్రీ మహావిష్ణువు నాలుగు నెలల యోగ నిద్ర నుంచి మేల్కొంటారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. దీంతో చాతుర్మాసం ముగిసి నేటి నుంచి పెళ్లిళ్ల సహా అన్ని రకాల శుభకార్యాలు తిరిగి ప్రారంభమవుతాయి, అలాగే ఈరోజు భక్తులు ఉపవాస దీక్షతో విష్ణుమూర్తిని పూజిస్తూ తులసి వివాహం నిర్వహిస్తారు. ఈ ఏకాదశి సర్వ పాపాలను తొలగిస్తుందని నమ్మకం, అలాగే ఈ పర్వదినాన తనను ఆహ్వానించి స్వామివారి ఆశీర్వాదం లభించేలా చేసినందుకు కమలా నగర కాలనీ వాసులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలానగర్ మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు పోలేమ, గాయత్రి అలాగే కాలనీ సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ దుశ్చర్యపై బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం




**జాతీయ రహదారిపై బీఆర్ఎస్ శ్రేణుల గర్జన**

**దాడికి పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలి.. దొడ్డా రమేష్**

**దమ్మపేట, నవంబర్ 2(నినాదం):** మణుగూరులోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ నేతలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వర రావు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ శ్రేణులు మండల పరిధిలోని మండలపల్లి జాతీయ రహదారి పై ఆగ్రహ నిరసనలు చేపట్టారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ కార్యాలయంపై దాడి చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని బీఆర్ఎస్ నాయకులు ధ్వజమెత్తారు. దాడికి పాల్పడిన వారిపై పోలీసులు తక్షణం కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం మండల బీఆర్ఎస్ అధ్యక్షులు దొడ్డా రమేష్ మాట్లాడుతూ మన పార్టీ కార్యాలయంపై దాడి చేయడం బీఆర్ఎస్ శ్రేణుల మనోధైర్యం దెబ్బతీయలేదని, ప్రజల ప్రేమతో నాయకుల ఆశీర్వాదంతో మరింత శక్తిగా ముందుకు సాగుతామని అన్నారు. ఈ ఘటన వెనక ఉన్న వారిని పోలీసులు వెంటనే బహిర్గతం చేయాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షులు రావు జోగేశ్వరరావు, నియోజకవర్గ నాయకురాలు వగ్గేల పూజా, నాయకపోడు సంఘం జిల్లా అధ్యక్షులు రావుల శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన ఏసుబాబు, యువజన విభాగం అధ్యక్షులు యార్లగడ్డ శ్రీనివాస రావు, విద్యార్థి విభాగం అధ్యక్షులు వెంపాటి భరత్ కుమార్, యూత్ మండల అధ్యక్షులు మండవ సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీలు దేవరపల్లి అజయ్ కుమార్, కాసిని శ్రీను, అబ్దుల్ జిన్నా, పాకనాటి శ్రీనివాస రావు, మహేష్, మద్దెల పుల్లారావు, పాశం ప్రసాద్, బీసీ నాయకులు తాళ్ల వెంకటేశ్వ రావు, శ్రీరాముల చక్రధరావు, మహేష్, కో ఆప్షన్ ఎంపీటీసీ బుడే సోడెమ్ గంగరాజు, పానుగంటి లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి విద్యార్థులు అన్ని రంగాలతో పాటు రాజకీయంగా ముందుండాలి

**సంఘం ఆధ్వర్యంలో రూ. 1.30 విద్యార్థులకు స్కాలర్షిప్లు అందజేత.**

**సంగం రాష్ట్ర అధ్యక్షుడు కమర్థపు మురళి**



**ఖమ్మం, నవంబర్02(నినాదం):** పద్మశాలి కుటుంబ సభ్యులు అన్ని రంగాల్లో ముందుండే విధంగా వారి వారి తల్లిదండ్రులు దృష్టి సారించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమార్తపు మురళి అన్నారు. ఆదివారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని డి ఆర్పి సి భవన్ లో పద్మశాలి ఉద్యోగుల ఆత్మీయ సమావేశం14వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి సంఘం సభ్యులు అనేక రంగాల్లో ఇప్పటికే ముందున్నరని, కానీ రాజకీయంగా లేరని, సంఘ సభ్యులు రాజకీయాలపై దృష్టి సారించాలని అన్నారు. తోలత పద్మశాలి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రచ్చ శ్రీనివాస్, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ లక్ష్మీనారాయణ లు మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం లక్ష రూపాయల స్కాలర్షిప్లను పేద పద్మశాలి పిల్లలకు పంపిణీ చేస్తున్నామని అన్నారు . అలాగే ప్రతి సంవత్సరం పదవీ విరమణ మరియు పదోన్నతి పొందిన ఉద్యోగస్తులను సతి సమేతంగా సన్మానించుకోవడం జరుగుతుందన్నారు . ఈ సంవత్సరం వికలాంగులకు 30 వేల స్కాలర్షిప్ ను పంపిణీ చేశామని తెలియజేశారు . రాబోవు కాలంలో ఈ స్కాలర్షిప్ లను రెండు లక్షల వరకు పెంచుతామని హామీ ఇచ్చారు . సంఘం ప్రధాన కార్యదర్శి మొరం మధు కుమార్ కార్యక్రమాన్ని అన్ని రంగాల్లో విజయం సాధించేలా కృషి చేశారు అనంతరం సుమారు 1లక్ష 30 వేల స్కాలర్షిప్పులను పేద పద్మశాలి విద్యార్థులకు మరియు వికలాంగులకు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు అంచ నాగరాజు , మోతుకూరు జానకి రాములు , ఉదారి గోపాల్ రావు , బందారు వెంకన్న , అప్పని భాస్కరరావు , నాగుల కృష్ణమూర్తి , రచ్చ రామారావు , పిల్లలమర్రి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు .

# కవిత సమక్షంలో జాగృతిలో చేరిన జంగిడి శ్రీనివాస్

**తెలంగాణ కోసం కవితక్కతో కలిసి పనిచేస్తాం**



**జవహర్ నగర్, నవంబర్ 2 (నినాదం):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సామాజిక సేవకులు జంగిడి శ్రీనివాస్, మరి కొంతమంది ఆదివారం రోజున కల్వకుంట్ల కవిత సమక్షంలో తెలంగాణ జాగృతిలో చేరారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన వారంతా తెలంగాణ జాగృతిలో చేరడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఎన్నికల సమయంలోఇచ్చిన హామీలను అమలు చేయాలని లేని పక్షంలో తెలంగాణ జాగృతి ముందుండి పేద ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని అన్నారు .తెలంగాణ జాగృతిలో చేరిన జంగిడి శ్రీనివాస్ కురుమ మాట్లాడుతూజవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మేక లలిత యాదవ్ సూచనలతో తెలంగాణ జాగృతిని బలోపేతం చేస్తూ స్థానిక సమస్యలపై ముందుండి పోరాడుతామని అన్నారు గౌరిగే నరసింహ కురుమ ఆధ్వర్యంలో తెలంగాణ జాగృతిలో చేరిన వారిలో మంగళంపల్లి తిరుపతి రుద్రవెల్లి బబ్లు చారి, ఆకవరం బాలు ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు

# వరద బాధిత ప్రాంతాల ప్రజల సమస్యలపై బీజేపీ పోరుబాట

**జెఎంసి బిజెపి తూర్పు శాఖ అధ్యక్షుడు జోగారావు**




జవహర్ నగర్ నవంబర్ 2 ( నినాదం): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కేసీఆర్ నగర్, గబ్బిలాల పేట, న్యూ దేవేందర్ నగర్, జయశంకర్ కాలనీ, తదితర కాలనీలలో వరద బీభత్సంతో జల ప్రళయం సృష్టించగా, ఇంతవరకు ఆ వరద ముప్పు తొలగి పోనందున పలు కాలనీలలో వరద బీభత్సంతో స్థానిక ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నగర బిజెపి శాఖ పిలుపు మేరకు ఆదివారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి శ్రేణులు పోరు బాట పట్టారు. ఈ సందర్భంగా జవహర్ నగర్ బీజేపీ అధ్యక్షుడు కర్లపూడి జోగారావు మీడియాతో మాట్లాడుతూ వరద బీభత్సంతో కాలనీ రోడ్లన్నీ నదులను తలపిస్తున్నాయన్నారు.కెసిఆర్ నగర్, న్యూ దేవేందర్ నగర్, జయశంకర్ కాలనీ లలో పూర్తిగా రోడ్లు ధ్వంసమయ్యాయని ఇంత జరుగుతున్న మున్సిపల్ అధికారులు అటువైపు కన్నెత్తైనా చూడకపోవడం ఎంతో బాధాకరం అన్నారు.ఈ వరద నీటిలో మురికి నీరు కూడా కలవడంతో దోమలు, విషపురుగులతో పాటు పాములు రావడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారన్నారు. పారిశుద్ధ్యం లోపించడం తో రకరకాల అంటు వ్యాధులు, చర్మ రోగాలు, థైరాయిడ్ సమస్య, శ్వాసకు సంబంధించిన సమస్యలతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల కెసిఆర్ పాలన, రెండేండ్ల ఇందిరమ్మ పాలన కలిపి 12 ఏళ్లలో ఈ కాలనీలు కనీస అభివృద్ధికి నోచుకోలేదన్నారు. వందల కోట్ల నిధులను తెచ్చామని చెప్పుకున్న నాయకులు, ఒప్పుకున్న అధికారులు వరద ప్రాంతాలను ముంపు ప్రాంతాలను ఎందుకు అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు. సమస్యాత్మకమైన ప్రదేశాలను కనీసం పరిశీలించకుండా కుర్చీలకే పరిమితమైన అధికారులు ఇప్పటికైన కళ్ళు తెరిచి సమస్యలను పరిష్కరించకపోతే ప్రజా పాలనపై పోరు తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ యాదగిరి, సీనియర్ నాయకులు గిరి కత్తుల, వెంకన్న , బాలు నాయక్, శ్రీధర్, మహేందర్, వంశీ తో పాటు, జర్నలిస్టులు శంకరాచారి, పవన్ ,కాలనీవాసులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హైదరాబాదులోని జూబ్లీహిల్స్ గెలుపు..

# బీఆర్ఎస్‌కు మలుపు

**మాజీ కార్పొరేటర్ తో సహా భారీ**

**కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ లో చేరిక**

**మాజీమంత్రి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి**



**జవహర్ నగర్ నవంబర్ 2 (నినాదం):** సారే కావాలంటున్నదే.... తెలంగాణ పల్లెలోన.... మళ్లీ కారే రావాలంటున్నదే.. తెలంగాణ జిల్లాల్లోన అనే పాటను తిరగరాస్తు... బిఆర్ఎస్ ప్రజల్లో రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ మరోసారి బి ఆర్ఎస్ జండా రెపరెప లాడుతదని మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన మాజీ కార్పొరేటర్ పల్లపు రవి తో సహా 300 మంది కాంగ్రెస్ కు చెందిన కార్యకర్తలు జవహర్ నగర్ బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి సమక్షంలో ఆదివారం బోయిన్పల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చేరికల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అనతి కాలంలోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను మూట కట్టుకున్నదని ఆరు గ్యారెంటీ పథకాలు అడ్డంగా బోల్తాపడ్డాయని హైడ్రా పేరుతో తెలంగాణలో అరాచకం సృష్టించింది తప్పితే తెలంగాణ సమాజానికి వరగబెట్టింది ఏమీలేదని దుయ్యబట్టారు. కెసిఆర్ తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు ప్రజల్లో నాటకపోయాయని 10 ఏళ్లలో రైతులను ఏనాడు రోడ్లపై తీసుకురాలేదని రైతుబంధు రైతు బరోసాతో రైతులకు ధైర్యాన్ని అందించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆడబిడ్డలకు తులం బంగారం స్కూటీలు మహాలక్ష్మి పథకాలు అమలు చేస్తామని ఎన్నికల హామీలు నీటి మూటలుగానే మిగిలిపోయాయని విమర్శించారు. జవహర్ నగర్ నా గుండెకాయ అని అభివృద్ధిలో శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆరు గ్యారంటీ పథకాలు అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి చూసి కాంగ్రెస్ పార్టీలో నాయకులు తమ పార్టీలో చేరుతున్నారన్నారు. తెలంగాణలో భారీ ఎత్తున కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆరవ డివిజన్ మాజీ కార్పొరేటర్ పల్లపు రవి తన అనుచర గణం 300 మంది కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి మల్లారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఘనంగా ఆహ్వానించారు. బి ఆర్ఎస్ కార్యకర్తలకు ఎలాంటి కష్టం రానివ్వనని కంటికి రెప్పలా కాపాడుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మహేందర్రెడ్డి, జిల్లా నాయకుడు రాజశేఖర్, మేడ్చల్ జిల్లా ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు జిట్టా శ్రీనివాసరెడ్డి, జవహర్ నగర్ బి ఆర్ ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ మహేష్, నాయకులు సిద్ధులు యాదవ్, భాస్కర్, నవీన్ గౌడ్, మహేందర్ యాదవ్, ప్రకాష్, ప్రశాంత్, రవి, వెంకటేష్ ,పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



# అక్రమ నిర్మాణాల వెనుక రాజకీయ పెద్దలు !

**జీహెచ్ఎంసీ టౌన్ ప్లాన్ కార్యాలయామే కేంద్రంగా సిండికేట్ వ్యవహారాలు.. కోట్ల రూపాయల ప్రజా ధనం లూటీ..**





**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, నవంబర్2 (నినాదం):** భవన నిర్మాణాలకు సంబంధించి ప్రభుత్వ చేసిన చట్టాలను అమలు చేసేందుకు జీహెచ్ఎంసీ లో టౌన్ ప్లాన్ విభాగం.. కాని అది అవినీతి అక్రమార్కులకు సేవలు అందించే కార్యాలయంగా పని చేస్తుందనేది ప్రజల్లో బలంగా నాటుకుపోయింది. గ్రేటర్ పరిధిలో భవన నిర్మాణాలకు సంబంధించి బౌషత్ సౌకర్యాల దృష్టితో కచ్చితమై నిర్దిష్ట నియమ నిబంధనలు పాటించాలని ప్రభుత్వం అనేక చట్టాలను చేసింది. అవన్ని సామాన్యులకు మాత్రమే మాకు కాదు.. అనే విధంగా ఉంటది బడా బాబులు, రాజకీయ దళారుల తీరు.! జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది లంచాలకు మంచాలు వేస్తూ అక్రమ వ్యాపారులకు సలాం చేస్తూ గులాంలైతున్నరు.. అధికారంలో ఉన్న వారికి పాలేర్లుగా మారుతున్నారు. ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ బడా బాబులకు సేవలు చేస్తున్నారు. గ్రేటర్ పరిధిలో ఎక్కడ చూసినా.. అడుగడుగున. అనుమతులకు విరుద్ధ బహుళ అంతస్థుల భవనాలే దర్శనం ఇస్తాయి. ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ జీహెచ్ఎంసి టౌన్ ప్లాన్ కార్యాలయ కచ్చితమై పర్యవేక్షణలో భవన నిర్మాణాలు చేపట్టవలసి ఉంటది. చట్టాలను ఉల్లంఘిస్తూ నిర్మాణాలు జరిపితే చర్యలు, నోటీసులు ఇచ్చి కూల్చివేతలు, నోటీసులు ధిక్కరిస్తే క్రిమినల్ కేసులు పెట్టవలసిన బాధ్యత అధికారులది. కానీ అటువంటిదేది అమలు చేస్తున్నట్టు ఎక్కడ కూడ టౌన్ ప్లాన్ కార్యాలయం, అధికారులు మచ్చుకైనా కనిపించరు. గ్రేటర్ హైదరాబాద్ జీహెచ్ఎంసీ పరిధిలో విచ్చల విడిగా నిబంధనలను ఉల్లంఘిస్తూ బహుళ అంతస్థుల భవనాలు యథేచ్ఛగా నిర్మాణాలు చేస్తున్నారు. విస్తరిస్తున్న నగరానికి టౌన్ ప్లాన్ నిబందనలు తప్పనిసరి కానీ అవేవి అమలు జరుగుతున్న దాఖలాలు లేవు.. చట్టాలు ఉన్నాయని చెప్పడానికి సామాన్యులపై ప్రయోగించడానికే తప్ప మాకు వర్తించవు అన్న విధంగా బిల్డర్లు, బడా వ్యాపారుల తీరు ఉంది. చట్ట విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నా పట్టించుకొని చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఎక్కడ కనిపించరు. ప్రజల నుండి ఫిర్యాదులు వచ్చినా జీహెచ్ ఎంసీ అధికారులు పెద్దగా చర్యలు తీసుకోరు, అక్రమ కలక్షన్ల కోసమే జీహెచ్ఎంసీ టౌన్ విభాగం అని ప్రజల్లో బలమైన అభిప్రాయం ఏర్పడింది. భవన నిర్మాణ దారులు తీసుకునేది రెసిడెన్షియాల్ కట్టేది మాత్రం కమర్షియల్ భవనాలు రెండు మూడు అంతస్థులకు అనుమతులు పొంది అదనపు అంతస్తులు వేస్తున్నారు. మాస్టర్ ప్లాన్ నియమ నిబంధనలకు పాటించకుండా వ్యాపార భవనాలు, సెల్లార్ల నిర్మాణాలు యథేచ్ఛగా చేస్తున్నా చర్యలు ఉండవు.. పట్టించుకునే వారు కనిపించరు. ఉల్లంఘనల వెనుక రాజకీయ ప్రజా నాయకులు, అధికారులు ఉండి సిండికేట్ దందా నడుపుతూ ప్రభుత్వ ఖజానాకు కోట్ల రూపాయాల గండి కొడుతున్నారు. అంతే కాదు వారి అక్రమ సంపాదన కోసం బౌషత్ ప్రజల సమస్యలకు కారణమైతున్నారు. కాప్రా, మల్కాజిగిరి, అల్వాల్, ఉప్పల్ జీహెచ్ఎంసి సర్కిళ్ల పరిధి లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కాలనీలు విస్తరిస్తున్నాయి. వ్యాపార భవనాలు వెలుస్తున్నాయి. కానీ టౌన్ ప్లాన్ చట్టాలు అమలు జరగక పోవటం బౌషత్ ప్రజలకు తీరని నష్టం తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాలనీలు ప్రధాన రోడ్ల వెంట నియమాలకు విరుద్ధంగా బహుళ అంతస్థుల భవనాలు, వ్యాపార సముదాయాల్లో చేపట్టే నిర్మాణాలకు సంబంధించి ప్రభుత్వ నిర్దిష్ట చట్టాలు అవేవి పట్టింపు లేకుండా ఉల్లంఘనలకు పాలుపడుతూ బిల్డర్లు, భవన యజమానులు ఇష్టానుసారనగా నిర్మాణాలు చేపడుతున్నారు. వీటిపై సంబంధిత అధికారులు మాత్రం చర్యలు తీసుకోరు. జీహెచ్ఎంసీ పరిధిలో యథేచ్ఛగా అక్రమ బహుళ అంతస్థుల భవనాలు విచ్చల విడిగా వెలుస్తున్నాయి. బిల్డర్లు, భవన యజమానులు టౌన్ ప్లాన్ కార్యాలయం నుండి పొందిన అనుమతులకు చేస్తున్న నిర్మాణాలకు ఎక్కడ పొంతనలు కనిపించవు. తీసున్న అనుమతులు రెండు అంతస్తులకు కట్టేది మాత్రం మూడు నాలుగు అంతస్తులు..

**రెసిడెన్షియల్ అనుమతులు.. కట్టేది కమర్షియల్**

పాత రెసిడెన్సిల్ భవనాలను రేనోవేషన్స్ చేసి కమర్షియల్ గా మారుస్తున్నారు. మాస్టర్ ప్లాన్ నియమ నిబంధనలు ఎక్కడ కూడ పాటిస్తున్న పరిస్థితులు కనిపించవు.. ఇదంత అధికారులు, ప్రజా నాయకుల కనుసన్నల్లో జరుగుతున్నాయనేది జగమెరిగిన సత్యం.! రాజకీయ దళారులు అక్రమ సంపాదనలకు పెద్ద వనరులుగా మార్చుకున్నరనేది ప్రజల నుండి ఆరోపణలు వస్తున్నా దున్నపోతుపై వాన చినుకు అనే చందంగా ఉంటది వారి వ్యవహారం. కాలనీ ప్రధాన రహదారులపై చేస్తున్న నిర్మాణాలకు రోడ్ల వైడింగ్ లు, సెట్ బ్యాక్స్, సెల్లర్స్ నిబంధలను పాటిస్తున్న పరిస్థితులు ఎక్కడ కనిపించవని దీంతో బౌషత్ ప్రజలకు అవస్థలు తప్పని పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆయా కాలనీల అభివృద్ధి సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై నిత్యం అధికారులకు పిర్యాదులు చేసినా పత్రికలు కథనాలు రాస్తున్నా పెద్దగా చర్యలు తీసుకుంటున్న దాఖలాలు లేవని ప్రజలు వాపోతున్న పరిస్థితి ఉంది. టౌన్ ప్లాన్ కార్యాలయంలో అక్రమార్కులదే రాజ్యం.. ఇక్కడ ప్రతి అక్రమ నిర్మాణ ఫైలుకు ఒక లెక్క ఉంటది. అవి ముట్టాకే ఫైలు ముందుకు కదులుతది. లక్షల్లో లంచాలు తీసుకొని అక్రమ నిర్మాణాలకు ప్రోత్సహిస్తున్న జీహెచ్ఎంసి అధికారులపై చర్యలు తీసుకోవాలని అభివృద్ధి సంఘాల నాయకులు కోరుతున్నారు.

## ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం చెల్లించాలి

### బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వన్నం బ్రహ్మయ్య



**పాలేరు, అక్టోబర్.2.(నినాదం):** నేలకొండపల్లి మండలంలో మొంథా తుపానుతో వందల ఎకరాలు పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల చొప్పున పరిహారాన్ని తక్షణమే ఇవ్వాలని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆయన మాట్లాడారు. మొంథా తుఫానుతో వరి, పత్తి, మిర్చి, వంద లాది మంది అన్నదాతల కుటుంబాల బతుకులు అగమ్యగోచరంగా మారాయని ఆందోళన వ్యక్తంచేశారు.పంట చేతికొచ్చే దశలో అధిక వర్షాలు, తుపాన్ వల్ల రైతులు తీవ్ర నష్టాలకు గురయ్యారని తెలిపారు. ప్రభుత్వం పంట నష్టపరిహారం చెల్లించాలని నష్టపోయిన రైతులకు ఆదుకోవాలని కోరుచున్నాము వ్యవసాయ అధికారులు పంట నష్టాలను గుర్తించుటకు మాకు ఏ విధంగా ఆదేశాలు రాలేదని చెబుతున్నారు. కావున నష్టపోయిన పంటలను గుర్తించి వారికి ఎకరానికి 25 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. బిఆర్ఎస్ పార్టీ నేలకొండపల్లి మండల కమిటీ.వెన్నబోయిన శ్రీను,నాగుబండి శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు కోటి సైదారెడ్డి,ఎస్.కె,హుస్సేన్, భూక్యా సుధాకర్, సోడేపొంగు ప్రశాంత్, నెల్లూరి లీలా ప్రసాద్, మాదాసు ఆదాం, లింగం ఎలమంద, గడ్డం లక్ష్మయ్య, శ్రీకాంత్, కిషోర్,ఎండి వాజిద్, మండల పార్టీ నాయకులు.

## కాంగ్రెస్ పార్టీ మోసపూరిత మాటలకు మరోసారి మోసపోవద్దు

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



**ఖమ్మం, నవంబర్ 02 (నినాదం):** కాంగ్రెస్ పార్టీ మోసపూరిత మాటలకు మరోసారి మోసపోవద్దని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళ్రావు నగర్ డివిజన్ నందు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్,,కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్, మాగంటి సునీత గోపినాథ్ ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. విశ్వంధరభంగా ఆయన మాట్లాడుతూ గత మూడు పర్యాయాలు శాసనసభ సభ్యుడిగా ఎన్నికై వస్తున్న మాగంటి గోపీనాథ్ పై ఒక అవినీతి మచ్చ లేదని ఆయన అన్నారు. ఎన్నికల్లో ఖమ్మం నియోజవర్గం నాయకులు అయినా ఖమ్మం నగర టిఆర్ఎస్ అధ్యక్షుడు పగడాల నాగరాజు, మాజీ కార్పొరేషన్ వైస్ చైర్మన్ మురళి, జస్వంత్ కుమార్, నరేందర్, తదితరులు ఉన్నారు.

## నష్టపరిహారం చెల్లించకపోతే చావే శరణ్యం



**పాలేరు అక్టోబర్.2.(నినాదం):** నేలకొండపల్లి మండల మొంథా తుపాను రైతుల కంట కన్నీరు మిగిల్చింది. తుపాను విలయానికి లక్షల ఎకరాల్లో వరి, పత్తి, మిరప నీట మునిగాయి. తాజాగా నేలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన గడ్డం లక్ష్మయ్య అనే రైతు తనని ప్రభుత్వం ఆదుకోవాలని లేకపోతే.తనకు చావే శరణ్యం అంటూ సోషల్ మీడియా వేదికగా అధికారులను వేడుకుంటున్నాడు.అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి 14 ఎకరాల్లో వరి సాగు చేశానని కోత కోసే సమయానికి తుపాను ప్రభావంతో నష్టం వాటిల్లిందని ఆవేదన చెందు తున్నాడు.ఇప్పటికి వరకు వ్యవసాయ అధికారులు పంట నష్టంపై ఎలాంటి సర్వే చేపట్టలేదని అడిగితే పైనుండి మాకు ఎలాంటి ఉత్తర్వులు రాలేదంటున్నారని వాపోయాడు.

**గత బోనస్ భోగస్సేనా.?**

ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గత యాసంగిలో 1.60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వానికి రైతులు విక్రయిస్తే అందుకు చెల్లించాల్సిన రూ. 65 కోట్ల బోనస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికి వరకు రైతుల ఖాతాలో జమ చేయలేదు. ఇప్పటికైనా గత బోనస్ పైసలు ప్రభుత్వం తమ ఖాతాల్లో జమ చేస్తే జరిగిన తీవ్ర నష్టాన్ని కొంత మేర తట్టుకోని నిలబడ గలమని రైతులు వేడుకుంటున్నారు. తాజాగా రేవంత్ సర్కార్ వానకాలం సీజన్ ధాన్యాన్ని కొనుగోలు చేయటం కోసం కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేస్తుంది. దలారులను నమ్మి మోస పోవొద్దంటు రైతులకు సూచిస్తున్న వ్యవసాయ అధికారులు గత బోనస్ డబ్బులు ఎప్పుడిస్తారని అడిగితే మాత్రం బోగస్ మాటలు చెప్పుతున్నారు.

# మణుగూరులో హై టెన్షన్

### బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య భగ్గుమన్న విభేదాలు

### బీఆర్ఎస్ కార్యాలయం దగ్ధం

### కార్యాలయాన్ని స్వాధీనం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు







**మణుగూరు, నవంబర్ 2 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం లోకాంగ్రెస్ పార్టీ ,బి ఆర్ ఎస్ పార్టీ లమధ్య విభేదాలు ఒక్కసారిగా బగ్గుమన్నాయి. ఆదివారం మణుగూరు పట్టణంలో ఉన్న బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ ఒక్కసారిగా మెరుపు దాడులు చేస్తూ, పార్టీ కార్యాలయంలో ఫర్నిచర్ ను దగ్ధం చేసి పార్టీ జెండాలను ధ్వంసం చేసింది. దీంతో పార్టీ కార్యాలయం ముందు పెద్ద ఎత్తులో మంటలు చెలరేగడంతో అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసింది. ఒక్కసారిగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దాడి చేయడంతో పోలీసులు కూడా ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ దాడి విషయాన్ని కాంగ్రెస్ పార్టీ అత్యంత గోపియంగా ఉంచి ఆదివారం ఉదయం ఐదు గంటలకే మణుగూరు పట్టణానికి నియోజకవర్గ వ్యాప్తంగా వందలాది మంది కార్యకర్తలు తరలివచ్చారు. ఈ క్రమంలో ఒక్కసారిగా కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై దాడి చేసి తాళాలు బద్దలు కొట్టి కార్యాలయం లోనికిప్రవేశించి ఫర్నిచర్ ని మొత్తం దగ్ధం చేశారు. సందర్భంలో డిఎస్పి రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించారు. కానిపరిస్థితి అదుపులోకి రాకపోవడంతో, జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఇతర ప్రాంతాల నుంచి పోలీసు బలగాలని పెద్ద ఎత్తున దింపారు. దీంతో బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఇరు వర్గాల మధ్య ఉద్రిక్తత పరిస్థితి ని అదుపులోనికి తెచ్చారు.ఈ క్రమంలో పోలీసులు ఇరు వర్గాలను సమన్వయ పరుస్తూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మణుగూరు పట్టణంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కార్యాలయము ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీగా ఉండేదని దీనిని మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ఈ పార్టీ కార్యాలయం నిర్మించడం జరిగిందని ఆందోళనకారులు వివరిస్తున్నారు. ఆ తర్వాత మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు కాంగ్రెస్ పార్టీని విడిచి బి ఆర్ఎస్ పార్టీలోకి వెళ్ళటం ఈ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్నిమరల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం గా మార్చాడని దీనిని జీర్ణించుకోలేని కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 1000 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేసి కాంగ్రెస్ పార్టీ జెండాలు స్థాపించి, కార్యాలయంలోకాంగ్రెస్ పార్టీ రంగులను అప్పటికప్పుడు వేయించడం జరిగింది. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కార్యాలయం ముందు కూర్చొని నినాదాలు చేస్తూ మా పార్టీ కార్యాలయం మేము స్వాధీనం చేసుకున్నాము అని ఘన విజయాన్ని ప్రకటించుకున్నారు. ఈ క్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అడ్డుకోబోగా ఇరువర్గాల వారినిపోలీసులు శాంతింపజేసేందుకు 500 మంది పోలీసు బలగాలను మణుగూరు పట్టణానికి రప్పించారు. కాగా ఎప్పుడు ఏ పరిస్థితి జరుగుతుందోన ని ముందస్తు జాగ్రత్తగా కొత్తగూడెం ఓ ఎస్ డి నరేందర్ ఆధ్వర్యంలో పోలీసు బలగాలను రంగంలోకి దింపి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. గతంలో ఇదే పార్టీ కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అప్పట్లో దౌర్జన్యంగా లాక్కొని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంగా మార్చుకోవటం జరిగిందని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తుంది. ప్రస్తుత పరిస్థితి అదుపులో ఉన్న ఎప్పుడు ఏం జరుగుతుందో అని ముందస్తు జాగ్రత్త చర్యగా మణుగూరులో 144 సెక్షన్ విధించారు. ఇరు పార్టీల నాయకులు రెచ్చగొట్టే విధంగా ప్రకటనలు చేయడంతో పరిస్థితి ఉధృతంగా మారింది. దీంతో పోలీసుల ఇరువు వర్గాలను శాంతింప చేస్తూ ఉన్నారు. కానీ శాంతి భద్రతలు అదుపులో ఉన్నా? పరిస్థితి ప్రమాదకరంగా మారినట్లు తెలుస్తుంది. ఇరు వర్గాల వారు రోడ్డుపై బైఠాయించి రెచ్చగొట్టే విధంగా ప్రకటన లుచేయడంతో పోలీసులు 140 సెక్షన్ విధించారు. సంఘటన స్థలానికి ఎవరిని రానివ్వకుండా పోలీసులు భారీ కేడర్లు ఏర్పాటు చేశారు. పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కార్యాలయంలో భీష్మించి కూర్చోవడంతో పరిస్థితి ఉధృతంగా మారింది. అందుకు తగ్గేది లేదంటూ ఉన్న పరిస్థితి ఉధృతంగా మారింది.

## మణుగూరు పార్టీ ఆఫీస్‌పై దాడి హేయం

### బిఆర్ఎస్ పార్టీ మండల సెక్రటరీ లావుడ్య పూర్ణ



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, నవంబర్2 (నినాదం):** బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అనునిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా అవసరాలను అనుగుణంగా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలసీ మీద పోరాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ఎండకడుతూ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తు సందర్భంగా కక్ష కట్టి పార్టీ నాయకులు అందుబాటులో లేని సమయంలో ఇటువంటి ముక్కుమూడి దాడి చేయడం ప్రజాస్వామ్యమా అని బిఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ లావుడ్య పూర్ణ తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీకి దమ్ము ధైర్యం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలి తప్ప ఇటువంటి దాడికి పాల్పడం సిగ్గుమాలిన చర్య అనీ, అధికారం ఐదేళ్లకు ఒకసారి వస్తా ఉంటది పోతా ఉంటది అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సంక్షేమం కోసం పని చేయాలి తప్ప ప్రతిపక్షాల మీద దాడులకు పాల్పడం సిగ్గుచేటనీ విమర్శించారు. ఈ ఘటన చూస్తే దయ్యాలుకు వేదాలు పట్టినట్టుందని, ఈ స్కాంగ్రెస్ పార్టీకి, దాడులకు ప్రణాళిక రచించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వరరావుకి, దాడిలకు పాల్పడిన కాంగ్రెస్ కార్యకర్తలకు, నాయకులకు వెంటనే అరెస్టు చేసి తమ నైతికతా విలువలను కాపాడుకోవాలని పోలీసు సోదరులకు పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ కార్యాలయం పై పక్కా ప్రాణాలికతో ప్రభుత్వ అండదండతోనే దాడి జరిగింది, శాంతిభద్రతల అరాకచకత్వానికి ఈ దాడి అద్దం పడుతుంది, పదేళ్లపాటు కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం 24 గంటల పాటు ప్రజా సేవే లక్ష్యంగా పనిచేసేది. కానీ ఈరోజు ప్రజా సంక్షేమాన్ని పక్కదో పట్టించి, ప్రజలను నానా రకాలుగా ఇబ్బంది పెడుతున్న, ఈ దొంగ ప్రభుత్వం నుండి ప్రజలను రక్షించే వారిపై ముక్కుమూడిగా దాడి చేస్తూ ఇందిరమ్మ రాజ్యం అంటూ రౌడీ రాజ్యాన్ని అవలంబిస్తుందని లావుడ్య పూర్ణ గజమెత్తారు. ఈ దాడికి మొన్న పాలేరులో సిపిఎం నేత హత్యకు గురికావడం, ఈరోజు బిఆర్ఎస్ పార్టీ మణుగూరు కార్యాలయం పై దాడికి సాక్ష్యం అని విమర్శించారు. ముగ్గురు మంత్రులై ఉండి ప్రశాంతంగా ఉన్నా ఉమ్మడి జిల్లాలో మూడు ముక్కలాట ఆడుతున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి దాడులను ప్రోత్సహించడం నయవంచా ఈ స్కాం గ్రెస్ పార్టీకి ఆనవాయితీగా వస్తు,సెటిల్మెంట్లు, దందాలు తప్ప మరేమీ లేదని విమర్శించారు. మీ దాడులకు ప్రతిదాడిగా రానున్న రోజుల్లో ప్రజాక్షేత్రంలో ప్రజలే తీర్పునిస్తారని విమర్శించారు. ముమ్మాటికీ దాడికి ప్రభుత్వమే కారణమని, ఇప్పటికైనా ఎన్నికల మ్యానిఫెస్టో లో ఇచ్చిన 6 గ్యారంటీలను, 420 హామీలను అమలు చేసి ప్రజలతో శభాష్ అనిపించుకోవాలని, విత్తనాలు ఎరువులు సక్రమంగా సరఫరా చేయక రైతన్నలు నడ్డి విరిచి ఉసురు పోసుకున్నధీ సిగ్గు రాలేదా అని హితువు పలికారు. లేనియెడల రానున్న ఎన్నికల్లో ప్రజలే మిమ్మల్ని ఓటు అనే ఆయుధంతో చీల్చి చెండాడుతారని విమర్శించారు.

### మణుగూరు తెలంగాణ భవన్‌పై దాడి

## అప్రజాస్వామికం

### దాడులకు పాల్పడిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి

### కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, నవంబర్2 (నినాదం):** మణుగూరు తెలంగాణ భవన్ పై కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన దాడిని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో దాడులకు తెగబడటం సరికాదని హితవు పలికారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రజాస్వామికంగా భౌతిక దాడులు చేస్తోందని తెలిపారు. నాడు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కార్యాలయంపై, అలాగే మాజీమంత్రి హరీష్ రావు కార్యాలయం పై ఇదే విధంగా దాడులు చేశారని గుర్తు చేశారు. తమ సొంత ఇంటిని పార్టీ కార్యాలయంగా మార్చుకుని జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్ కార్యకర్తలను భౌతికంగా గాయపరిచి, పార్టీ కార్యాలయంలో ఫర్నిచర్ ధ్వంసం చేసి నిప్పు పెట్టిన కాంగ్రెస్ గూండాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విధ్వంసకర వాతావరణ సృష్టించిన వారిని వెంటనే అరెస్టు చేయాలన్నారు. కాంగ్రెస్ పాలనలో సంక్షేమ గాలికి వదిలేసి రౌడియిజాన్ని, గూండాయిజాన్ని పెంచి పోషిస్తున్నారని, ప్రజలు కాంగ్రెస్ అరాచకాలను గమనిస్తూనే ఉన్నారని, భవిష్యత్తులో వీటన్నంటికీ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు.

# భౌతికదాడులకు భయపడం

### వ్యవస్థల మీద నమ్మకం లేని వారే దాడులకు తెగబడతారు

### మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు



**మణుగూరు, నవంబర్ 2 (నినాదం):** బిఆర్ఎస్ పార్టీ మీద కార్యాలయం మీద మెరుపు దాడిలు చేసి కార్యకర్తలపై భౌతిక దాడులు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కు, ఆ పార్టీ నాయకులకు భయపడే ప్రసక్తే లేదని పినపాక నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగ కాంతారావు స్పష్టం చేశారు. ఆదివారం మణుగూరు పట్టణంలో బిఆర్ఎస్ పార్టీపై దాడులు చేసిన కాంగ్రెస్ పార్టీ గుండాల దుశ్చర్యపై ఆయన ప్రసంగిస్తూ...... వ్యవస్థల మీద నమ్మకం లేని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతిపక్ష పార్టీలపై దాడులు చేయటం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్యని అని అన్నారు. మణుగూరు లో పార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేసి ఫర్నిచర్ ను కాల్చివేసి దౌర్జన్యంగా పార్టీ ఆఫీస్ ని స్వాధీనం చేసుకున్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుని వారిని శిక్షించేందుకు సిద్ధంగా ఉన్నట్లు కార్యకర్తలకు స్పష్టం చేశారు. పార్టీ కార్యాలయానికి సంబంధించిన పూర్తి ఆధారాలు తమ వద్ద ఉన్నాయని మా లీగల్ సెల్ ద్వారా కాంగ్రెస్ పార్టీ గుండాలపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇచ్చిన మాటను తప్పిన రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రానికి వచ్చే డిఎంఎఫ్ నిధులను ఆయన సొంత ప్రాంతాలకు తరలించి అభివృద్ధి చేసుకొని మిగతా ప్రాంతాలను నిర్లక్ష్యం చేయడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. ఈ జిల్లాలో ముగ్గురు మంత్రులు మరో ఏడుగురు ఎమ్మెల్యేలు ఉన్నా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు నిధులు అభివృద్ధి గుండు శూన్యమని ఆయన స్పష్టం చేశారు. మాట తప్పిన కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రజలు సహకరించకపోవడంతో స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంగంలోకి దిగి ప్రచారం చేయాల్సిన పరిస్థితి ఉందని ఆయన అన్నారు. జూబ్లీహిల్స్ లో టిఆర్ఎస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుస్తుందని ఆయన జోష్యం చెప్పారు. రాబోయే స్థానిక సంస్థలు లో టిఆర్ఎస్ పార్టీ సత్తా ఏంటో నిరూపిస్తామని అని పేర్కొన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ మొదటి గాలికే తుడుచుకొని పోతుందని ఆయన జోష్యం చెప్పారు. ప్రజలు మద్దతు కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు వెన్నులో వణుకు పుడుతుందని అందుకనే ఇటువంటి భౌతిక దాడులకు పాల్పడుతున్నారని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. పార్టీ కార్యాలయం పై దాడులు చేసి ఫర్నిచర్ ని దగ్ధం చేయటం వల్ల కాంగ్రెస్ నాయకులకు స్థానిక ఎమ్మెల్యేకు పైచాచిక ఆనందమే తప్ప మిగిలేది ఏమీ లేదని ఆయన స్పష్టం చేశాడు. నేను తలుసుకుంటే పినపాక నియోజకవర్గం మణుగూరు పట్టణం అగ్నిగుండంగా మార్చే శక్తి నాకు ఉందని కానీ చట్టం ఎరిగిన వ్యక్తిగా చట్టపరిధిలో శాంతియుతంగా ఉద్యమాలు చేసే గుణం నాకు ఉందని ఆయన స్పష్టం చేశారు. కార్యకర్తలు అందరూ సమన్వయంతో పాటిస్తూ కార్యాలయం పై దాడులు విషయంలో న్యాయపోరాటం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు.

## బాలోత్సవ పిల్లల జాతరను జయప్రదం చేయండి



**కల్వకుర్తి, నవంబర్ 2 (నినాదం) :** కల్వకుర్తి పట్టణంలో నవంబర్ 20న బాలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలోత్సవ పిల్లల జాతరను విజయవంతం చేయాలని బాలోత్సవ కమిటీ జిల్లా కన్వీనర్ చెన్నయ్య అన్నారు. ఆదివారం పట్టణంలోని యుటిఎఫ్ కార్యాలయంలో బాలోత్సవ పిల్లల జాతర పోస్టర్ను బాలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలోత్సవ పిల్లల జాతర కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి లు హాజరవుతారన్నారు. బాలోత్సవ జాతర కార్యక్రమంలో చిన్నారులకు అనేక సాంస్కృతిక, కల్చరల్ ప్రోగ్రామ్స్ ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు ఏపీ. మల్లయ్య, వెంకటేశ్వర్లు, వెంకటయ్య,కిషోర్ ,రామేశ్వరయ్య, ఆంజనేయులు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్ శాఖలో వి.టి దాస్ సేవలు అభినందనీయం

### టిజిఓ జిల్లా ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి



**పాలేరు, నవంబర్ 2 (నినాదం):** ప్రభుత్వ ఆయుష్ శాఖలో సుదీర్ఘంగా 37 ఏళ్లపాటు మచ్చలేకుండా ఫార్మసిస్ట్ గా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందిన వట్టికూటి తిరుపతి దాస్(వి.టి దాస్) సేవలు అభినందనీయం అని ఖమ్మం జిల్లా తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం(టిజిఓ) ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి అన్నారు.తిరుమలాయపాలెం మండలంలోని కాకరవాయి ఆయుష్ వైద్యశాల ఫార్మసిస్ట్ వి.టి దాస్ పదవి విరమణ సన్మాన కార్యక్రమం ఆదివారం ఖమ్మం నగరంలోని వివిసి ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిజిఓ నాయకులు డాక్టర్ పగిడికత్తుల విజయ్ కుమార్,గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కత్తి నెహ్రూ, బిఆర్ఎస్ నాయకులు జక్కుల యాదగిరి,అనపర్తి కొండలు,పాల వెంకన్న,గుజ్జ రామకృష్ణ,రమేష్,పలువురు ఉద్యోగ,ఉపాధ్యాయ నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా సంత్ నాందేవ్ మహారాజ్

## జయంతి వేడుకలు



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 2 (నినాదం) :** నగరంలోనో వినాయక నగర్ హనుమాన్ జంక్షన్ వద్ద గల మహనీయుల ప్రాంగణంలో సంత్ శిరోమణి సద్గురు శ్రీ నామదేవ మహారాజ్ 756 వ,జయంతి వేడుకలు మేరు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘం జిల్లా అధ్యక్షులు సోమ హనుమంతరావు,రాష్ట్ర ఉపాధ్యక్షులు పోల్కం గంగా కిషన్, నగర అధ్యక్షులు మంతెన దశరథ్,.జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టురు దేవదాస్ జిల్లా కోశాధికారి కొట్టూరు చంద్రకాంత్, నగర ఉపాధ్యక్షులు గట్ల సత్యం,నగర కోశాధికారి యెన్నుసుదర్శన్, సంయుక్త కార్యదర్శి మాడిశెట్టి లక్ష్మణ్, నగరంలోని పది తర్ఫాల అధ్యక్షులు వారి కార్యవర్గ సభ్యులు,హరిపాటు భక్తులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆఫీస్‌పై దాడి పిరికిపంద చర్య

### కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్ యాదవ్



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, నవంబర్2(నినాదం):** మణుగూరు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ గూండాల దాడిని కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి అనైకిత దాడులు కరెక్ట్ కాదని, ఇదేనా ప్రజా పాలన అంటే అని ప్రశ్నించారు. కాంగ్రెస్ గొప్పలు చెప్పుకుంటున్న ఇందిరమ్మ పాలన అంటే ఇదేనా అని ముక్తకంఠంతో ఖండించారు. కాంగ్రెస్ అరాచక పాలన అంతమొందే సమయం దగ్గర్లోనే ఉందని, అందుకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలే తొలి అడుగు కానున్నదన్నారు.

### బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడిని ఖండించిన మాజీ ఎమ్మెల్యే



**దమ్మపేట, నవంబర్ 2(నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని కాంగ్రెస్ నాయకులు దాడి చేసి ధ్వంసం చేయడం హేయమైన చర్య అని అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు జిల్లాలో పలు సమస్యలు పైన గళమెత్తి, ప్రజల పక్షాన పోరాడుతుంటే తట్టుకోలేక కాంగ్రెస్ గుండాలు పార్టీ కార్యాలయంపై దాడి చేయడం నీచమైన చర్యని ధ్వజమెత్తారు. ఈ దాడికి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేకపోతే వెంటనే దాడికి పాల్పడిన వారినీ అరెస్ట్ చేసి కేసు నమోదు చెయ్యాలని డిమాండ్ చేస్తూ, ఇలాంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

### బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై

## దాడి చేయడం సిగ్గుచేటు

### బీఆర్ఎస్ మైనార్టీ జిల్లా నాయకుడు తాజుద్దీన్



**ఖమ్మం, నవంబర్ 02 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు నియోజకవర్గ పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ నాయకుల దాడిని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకుడు మహమ్మద్ తాజుద్దీన్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. బి ఆర్ ఎస్ కార్యాలయంపై పక్కా ప్రణాళిక తోనే ప్రభుత్వ పెద్దల అండతోనే ఈ దాడి జరిగింది. రెండు రోజుల క్రితం సిపిఎం నాయకుడు రామారావుహత్య ఇన్నాళ్లు మణుగూరులో బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంపై దాడులు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం హత్య రాజకీయాలకు, అరాచకాలకు అడ్డా చేసింది. నాడు బీఆర్ఎస్ పాలన లో సుభిక్షంగా వున్నా రాష్ట్రాన్ని నేడు కాంగ్రెస్ పరిపాలనలో రౌడీలా రాజ్యాంగ మార్చారంటూ మండిపడ్డారు. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడులు చేయడం హేయమైన చర్యని, అధికారులు చట్ట పరమైన చర్యలు తీసుకొని దాడి చేసిన వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. కేవలం ఒక పతకం ప్రకారం మణుగూరు పార్టీ కార్యాలయాన్ని కాంగ్రెస్ ఆక్రమించాలని చూస్తుందని ఇది హేయమైన చర్యగా అభివర్ణించారు.

### బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై

## దాడి చేయడం అమానుషం

### కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన దాడిని ప్రజాస్వామ్య వాదులు ఖండించాలి

### విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి అజయ్



**ఖమ్మం, నవంబర్ 02(నినాదం):** బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై దాడి చేయడం అమానుసమని, దీనిని ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండించాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఆదివారం జూబ్లీహిల్స్లో జరుగునున్న ఉప ఎన్నికల ప్రచారంలో ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న అజయ్ మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు సహకారంతో కాంగ్రెస్ నాయకులు బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం పై దాడి చేసి దానిలో ఉన్న పార్టీ సామాగ్రిని మొత్తం కాల్చివేయడం దుర్మార్గమైన చర్య అనిఅన్నారు. ప్రచారంలో ఉన్న ఆయన నాడు బీఆర్ఎస్ పాలన లో సుభిక్షంగా వున్నా రాష్ట్రాన్ని నేడు కాంగ్రెస్ పరిపాలనలో రౌడీలా రాజ్యాంగ మార్చారంటూ మండిపడ్డారు

## ఘనంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు



**ఖమ్మం, నవంబర్ 02 (నినాదం):** కార్తీకమాసం సందర్భంగా గ్రామాల్లో శివాలయం దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ఆదివారం ఖమ్మం నియోజకవర్గం పరిధిలోని రఘునాథపాలెం మండల పరిధిలోని వి. వెంకటయ్య పాలెం గ్రామంలో ని శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ రమ సహిత వీర వెంకట సత్యనారాయణ స్వామి వ్రతము జరిగినది. ఈ దైవ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఏపీలో అసలు ప్రభుత్వం ఉందా?

### కాశీబుగ్గ తొక్కిసలాట ఘటనపై సమగ్ర దర్యాప్తు జరపాలి

### బొత్స సత్యనారాయణ డిమాండ్



**శ్రీకాకుళం, (నినాదం) :** కాశీబుగ్గలో తొక్కిసలాట దురదృష్టకరమని.. మా పార్టీ తరఫున బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని.. మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. కాశీబుగ్గ ప్రమాద బాధితులను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వం వచ్చాక 17 నెలల్లో తొక్కిసలాట జరగడం ఇది మూడోసారి.. ప్రతీ శనివారం కాశీబుగ్గ ఆలయానికి వేలాదిగా భక్తులు వస్తారు. అంచనా వేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది" అని బొత్స నిలదీశారు. "చంద్రబాబు బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారు. ఘటనకు ముందురోజే సమాచారం ఇచ్చానని ఆలయ ధర్మకర్త చెప్పారు. కాశీబుగ్గలో స్థానిక పోలీసులు ఏం చేస్తున్నారు?.కాశీబుగ్గ తొక్కిసలాట ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిగి.. ప్రభుత్వ నిర్లక్ష్యం బయటపడాలి. తిరుపతి, సింహాచలం ఘటనల్లో ఎవరి మీద చర్యలు తీసుకున్నారు?. పోలీసులు లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యం కాదా..?. ఈ రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా? లేదా?" అంటూ బొత్స ప్రశ్నించారు. సనాతన ధర్మం అని పెద్ద పెద్ద మాటలు చెప్తారు. బయటకు చెప్పే మాటలు వేరు.. చేష్టలు వేరు.. దేవుడికి కూడా కోపం ఉంది. అందుకే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. సమగ్ర విచారణ జరపాలి. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరక్కుండా చూడాలి. ప్రభుత్వ పెద్దలు ఎవరు బాధ్యత వహిస్తారో చెప్పాలి. సిట్టింగ్ లేదా రిటైర్డ్ జడ్జితో విచారణ జరపాలి. అప్పుడే వాస్తవాలు బయటకు వస్తాయి. నిమిత్తమాత్రులం అంటే కుదరదు.. ప్రజలకు సమాధానం చెప్పాలి. నష్ట పరిహారం రూ. 25 లక్షలు ఇవ్వాలి" అని బొత్స సత్యనారాయణ డిమాండ్ చేశారు.

**మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు ఇవ్వాలి: సీదిరి**

సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ.. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా కాశీబుగ్గ తొక్కిసలాట జరిగింది. మహిళలే అధికంగా చనిపోయారు. వైఎస్ జగన్ ఆదేశాల మేరకు బాధితులకు ప్రాథమిక వైద్య సహాయం అందించాం.. ఈరోజు వైఎస్సార్‌సీపీ నేతలు అందరం కలిసి బాధితులను పరామర్శించాం. మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశాం..

**ఒడ్ బుక్ తప్ప... రూల్ బుక్ ఉందా..?: కన్నబాబు**

కురసాల కన్నబాబు మాట్లాడుతూ.. కాశీబుగ్గ ఘటన కలిచివేసింది.. క్షత గాత్రులంతా నిరుపేదలు. నిమితమాత్రులమంటూ బాబు వైరాగ్యం ప్రదర్శిస్తున్నాడు. ప్రైవేట్ ఆలయమని మాట్లాడుతున్నారు. ఆసుపత్రులను ప్రైవేటుకు ఇచ్చినట్టు.. ఆలయాలను కూడా ప్రైవేటుకు ఇస్తున్నామని చెప్పండి. సినిమా హీరోయిన్ వస్తే రోప్ పార్టీ వేసి భద్రత ఇచ్చినప్పుడు ఇక్కడ ఎందుకు భద్రత ఇవ్వలేదు. ఆలయాల్లో భద్రత కోసం ప్రభుత్వం దగ్గర ప్రణాళిక ఉందా.? రెడ్ బుక్ తప్ప... రూల్ బుక్ ఉందా..?. ఇది ప్రైవేట్ ఆలయం అంటున్నారు.. తిరుపతి, సింహాచలంలో జరిగిన ఘటన మాటేంటి..? కాశీబుగ్గలో జరిగింది ప్రైవేట్ ఘటన కాదు.. ప్రభుత్వం బాధ్యత వహించాలి. కష్టం అంటే జగన్ ముందుంటారు.

## పులివెందులలోనూ మనమే గెలిచేవాళ్లం..

### ఏపీ సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు



**అమరావతి, (నినాదం) :** గత సార్వత్రిక ఎన్నికల్లో కాస్త పోరాడి ఉంటే పులివెందులలోనూ గెలిచేవాళ్లమని టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా తలుపుల మండలం పెద్దన్నవారిపల్లిలో పార్టీ శ్రేణులతో చంద్రబాబు నాయుడు సమావేశమయ్యారు. గుజరాత్‌లో వరుసగా బీజేపీ గెలిచి అధికారంలో కొనసాగుతోందని తెలిపారు. ఇక్కడ నిరంతరం గెలిచేలా ఇకపై రాజకీయం చేస్తానని స్పష్టం చేశారు. ఈ మేరకు సమష్టిగా పోరాడదామని తెలిపారు. పార్టీ అభివృద్ధే లక్ష్యంగా పనిచేసే ప్రతి కార్యకర్తకూ గుర్తింపు ఉంటుందని చంద్రబాబు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు నిత్యం ప్రజల్లో ఉండాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకోవాలని సూచించారు. ప్రజలు ఆమోదిస్తేనే నాయకులమవుతామని తెలిపారు. ఈ సమావేశంలో మహిళలు పెద్దగా కనబడటం లేదన్నారు. పార్టీలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని దిశానిర్దేశం చేశారు.

### ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోడానికే..

## జోగి రమేష్ అక్రమ అరెస్ట్

### మాజీ సీఎం వైఎస్ జగన్



**అమరావతి, (నినాదం) :** ఏపీ ప్రభుత్వ వైఫల్యాల నుంచి తప్పించు కోవడానికి చంద్రబాబు బీసీ నాయకుడు, మాజీ మంత్రి జోగి రమేష్‌ను అక్రమంగా అరెస్టు చేశారని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆరోపించారు. జోగి రమేష్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు ట్విట్టర్‌లో పేర్కొన్నారు. చంద్రబాబు నకిలీ మద్యం ఫ్యాక్టరీలు బయటపడ్డ వ్యవహారంలో అడ్డంగా దొరికిపోయి, దీని నుంచి తప్పించుకోవడానికి నిస్సిగ్గుగా కుట్రలకు పాల్పడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో 18 నెలలుగా ప్రభుత్వం మీది. పాలన మీది. పట్టుబడ్డ నకిలీ మద్యం మీ హయాంలోనిది. పట్టుబడ్డవారిలో మీ పార్టీనుంచి ఎన్నికల్లో పోటీచేసిన ఎమ్మెల్యే అభ్యర్థి మొదలు, మీతోనూ, నారా లోకేష్, మంత్రులు, ఎమ్మెల్యేలతోనూ, అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నవారేనని ఆరోపించారు. నకిలీ మద్యాన్ని తయారు చేస్తూ వైసీపీ నాయకులపై బురదచల్లి అక్రమ అరెస్టులు చేస్తున్నారని దుయ్యబట్టారు. కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాటకు కారణమైన ప్రభుత్వ వైఫల్యాల నుంచి దృష్టిమళ్లించడానికి, మొంథా తుపాను కారణంగా కుదేలైన రైతు గోడును పక్కదోవపట్టించడానికి జోగి రమేష్ అక్రమ అరెస్టుకు పాల్పడి, దుర్మార్గానికి ఒడిగట్టారని ఆరోపించారు. నకిలీ మద్యం వ్యవహారంపై సీబీఐ విచారణ జరిపించాలంటూ జోగిరమేష్ హైకోర్టులో పిటిషన్ వేసిన మరుసటిరోజే అరెస్టుకు దిగారంటే చంద్రబాబు ఎంతగా భయపడుతున్నారో అర్థం అవుతోందని పేర్కొన్నారు. నకిలీ మద్యం వ్యవహారంలో మీ ప్రమేయం, మీ మనుషుల ప్రమేయం లేకపోతే సీబీఐ చేత విచారణకు ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. మీ మాఫియా వ్యవహారాలపై మీరే విచారణ చేయించడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.

### శ్రీవారి ఆలయంలో..

## వైభవంగా కైశిక ద్వాదశి ఆస్థానం

### ఉగ్ర శ్రీనివాసమూర్తిగా స్వామి దర్శనం





**తిరుమల, (నినాదం) :** కైశిక ద్వాదశి పర్వదినం సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయంలో ఆదివారం కైశిక ద్వాదశి ఆస్థానం వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా తెల్లవారుజామున 4.30 నుంచి 5.45 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత ఉగ్రశ్రీనివాసమూర్తి ఆలయ మాడ వీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. వేంకటతురైవార్, స్నపనబేరంగా పిలిచే ఉగ్రశ్రీనివాసమూర్తిని శ్రీదేవి భూదేవి సమేతంగా ఒక్క కైశిక ద్వాదశి రోజు మాత్రమే సూర్యోదయానికి ముందు మాడవీధులలో ఊరేగిస్తారని ఆలయ అర్చకులు వెల్లడించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను బంగారువాకిలి చెంత వేంచేపు చేసి అర్చకులు పురాణ పఠనంతో కైశిక ద్వాదశి ఆస్థానాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ మీడియాతో మాట్లాడుతూ ఏడాదికోసారి కైశిక ద్వాదశి ఆస్థానం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. భక్తులందరికీ స్వామివారి కృపా కటాక్షాలు కలగాలని ప్రార్థించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల చిన్నజీయర్‌స్వామి, డిప్యూటీ ఈవో లోకనాథం, అధికారులు పాల్గొన్నారు.

## బాబు ఎలాంటి వ్యక్తి అనేది..

# ఎల్లో మీడియాకు తెలుసు

### మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు



**తాడేపల్లి, (నినాదం) :** మతాన్ని రాజకీయాల కోసం వాడుకోవటంలో చంద్రబాబు నిష్ణాతుడు అని ఆరోపించారు మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు. ఆలయాల్లో దుర్ఘటనలు జరుగుతుంటే పవన్ కళ్యాణ్ ఏం చేస్తున్నారు? అని ప్రశ్నించారు. కాశీబుగ్గ ప్రమాదం, తుపాను వైఫల్యాలను కప్పి పుచ్చటానికే మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్టు అని తెలిపారు. టీడీపీ నేతల ఆధ్వర్యంలోనే నకిలీ మద్యం తయారీ అని చెప్పుకొచ్చారు.

మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ..'కాశీ బుగ్గ ప్రమాద మృతులకు కోటి రూపాయల చొప్పున పరిహారం అందించాలి. ఆలయం ప్రైవేటు వారిదంటూ తప్పించుకోవాలనుకుంటే కుదరదు. వేల మంది భక్తులు ఆలయానికి వస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారు?. ప్రభుత్వ ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఏం చేస్తోంది?. వీటికి సమాధానం చెప్పకుండా డైవర్షన్ రాజకీయాలు చేస్తామంటే జనం సహించరు. మతాన్ని రాజకీయాల కోసం వాడుకోవటంలో చంద్రబాబు నిష్ణాతుడు. ఆలయాల్లో దుర్ఘటనలు జరుగుతుంటే పవన్ కళ్యాణ్ ఏం చేస్తున్నారు?. డైవర్షన్ రాజకీయాలు చంద్రబాబుకు కొత్త కాదు. కాశీబుగ్గ ప్రమాదం, తుపాను వైఫల్యాలను కప్పి పుచ్చటానికే జోగి రమేష్ అరెస్టు. నకిలీ మద్యం గురించి మాట్లాడినందుకు జోగిని అరెస్టు చేశారు. ప్రతి మూడు సీసాల్లో ఒకటి నకిలీ మద్యమే. డైవర్షన్ బాబు.. చంద్రబాబు. ప్రజలను కాపాడటానికి అధికారంలోకి వచ్చారా? లేక డైవర్షన్ రాజకీయాలు చేయడానికా?. జయచంద్రారెడ్డి, ఆయన తమ్ముడు, పీఏలను ఎందుకు వదిలేశారు?. జనార్ధనే నకిలీ మద్యం కేసు నిందితుడు. టీడీపీ నేతల ఆధ్వర్యంలోనే నకిలీ మద్యం తయారీ జరిగింది. దాన్ని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నారు. అమెరికాకు కూడా తెలియని టెక్నాలజీ నా దగ్గర ఉందనే చంద్రబాబు నకిలీ మద్యం తయారవుతున్న విషయం తెలియలేదా?.

**టెక్నాలజీ ఏది బాబూ?**

కాశీబుగ్గలో జనం తొక్కిసలాట గురించి నీ టెక్నాలజీ ముందే చెప్పలేదా చంద్రబాబు?. తిరుపతి తొక్కిసలాటలో భక్తులు చనిపోతే మెట్లు కడిగిన పవన్ కళ్యాణ్ ఎక్కడ ఉన్నారు?. సింహాచలం, కాశీబుగ్గ ఘటనలు ప్రభుత్వ వైఫల్యాలే. చంద్రబాబు లండన్ ఎందుకు వెళ్లారో ప్రజలకు ఎందుకు చెప్పలేదు?. మొదట అధికారిక పర్యటన అన్నారు, ఇప్పుడు వ్యక్తిగత పర్యటన అని అంటున్నారు. చంద్రబాబు వ్యక్తిగత పనులు ఏం ఉన్నాయో రాష్ట్ర ప్రజలకు చెప్పాలి. తుపాను కంట్రోల్ చేశానని చెప్పుకున్న చంద్రబాబు మరి ఎనిమిది మంది ఎలా చనిపోయారో చెప్పాలి.

**అందుకే ఎల్లో మీడియా జాకీలు..**

వాలంటీర్ వ్యవస్థ ఉన్నట్లయితే నష్టం తగ్గేది. పంట నష్టం అంచనాలు సాయంత్రానికే తెలిసేవి. ఎకరానికి లక్ష రూపాయల చొప్పున నష్టం జరిగింది. దానిపై ప్రభుత్వం ఎందుకు మాట్లాడటం లేదు?. రైతులను ఆదుకోకుండా తుపాను వారియర్స్‌కు సత్కారం అంటూ మరొక ఈవెంట్ చేశారు. వైఎస్ జగన్ పాలనలో ఒక్క హిందూ ఆలయంలో ఇలాంటి దుర్ఘటన జరిగిందా?. చంద్రబాబు పాలనా దక్షుడు కాదని ఎల్లో మీడియాకు కూడా తెలుసు. కానీ, ఆయన సీఎంగా ఉంటేనే వాటాలు పంచుకోవచ్చని ఎల్లో మీడియా జాకీలు వేస్తోంది' అంటూ వ్యాఖ్యలు చేశారు.

## నా భర్తను కావాలనే ఇరికించారు..

### జోగి రమేశ్ అరెస్టుపై ఆయన సతీమణి కీలక వ్యాఖ్యలు



**అమరావతి, (నినాదం) :** ఏపీ లిక్కర్ స్కాంలో మాజీ మంత్రి జోగి రమేశ్ అరెస్టుపై ఆయన సతీమణి శకుంతల స్పందించారు. నకిలీ మద్యం వ్యవహారంలో తన భర్త పాత్ర ఏమీ లేదని తెలిపారు. కక్ష సాధింపు చర్యల్లో భాగంగా కావాలనే జోగి రమేశ్‌ను అరెస్టు చేశారని ఆరోపించారు. దుర్గమ్మ సాక్షిగా ఏ తప్పు చేయలేదని ప్రమాణం చేసినప్పటికీ దౌర్జన్యంగా అరెస్టు చేశారని మండిపడ్డారు. తన భర్తపై చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్ కక్ష పెట్టుకున్నారని జోగి శకుంతల అన్నారు. గతంలో అగ్రి గోల్డ్ కేసులో ఇరికించే ప్రయత్నం చేశారని తెలిపారు. ఇప్పుడు కావాలనే నకిలీ మద్యం కేసులో ఇరికించారని అన్నారు. ఇవాళ ఉదయం తమ ఇంటికి వచ్చిన పోలీసులు, తలుపులు మూసేసి దౌర్జన్యంగా వ్యహరించారని అన్నారు. పైన దేవుడు ఉన్నాడని, అందరికీ కుటుంబాలు ఉన్నాయని అన్నారు. అన్నింటినీ దేవుడే చూసుకుంటాడని వ్యాఖ్యానించారు. మాకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామంటూ వ్యాఖ్యానించారు. ఇక జోగి రమేశ్ కుమారుడు రాజీవ్ మాట్లాడుతూ.. పోలీసులు ముందస్తు నోటీసులు ఇవ్వలేదని తెలిపారు. మా నాన్నను అక్రమంగా అరెస్టు చేశారని మండిపడ్డారు. డైవర్షన్ పాలిటిక్స్ చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. లిక్కర్ స్కాంపై సీబీఐ విచారణ జరపాలని, మా నాన్నకు లై డిటెక్టర్ టెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

## బాహుబలి రాకెట్ ప్రయోగం విజయవంతం

**శ్రీహరికోట, (నినాదం) :** శ్రీహరికోటలో బాహుబలి రాకెట్ ప్రయోగం విజయ వంతమైంది. ఈ విషయాన్ని ఇస్రో చీఫ్ అధికారంగా ప్రకటించారు. ఈ ఉపగ్రహం బరువు 4,410 కిలోలు. భారత భూభాగం నుంచి కక్ష్యలోకి ప్రయోగించిన శాటిలైట్లన్నింటిలోకీ ఇదే అత్యంత బరువైనది. సీఎంఎస్-03 ఉపగ్రహం ద్వారా సమాచార వ్యవస్థ మెరుగుపడటంతో పాటు సముద్ర వాతావరణ పరిస్థితులను తెలుసుకునే వెసులుబాటు కలగనుంది. ప్రధానంగా భారత నౌకాదళం కోసం దీన్ని రూపొందించారు. సాగర జలాల్లో మోహరించిన మన యుద్ధనౌకలు, జలాంతర్గాములు, భూ నియంత్రణ కేంద్రాలతో భద్రమైన కమ్యూనికేషన్లు సాగించేందుకు ఈ శాటిలైట్ తోడ్పాటు అందిస్తుంది. దీన్ని జీశాట్-7ఆర్ అని కూడా పిలుస్తారు. 2013 నుంచి సేవలు అందిస్తున్న జీశాట్-7 స్థానంలో దీన్ని ప్రయోగించారు. ఈ ప్రయోగంతో ఇస్రో మరో మైలు రాయిని చేరుకుంది. దాదాపు పది సంవత్సరాల పాటు కక్ష్యలో పరిభ్రమిస్తూ ఈ ఉపగ్రహం సేవలు అందించనుంది.

# నందినీకి ఏమైనా జరిగితే..!

### ఇంజినీరింగ్ కళాశాల ఎదుట తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల ధర్నా

### మెరుగైన వైద్యం అందించాలన్న ట్రైనీ కలెక్టర్

### లేకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

**చిత్తూరు, (నినాదం) :** జిల్లా కేంద్రానికి సమీపంలోని మురకంబట్టు వద్ద ఉన్న సీతమ్స్ ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం తీరుపై విద్యార్థి సంఘాలు రగిలిపోయాయి. అధ్యాపకుల కక్ష సాధింపు వల్ల తమ బిడ్డ ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ప్రాణాపాయ స్థితిలో ఉంటే కళాశాల యాజమాన్యం పట్టించుకోవడం లేదని తల్లిదండ్రులు మండిపడ్డారు. ఈ మేరకు కళాశాల ఎదుట శనివారం ధర్నాకు దిగారు. విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ కళాశాలలో తృతీయ సంవత్సర విద్యార్థిని నందిని గత నెల 31న ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందన్నారు. అధ్యాపకులు తీవ్రంగా అవమానించడంతో మానసికంగా కుంగిపోయి చావుకు తెగించిందన్నారు. విద్యార్థినికి మెరుగైన వైద్యం అందిస్తామని చెప్పిన యాజమాన్యం ఇప్పుడు మిన్నకుండిపోయిందని ధ్వజమెత్తారు. గతంలో ఎప్పుడూ సెలవు ఇవ్వని యాజమాన్యం శనివారం సెలవు ప్రకటించిందని ఆరోపించారు. ప్రస్తుతం విద్యార్థిని పరిస్థితి విషమంగా ఉందని, వేలూరులోని ఓ ఆస్పత్రిలో చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య చికిత్సకు తల్లిదండ్రుల వద్ద చిల్లిగవ్వ లేదని, ఇలాంటి పరిస్థితుల్లో ఆదుకోవాల్సిన కళాశాల యాజమాన్యం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. విద్యార్థినికి ఏమైనా జరిగితే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

**నా బిడ్డను బతికించండి**

'కాయకష్టం చేసి బిడ్డను చదివించుకున్నాం. మరో ఏడాది గడిస్తే బిడ్డ ప్రయోజకురాలు అవుతుందని ఆశపడ్డాం. ఇంతలో ఇలా జరుగుతుందని ఊహించలేకపోయాం. అధ్యాపకులు కక్ష గట్టి మా బిడ్డను పొట్టనబెట్టుకోవాలని చూశారు. ఇప్పుడు మాట్లాడలేని స్థితిలో ఉంది..' అంటూ విద్యార్థిని తల్లి దీప్తి కన్నీరుమున్నీరుగా విలపించింది. తన కుమార్తె నందినిని అధ్యాపకులు బయట తరిమేసి కొట్టడం వల్లే ఆత్మహత్యా యత్నానికి పాల్పడిందన్నారు. వారం రోజులుగా అధ్యాపకులు కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని తోటి విద్యార్థులే చెబుతున్నారని ఆరోపించారు.



**పోలీసులు, ట్రైనీ కలెక్టర్ చర్చలు**

సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు నిత్యబాబు, నెట్టికంఠయ్య, శ్రీనివాసుల్యు ధర్నా వద్దకు చేరుకుని తల్లిదండ్రులతో చర్చలు జరిపారు. అదే విధంగా ట్రైనీ కలెక్టర్ నరేంద్రపడాల్ కళాశాల వద్దకు విచ్చేసి విద్యార్థిని తల్లితో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కళాశాలలో ఘటన జరిగిన తర్వాత యాజమాన్యం అంతా తామే చూసుకుంటామని చెప్పి ప్రస్తుతం ఎలాంటి స్పందన ఇవ్వడం లేదని తెలిసిందన్నారు. ప్రిన్సిపల్‌కి కాల్ చేసి హెచ్చరించినట్టు పేర్కొన్నారు. విద్యార్థిని కుటుంబీకులకు న్యాయం చేయకపోతే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ ధర్నాలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, చిత్తూరు జిల్లా స్టూడెంట్స్ అసోసియేషన్ జేఏసీ చైర్మన్ సద్దాం, బాధితులకు మద్దతుగా హరీషారెడ్డి, మనోజ్‌రెడ్డి, దినేష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు సంజయ్, ఆసిఫ్, జగన్, ఎస్ఎఫ్ఐ నాయకులు మన్సూర్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

### భారత మహిళల జట్టు విజయం సాధించాలని..

# తిరుమలలో ప్రత్యేకపూజలు

**తిరుమల, (నినాదం) :** మహిళల వన్డే వరల్డ్ క్రికెట్ మ్యాచ్‌లో భారత మహిళా జట్టు విజయం సాధించాలని కోరుకుంటూ ఆదివారం తిరుమలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ విజయులు తిరుమల అఖిలాండం వద్ద కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. శ్రీవారి ఆశీస్సులతో మహిళల టీమిండియా మెరుగ్గా ఆడి భారత్‌కు చిరస్మరణీయ విజయ అందించాలని శ్రీవారిని కోరుకున్నట్లు తెలిపారు. కాగా ఫైనల్ మ్యాచ్‌ను ప్రేక్షకులు తిలకించేందుకు విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో ఏపీఏ ఆధ్వర్యంలో ఫ్యాన్ పార్క్‌ను సిద్ధం చేశారు. బిగ్ ఎల్ఈడీ స్క్రీన్‌ను ఏర్పాటు చేశారు. అన్ని జిల్లా స్పోర్ట్స్ మైదానంలో ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించినట్లు క్రీడాప్రాధికర సంస్థ చైర్మన్ రవి నాయుడు తెలిపారు. ఇప్పటి వరకు భారత మహిళల జట్టు రెండు సార్లు ఫైనల్‌కు వచ్చి ఓటమి పాలైన సంగతి తెలిసిందే. చివరిసారిగా 2017లో భారత ఫైనల్ మ్యాచ్‌లో ఓడిపోయింది. గత గురువారం ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో 338 భారీ లక్ష్యాన్ని ఛేదించి రికార్డు సృష్టించిన భారత్ ఫైనల్‌కు చేరుకుంది.



ఆదివారం మరికొద్ది నిమిషాల్లో దక్షిణాఫ్రికాతో జరిగే ఫైనల్ మ్యాచ్‌కు భారత్ ఆసక్తిగా ఎదురుచూస్తుంది.

## బస్సు ఎక్కుతుండగా నర్సు పర్సు కొట్టేసిన ఎంపీడీవో భార్య..

- భర్త సైతం అరెస్ట్

**పల్నాడు, (నినాదం) :** ఎంపీడీవో భార్య చోరీ ఘటన పల్నాడు జిల్లాలో కలకలం రేగింది. విజయవాడ బస్ స్టేషన్‌లో బస్సు ఎక్కే సమయంలో స్టాఫ్ నర్సును ఎంపీడీవో భార్య కొట్టేశారు. ఈ నెల 29న ఘటన జరిగింది. పోలీసులు విచారణలో సంచలన అసలు విషయాలు బయటకు వచ్చాయి. పల్నాడు జిల్లాలోని ఓ గ్రామానికి చెందిన ఎంపీడీవో గుంటూరులో నివాసం ఉంటున్నారు. విజయవాడలో చదువుతున్న కుమార్తె వద్దకు ఎంపీడీవో ఫ్యామిలీ వెళ్లింది. తిరిగి పయనంలో విజయవాడ బస్ స్టేషన్‌కు వెళ్లారు. ఆ సమయంలో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంది. గుంటూరు బస్సు రావడంతో ఎంపీడీవో ఫ్యామిలీ కూడా అందులోకి ఎక్కారు. అయితే బస్సు ఎక్కే సమయంలో క్యూలో ఉన్న నర్సు పర్సు కొట్టేశారు. అనంతరం గుంటూరు వెళ్లిపోయారు. ఈ మేరకు నర్సు ఫిర్యాదుతో విజయవాడ బస్ స్టేషన్‌లోని సీసీ టీవీఫుటేజులను పోలీసులు పరిశీలించారు. దీంతో ఎంపీడీవో భార్య చేతివాటం వెలుగులోకి వచ్చింది. నర్సు పర్సు ఎంపీడీవో



సతీమణి కొట్టేసినట్లు గుర్తించారు. సీసీపుటేజులో ఎంపీడీవో కుమార్తె యూనిఫాం ఆధారంగా కాలేజీని గుర్తించి దర్యాప్తు చేశారు. గుంటూరు ఎంపీడీవో నివాసానికి వెళ్లి విచారణ చేపట్టంతో నర్సు పర్సు వాళ్ల ఇంట్లోనే దొరికింది. చోరీని బయటకు చెప్పకుండా దాచిపెట్టినందుకు ఎంపీడీవోతో పాటు ఆయన భార్యను కూడా అరెస్ట్ చేశారు. అనంతరం రిమాండ్‌కు తరలించారు.

## కాశీబుగ్గ మృతుల కుటుంబాలకు పరిహారం అందజేత

**అమరావతి, (నినాదం) :** ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వేంకటేశ్వర ఆలయంలో జరిగిన తొక్కిలాటలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం ఆదివారం పరిహారాన్ని అందజేసింది. కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజవరపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు, అధికారులు టెక్కలి నియోజకవర్గం పరిధిలోని శివరాంపురం, రామేశ్వరం, పిట్టలిసరియా గ్రామానికి చెందిన మృతులకు రూ. 15 లక్షల చొప్పున అందజేశారు. ఘటన జరగడం దురదృష్టకరమని కేంద్ర మంత్రి అన్నారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని, కేంద్రం నుంచి మరో రూ.2 లక్షలు ఆర్థిక సహాయాన్ని త్వరలోనే అందిస్తామని వెల్లడించారు. కాశీబుగ్గ ఘటనలో గాయపడి ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న క్షతగాత్రులను ఆనం రాంనారాయణ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష పరామర్శించారు. అంతకుముందు ఘటనా స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. తొక్కిసలాటపై దర్యాప్తునకు ముగ్గురు అధికారులతో కమిటీ వేశామని వెల్లడించారు.



ఆలయాల ఉత్సవాలు జరిగే సమయంలో ముందస్తు సమాచారముంటే బందోబస్తు చర్యలు తీసుకోవచ్చని పేర్కొన్నారు.

### తిరుపతిలో ఘనంగా పిల్లల పండగ..

#### ఆకట్టుకున్న యోగాసన పోటీలు



**తిరుమల, (నినాదం) :** తిరుపతి ఎస్‌జీఎస్ ఆర్ట్స్ కళాశాలలో బాలోత్సవ ఉత్సవాలు రెండో రోజు ఘనంగా జరిగాయి. ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు తహసునీసా బేగం ఆధ్వర్యంలో యోగాసన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా తహసునీసా బేగం మాట్లాడుతూ చిన్న వయసు నుంచే పిల్లలకు ఆరోగ్యం పట్ల అవగాహన అవసరమన్నారు. అందుకే పిల్లల బాలోత్సవంలో తాము ఎల్లవేళలా పిల్లలకి యోగాసన పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పోటీల్లో ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్ల విద్యార్థులు పాల్గొనడం జరిగిందని తహసునీసా బేగం పేర్కొన్నారు.

### మైపాడు బీచ్‌లో తీవ్ర విషాదం..

#### ముగ్గురు విద్యార్థులు మృతి



**నెల్లూరు, (నినాదం) :** నెల్లూరులో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మైపాడు బీచ్‌లో ముగ్గురు విద్యార్థులు గల్లంతు అయ్యారు. ఆదివారం సెలవు దినం కావడంతో ఇందుకూరుపేట మండలం మైపాడు బీచ్‌లో ఈతకొట్టడానికి తాజిన్, హుమాయూన్, ఆదిల్ అనే ముగ్గురు ఇంటర్ విద్యార్థులు నీళ్లలోకి దిగారు. ప్రమాదవశాత్తు ముగ్గురూ గల్లంతు అయ్యారు. గమనించిన స్థానికులు గాలించి వెలికి తీయగా, అప్పటికే మృతి చెందారు. మృతులు నారాయణరెడ్డిపేటకి చెందిన వారిగా గుర్తించారు. ఘటనాస్థలికి వెంటనే చేరుకున్న మెరైన్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. అనంతరం దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనకు సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి ఉంది.



## ఉపాధిలో ముఖం చూసి
# వేటాడుతున్న సాంకేతిక వల!
### నిజాయితీ ముసుగులో నిరుపేద కూలీల హక్కులపై దాడి

ఎడిటోరియల్

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం భారతదేశంలోని పల్లె ప్రాంతాలలో నివసించే నిరుపేద కుటుంబాలకు కనీస కూలి పనిని, తద్వారా జీవన భద్రతను కల్పించే ఒక ముఖ్యమైన చట్టం. అయినప్పటికీ, ఇటీవల, కేంద్ర ప్రభుత్వం జాతీయ చరవాణి పర్యవేక్షణ వ్యవస్థ ( ఎన్ ఏం ఎంఎస్) ,ముఖ గుర్తింపు అనువర్తనం ( ఫేస్ ఆర్ డి ఆఫ్)ల ద్వారా అమలు చేస్తున్న ముఖ ఆధారిత సంఖ్యరూప (డిజిటల్) హాజరు విధానం, ప్రస్తుతం కోట్లాది మంది కూలీల కూలి హక్కును ప్రశ్నార్థకం చేస్తోంది. వ్యవస్థలో పాతుకుపోయిన అవినీతిని అరికట్టాలనే గొప్ప ఉద్దేశం ఉన్నప్పటికీ, భూమి స్థాయిలో ఈ కొత్త సాంకేతికత సృష్టిస్తున్న ఇబ్బందులు, సంక్లిష్టమైన వలలా పేద శ్రామికుల కూలిని హరించివేస్తున్నాయి. నిజాయితీ సాధన పేరుతో ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య, నిజమైన కూలీల పాలిట శాపంగా మారుతుందన్న ఆందోళనలు తీవ్రమవుతున్నాయి.

**సాంకేతిక పంజరంలో పేద శ్రామికులు...విద్యుత్తు ఖాతా ధృవీకరణ కష్టాలు**

ఈ విధానం అమలులో శ్రామికులను వేధిస్తున్న మొదటి సమస్య విద్యుత్తు ఖాతా ధృవీకరణ ( ఈ కేవైసీ). ప్రతి కూలీ తమ ఉద్యోగ పత్రాన్ని ఆధార్ సంఖ్యతో అనుసంధానం చేయించుకోవాలి. ఈ క్రమంలో, ఆధార్ పత్రంలోని పాత చిత్రంతో కూలీ యొక్క ప్రస్తుత ముఖం సరిపోలకపోవడం దేశవ్యాప్తంగా పెద్ద సమస్యగా మారింది. ముఖ్యంగా వయస్సు పైబడిన వృద్ధులు, కాలంతో పాటు ముఖంలో వచ్చిన మార్పులు, అనారోగ్యం, లేదా ముఖంపై వెంట్రుకలు పెంచుకోవడం వంటి కారణాల వల్ల అనువర్తనంలో ధృవీకరణ పొందలేకపోతున్నారు. దీని ఫలితంగా, నిజంగా పని చేయడానికి సిద్ధంగా ఉన్న వేలాది మంది పేద కూలీలు ధృవీకరణ పూర్తి కానందున, ఉపాధిని కోల్పోతున్నారు. కేవలం సాంకేతిక కారణాల వల్ల వ్యవస్థ నుంచి బయటకు నెట్టివేయబడుతున్న ఈ దుస్థితి, పథకం యొక్క సామాజిక సమానత్వం లక్ష్యానికి పూర్తిగా విరుద్ధంగా ఉంది.

**అంతర్జాల ద్రోహం.. నిత్యం హాజరు యుద్ధం**

రెండవ అతిపెద్ద సమస్య సాంకేతిక మౌలిక వసతుల కొరత. కూలి పనులు జరిగే అనేక పల్లె ప్రాంతాలు, ముఖ్యంగా అడవులు, పొలాలు, మరియు కొండ ప్రాంతాలలో చరవాణి అంతర్జాల సంధానం (నెట్‌వర్క్ కనెక్టివిటీ) చాలా బలహీనంగా లేదా పూర్తిగా లేకుండా ఉంటుంది. జాతీయ చరవాణి పర్యవేక్షణ వ్యవస్థ అనువర్తనంలో రోజుకు రెండుసార్లు ముఖ గుర్తింపు ద్వారా హాజరును ప్రాంత గుర్తింపు (జియో-ట్యాగింగ్)తో సహా అంతర్జాలంలో నమోదు చేయాల్సి ఉంటుంది. సంధానం లేని చోట, పని పరిచయకర్తలు (మేట్లు/క్షేత్ర సహాయకులు) గంటల తరబడి అంతర్జాల సంకేతం కోసం వేచి చూడాల్సిన దయనీయ పరిస్థితి ఏర్పడుతోంది.

ఈ నిరంతర అంతర్జాల సమస్యల కారణంగా, కూలీల విలువైన పని గంటలు వృథా అవుతున్నాయి. ఉదయం హాజరు నమోదైె, మధ్యాహ్నం సాంకేతిక లోపం లేదా అంతర్జాల సంకేతం దొరకకపోవడం వల్ల హాజరు నమోదు కాకపోతే, ఆ రోజు కూలీకి సగం కూలి మాత్రమే చెల్లించబడుతోంది. అనువర్తనాలు నిలిచిపోవడం మరియు ముఖ గుర్తింపు సరిగా పనిచేయకపోవడం వంటి లోపాలు నిత్యకృత్యమయ్యాయి. దీనివల్ల నిజమైన కూలీల హాజరు కూడా సక్రమంగా నమోదు కాక, వారి కూలి హక్కు ప్రమాదంలో పడుతోంది. పని పరిచయకర్తలు సాంకేతిక అంశాలపై పూర్తి పట్టు లేక, కూలీల నిరసనలు, అధికారుల ఒత్తిడి కారణంగా నిత్యం వేధింపులు ఎదుర్కొంటున్నారు.

**సాంకేతికతకు దాస్యం.. మానవీయ స్పర్శకు తిలోదకాలు**

సాంకేతికతను మానవ జీవితాలను సులభతరం చేసే సాధనంగా చూడకుండా, దాన్ని ఒక కఠినమైన నియమంగా అమలు చేయడం ద్వారా మానవీయ విలువలకు తిలోదకాలిచ్చినట్లు అవుతుంది. సంఖ్యరూప హాజరు విధానంలో సాంకేతిక సమస్యలు లేదా సంధాన లోపాల కారణంగా హాజరు నమోదు చేయలేకపోయినా, కూలీలు శారీరక శ్రమ చేసినప్పటికీ, దాన్ని వ్యవస్థ గుర్తించదు. 'రికార్డులలో లేకపోతే, మీరు పని చేయనట్లే' అన్న పరోక్ష సందేశం ఇక్కడి నిరుపేద శ్రామికులకు వెళుతోంది. ఈ విధానం పని పరిచయకులను, కూలీలను కూడా సాంకేతికతకు దాస్యులను చేస్తోంది. హాజరు ప్రక్రియలో ఆలస్యం జరిగినా, లేదా ముఖం సరిపోలకపోయినా, అనువర్తనంలో మానవీయంగా నమోదు చేసే ప్రత్యామ్నాయ అవకాశం లేకపోవడం వలన, నిరంతరం శ్రమించే వర్గం తమ వేతన భద్రత కోసం సాంకేతిక యంత్రం దయపై ఆధారపడాల్సిన దుస్థితి ఏర్పడింది.

ఉపాధి హామీ పథకంలో సంఖ్యరూప హాజరు అనేది అవినీతిని నిర్మూలించి, ప్రభుత్వ నిధులను రక్షించడంలో తిరుగులేని సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. ఇది పథకం యొక్క నిజాయితీకి ఒక బలమైన పునాది. అయితే, ఈ సాంకేతికతను అమలు చేసేటప్పుడు, సాంకేతిక మినహాయింపు కారణంగా ఏ ఒక్క పేద కూలీ కూడా నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వం మానవతా దృక్పథాన్ని ప్రదర్శించాల్సిన ఆవశ్యకత ఉంది. అంతర్జాలం లేని ప్రాంతాలలో చరవాణిలో నిల్వ చేసి, తర్వాత పంపే (సాంకేతిక పత్రం నిల్వ) సామర్థ్యాన్ని పెంచడం, సాంకేతిక లోపాలు తలెత్తినప్పుడు మానవీయ హాజరుకు ప్రత్యామ్నాయ పద్ధతులను సులభతరం చేయడం, విద్యుత్తు ఖాతా ధృవీకరణ ప్రక్రియను వృద్ధ శ్రామికులకు అనుగుణంగా సరళీకృతం చేయడం వంటి చర్యలు తక్షణావసరం. లేదంటే, ముఖం చూసి వేటాడుతున్న ఈ సాంకేతిక వల, ఉపాధి భద్రతకు బదులు కూలి కోతకు దారితీసే ప్రమాదం ఉంది.



వెంక గారి
భూమయ్య
సీనియర్ జర్నలిస్ట్
విశ్లేషణ
9848559863

# జర్నలిస్టులకు ఆదర్శం జి ఎస్ వరదాచారి

### నవంబర్ 3... వరదాచారి వర్ధంతి

వయోధిక పాత్రికేయులు, వయోధిక పాత్రికేయ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు, జి. ఎస్. (గోవర్ధన సుందర) వరదాచారి నిబద్ధత కలిగిన జర్నలిస్టు, ఎందరో గ్రామీణ జర్నలిస్టులకు మార్గ నిర్దేశనం చేశారు. చాలా మంది జర్నలిస్టులకు దిక్కూ, దిక్సూచి. వర్కింగ్ జర్నలిస్ట్ అసోసి యేషన్, హౌసింగ్ సొసైటీ , ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ తో పాటు తెలుగు యూని వర్సిటీలో కూడా తన సేవలను అందించారు. జి.ఎస్. వరదాచారి సీనియర్ తెలుగు భాషా సినీ విమర్శకుడు, పాత్రికే యులు. 1988లో పదవీ విరమణ చేసే వరకు ఆంధ్రభూమి పత్రికకు సహ సంపాదకుడిగా ఉన్నారు. వరదాచారి 1932, అక్టోబరు 24న నిజామాబాదు జిల్లాలోని ఆర్మూరులో జన్మించారు. నిజాం పాలనలో బాల్యమంతా గడిసిన వరదాచారి, ఉస్మానియా విశ్వ విద్యాలయంలో డిగ్రీ, పి.జి. డిప్లమా ఇన్ జర్నలిజం చదివారు. తరువాత కొంతకాలం 'ది హిందూ' పత్రికలో ఇంటర్న్‌షిప్ చేశారు.

'కృష్ణా పత్రిక'ను తొలిసారిగా చదివిన వరదాచారి ఆ పత్రికకు పాఠకులుగా మారి, 1948లో ఆంధ్ర జనత పత్రికతో తన జర్నలిజం వృత్తిని ప్రారంభించారు. జర్నలిజం డిగ్రీతో ప్రవేశించిన అతికొద్ది మంది జర్నలిస్టులలో వరదాచారి ఒకరు. నాన్ ముల్కీ సంఘటనలు, ఆంధ్రప్రదేశ్ అవతరణ తరువాత జరిగిన చరిత్రకు ప్రత్యక్ష సాక్షిగా ఉన్న వరదాచారి రాసిన సంపాదక లేఖగా పంపిన 'స్వతంత్ర' అనే రచనను పత్రిక వ్యాసం రూపంలో ప్రచురించింది. అదే ఆయన తొలివ్యాసం. ఆంధ్రభూమి, ఈనాడు పత్రికల్లో జర్నలిస్టుగా పని చేశారు. తెలుగు భాషోద్యమ సమాఖ్య ఉపాధ్యక్షుడిగా ప్రభుత్వంలో తెలుగు భాష వినియోగం కోసం పోరాడారు. తెలుగు విశ్వ విద్యాలయంలో జర్నలిజం విద్యార్థులకు పాఠాలు బోధించారు. పాత్రికేయ రంగంలో తెలుగు విశ్వ విద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు.



పత్రకార్ శిరోమణి బిరుదు (మొట్ట మొదటి హిందీ పత్రిక ఉదంత మార్తాండ్ 150వ వార్షికోత్సవం సందర్భంగా 1976, నవంబరు 26న కోల్‌కతాలో జరిగిన సర్వ భాష పత్రకార్ సమ్మేళనంలో), దాసరి గోల్డ్ మెడల్ ఉత్తమ ఫిల్మ్ జర్నలిస్ట్, (1986), పత్రీకా రచనాచార్య బిరుదు (అక్టోబర్ 24, 1992న షష్టిపూర్తి కార్యక్రమంలో కిన్నెర సంస్థ), తెలుగు విశ్వవిద్యాలయం జర్నలిజంలో ప్రతిభా పురస్కారం (1999), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి ఉత్తమ జర్నలిస్ట్‌గా విఆర్ నార్ల జీవన సాఫల్య పురస్కారం - 2005, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి ఉగాది పురస్కారం (2006), తెలుగు విశ్వ విద్యాలయం గౌరవ పురస్కారం (26 ఫిబ్రవరి 2007) అందుకున్నారు.

రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

# తెలంగాణ ఇమేజ్‌ను దెబ్బతీస్తున్న ఘన వ్యర్థాల కాలుష్యం

తెలంగాణ పట్టణీకరణలో మరియు సమాచార సాంకేతికత రంగంలో వేగంగా దూసుకుపోతుంది. తద్వారా రాష్ట్ర స్థూల దేశ ఉత్పత్తి తలసరి ఆదాయం గననీయంగా పెరుగుతుంది. మున్సిపల్ ఘన వ్యర్థాలు (ఎమ్మెస్ డబ్ల్యూ) పెరుగుదల అనునది అర్బనైజేషన్ను సూచిస్తుంది. ఈ పెరుగుదల మున్సిపల్ సాలిడ్ వేస్ట్ అర్బనైజేషన్ కంటే వేగంగా పెరుగుతుందని గణాంకాలు చూపిస్తున్నాయి. రాష్ట్రంలో 2016బి 2017లో ఘన వ్యర్థాల రేటు 89.9% కాగా ప్రభుత్వం నిరంతర కృషితో 2020బి 2021 నాటికి ఘన వ్యర్థాల సేకరణ రేటు 100% చేరుకుంది .2016బి 2017 లో ఉత్పత్తి అయిన మొత్తం వ్యర్థాలలో శుద్ధి చేసిన వ్యర్థాల శాతం 61.4% కాగా 2020బి 2021 లో 75.56% పెరిగింది. మున్సిపల్ ఘనవర్థ్యాల యొక్క ఎం ఎస్ డబ్ల్యూ నిర్వహణ వరదలు వాయు కాలుష్యం నీటి కాలుష్యం మరియు శ్వాసకోస వ్యాధులు డయేరియా డెంగ్యూ జ్వరం వంటి అనేక ప్రజా ఆరోగ్య ప్రభావాలపై తీవ్రమైన ప్రభావాన్ని సూచిస్తున్నాయి.

ఘన వ్యర్థాలనుగా: తెలంగాణలోని పట్టణ స్థానిక సంస్థల ద్వారా ఉత్పత్తి అవుతున్న మొత్తం వ్యర్థాలు పరిణామం 2008లో రోజురోజుకి 545 మిలియన్ టన్నుల నుండి 2016లో సగటు కాంపౌండ్ సంవత్సర వృద్ధిరేటు రెండు, ఏడు శాతంతో రోజుకి 6,770 మిల్లీ టన్నులకు పెరిగింది. అయితే ప్రాసెస్ చేయబడిన వ్యర్థాల పరిణామం 2014లో రోజుకి 248 మీటర్ నుండి 2016లో 13 శాతానికి కాంపౌండింగ్ సంవత్సర వృద్ధిరేటు 3,177 మిల్లీ టన్నులకు పెరిగింది. ప్రస్తుతం తెలంగాణలో 1.24 కోట్ల పట్టణ జనాభా రోజుకు 500 గ్రాముల తలసరి ఉత్పత్తి రేటుతో రోజుకు 6770 మిలియన్ టన్నుల ఘన వ్యర్థాలను ఉత్పత్తి చేస్తుంది. అయితే సేకరించిన వ్యర్థాలలో ఎక్కువ భాగం వేరు చేయబడటం లేదు. ఇటీవల ఇది 100% కుటుంబాల నుంచి చెత్త సేకరించినప్పటికీ రాష్ట్రంలో 22% కుటుంబాలు మాత్రమే వ్యర్థాలను వేరు చేయడం జరుగుతుంది. దీన్ని విజయవంతం చేయడానికి వ్యర్థాల నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలి. మొత్తం ఘన వ్యర్థ పదార్థాలలో గ్రేటర్ హైదరాబాద్ మహానగర పాలక సంస్థ సుమారుగా 100% వ్యర్థాలు సేకరించగా అందులో 76% ఘన వ్యర్థాలు ప్రాసెస్ చేయబడినవి. మిగతా పట్టణ స్థానిక సంస్థలు 41 శాతం ఘన వ్యర్థాలు సేకరించగా కేవలం ఐదు శాతం మాత్రమే ప్రాసెస్ చేయబడినవిగా ఉంటున్నాయి. ఇది చాలా ఆందోళన కలిగించే విషయం. వివిధ పట్టణ స్థానిక సంస్థల ద్వారా దాదాపు రోజుకు 2770 మిలియన్ టన్నుల ఘన వ్యర్థాలు ఏ ప్రక్రియ లేకుండా పారవేయబడుతున్నాయి. ఇవి వాయు కాలుష్యాన్ని సృష్టించడమే కాక మానవ ఆరోగ్యం పర్యావరణం వృక్ష జంతుజాలంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తున్నాయి. సాధారణంగా పట్టణ స్థానిక సంస్థల వ్యర్థాలను డంప్ సైట్లో వేస్తున్నారు. రికార్డు లేని అధికార ప్రదేశంలో పారవేసేందుకు భూమి అందుబాటులో ఉంది ఈ మధ్యన తెలిసిన రికార్డుల ప్రకారం 2016బి 2017 లో 72 ప్రాంతాలను పట్టణ స్థానిక సంస్థలతో జిహెచ్ఎంసి లోని 48 ప్రాంతాలను 65% మాత్రమే చెత్త పడవేసే (డంపు సైట్) ప్రాంతాలుగా నిర్దేశించారు. మిగిలిన 25 స్థానిక (35 పర్సెంట్) సంస్థలు ఇప్పటికీ వ్యర్థపదార్థాలను విచక్షణారహితంగా డంపింగ్ చేస్తున్నాయి.

పవర్ ప్లాంట్స్: తెలంగాణలో చెత్త నుండి శక్తిని(విద్యుత్) తయారు చేసే ప్లాంట్లు ఐదు వరకు ఉన్నాయి. ఘన వ్యర్థాలను ఉపయోగించి విద్యుత్తును ఉత్పత్తి చేయడం నాలుగు ప్లాంట్లు ఒక్కొక్కటి 35.6 మెగావాట్ల సామర్థ్యంతో ఉన్నాయి. హైదరాబాద్ నగరంలోని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రోజుకు 6375 టన్నుల సామర్థ్యంతో ఇంటిగ్రేటెడ్ మున్సిపల్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాజెక్టు ఏర్పాటు చేయబడింది. ఈ ప్రదేశంలో ఘన వ్యర్థాలను ఉపయోగించి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ ను జిహెచ్ఎంసి స్థాపించింది.



వ్యర్థాలకు నిలయం జవహర్ నగర్ డంపింగ్ యార్డ్: ప్రస్తుతం వ్యర్థాలకు నిలయంగా జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ పరిసరాలు జవహర్ నగర్ ప్రాంతం నిలయంగా మారింది. ప్రమాదకర వ్యర్థాలు అంటే భౌతిక రసాయనిక విషపూరితమైన మండే పేలుడు లక్షణాలు గల ఏదైనా వ్యర్థాలు ఇది ఇతర వ్యర్థాలతో కలిసినప్పుడు ఆరోగ్యానికి పర్యావరణానికి ప్రమాదం కలిగించే అవకాశం ఉంది. పారిశ్రామిక వ్యర్థాలను అజాగ్రత్తగా నిర్వహించడం వల్ల మానవ ఆరోగ్యానికి పర్యావరణానికి ముఖ్యంగా డంపింగ్ యార్డ్ పరిసర ప్రాంత ప్రజలకు తీవ్రమైన అనారోగ్యాన్ని సృష్టిస్తాయి. పర్యావరణ పరిరక్షణకు ప్రమాదకర వ్యర్థాలను నియంత్రించడం చాలా అవసరం. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రమాదకర వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించడానికి సరైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కోర్టు తీర్పులు: సుప్రీంకోర్టు నోటిఫికేషన్ ప్రమాదకర వ్యర్థాల నియమాలు 1989 పర్యావరణ రక్షణ చట్టం 1986 కింద చేసిన సవరణలు పరిశ్రమల నుంచి ఉత్పన్నమయ్యే అన్ని రకాల ప్రమాదకర వ్యర్థాలను సేకరించి నిల్వచేసి శుద్ధిచేసి అభివృద్ధి చేసిన శాస్త్రీయ విధానాల ద్వారా మాత్రమే పారవేయాలని పేర్కొంటున్నాయి. ఈ ప్రమాదకరమైన ప్రధాన ఘన రసాయనిక పెట్రో కెమికల్ ఫార్మాటికల్ పెయింటింగ్ రంగులు పురుగు మందులు కాగితం వస్త్రాలు శర్మ శుద్ధి అనేక పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థాలలో వీటిలో ఘన సెమీ గణ వ్యర్థాలు ఉన్నాయి. ఈ ప్రమాదకర వ్యర్థాలను విచక్షణారహితంగా నిర్వహించడం అనధికారకంగా డంపింగ్ చేయడం వల్ల ఇప్పటికే పర్యావరణానికి తీవ్రమైన నష్టం జరిగింది. దీనికి ముఖ్య ఉదాహరణ జవహర్ నగర్ డంపింగ్ యార్డ్. భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రం ఒకటి రాష్ట్ర స్థూల దేశీయ ఉత్పత్తిలో 30% పరిశ్రమ ద్వారా అందించబడుతుంది. బల్క్ డ్రగ్స్ ఫార్మాటికల్స్ ఆగ్రో ప్రాసెసింగ్ సిమెంట్ మినరల్ ఆధారిత పరిశ్రమలు ఇంజనీరింగ్ టెక్స్టైల్స్ లేబర్ అఫైర్స్ ఆటోమొబైల్ ఆటో కాంపోనెంట్స్ పరిశ్రమ సుగంధ ద్రవ్యాలు, పౌల్ట్రీ పెంపకం ప్రధాన తయారీ పరిశ్రమల మరియు బయోటెక్నాలజీ రక్షణ పరికరాలు వంటి వాటికి తెలంగాణ రాష్ట్రం విలయంగా మారింది. ప్రస్తుతం తెలంగాణలో 10,279 పరిశ్రమలు ఉండగా వీటిలో 2536 పరిశ్రమలు ప్రమాదకర వ్యర్థాలను ఉత్పత్తి చేసే నిలయాలుగా ఉన్నాయి.

వ్యర్థాల నిర్వహణకు తీసుకోవలసిన పద్ధతులు: రీసైక్లింగ్, ల్యాండ్ ఫిల్, కంపోస్టింగ్ అనగా సేంద్రియ వ్యర్థాలను ఎరువుగా మార్చడం ఈ పద్ధతి నేల సారాన్ని పెంచుతుంది. ఫలితంగా మొక్కల పెరుగుదలకు సహాయపడుతుంది అంతేకాకుండా పర్యావరణానికి ప్రయోజనం చేకూర్చే వ్యర్థాల నిర్వహణ యొక్క ఉపయోగకరమైన పద్ధతి ఈ కంపోస్టింగ్.

రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ చర్యలు: కేంద్ర ప్రభుత్వము మరియు రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనీనగరాలు పట్టణాలలో వీధులు రోడ్లు మౌలిక సదుపాయాలను శుభ్రపరచడం లక్ష్యంగా పెట్టుకుంది . ఎమ్మెస్ డబ్ల్యూ రూల్స్ 2016 శాస్త్రీయంగా ఎమ్మెస్ డబ్ల్యూ సేకరణ రవాణా ప్రాసెసింగ్ మరియు పారవేయడం వ్యవస్థను అభివృద్ధి చేయడం రాష్ట్ర ప్రభుత్వ మద్దతుతో పట్టణ స్థానిక సంస్థల విధి. 95% ఎమ్మెస్ డబ్ల్యూ శాస్త్రీయంగా సేకరించబడుతుండగా ఎమ్మెస్ డబ్ల్యూ లో 76% మాత్రమే ప్రాసెస్ చేయబడింది. తెలంగాణలో 476 ఎకరాల్లో ఇప్పటికి 38 శాస్త్రీయ డంపింగ్ సైట్లు ఉన్నాయి.

హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ మున్సిపల్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాజెక్ట్:ఎమ్మెస్ డబ్ల్యూ రూల్స్ 2016 లక్ష్యాలకు అనుగుణంగా జిహెచ్ఎంసి ఇంటిగ్రేటెడ్ మున్సిపల్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాజెక్టును పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్ ప్రతిపాదకన అభివృద్ధి చేసింది. జిహెచ్ఎంసి ఫిబ్రవరి 21 2009 హైదరాబాదులోని రాంకీ ఇంజనీర్స్ లిమిటెడ్ తో ఒప్పందం కుదుర్చుకుంది. ప్రస్తుతం ఉన్న బదిలీ స్టేషన్ల రూపకల్పన అభివృద్ధి ఫైనాన్స్ నిర్మాణం ప్రాసెసింగ్ సౌకర్యాలను నిర్వహించడం మరియు రాయతీదారు వ్యర్థాల యొక్క ద్వితీయ సేకరణ మరియు బదిలీ స్టేషన్ల వరకు మరియు అక్కడి నుండి శుద్ధి పారవేసే ప్రదేశాలకు రాష్ట్రంలో అమలులో ఉన్న కరీంనగర్ వద్ద వేస్టు ఎనర్జీ ప్రాజెక్టు రవాణా చేయడానికి కూడా వీలు కల్పించింది.

స్వచ్ఛభారత్ అభియాన్: భారతదేశంలోని నగరాలు పట్టణాలలో వీధులు రోడ్డు మౌలిక సదుపాయాలను శుభ్రపరచడమే లక్ష్యంగా పెట్టుకుంది. నిర్మల్ భారత్ అభియాన్ బోధపడే అంశం. ఈ విధంగా పర్యావరణానికి తీవ్రమైన హానిని కలిగించే ఘన వ్యర్థాలు వాటి నిర్వహణ పద్ధతులు మొదలైనవి ప్రభుత్వ పథకాల వల్ల పూర్తిగా కాలుష్య బారి నుండి ఈ కాలుష్య భూతం నుండి మనం తప్పించుకోవచ్చు. దీనికి ప్రజలకు ప్రకృతి పట్ల అవగాహన పారిశుద్ధ్యం పట్ల అవగాహన పరిసరాల పట్ల అవగాహన పెంపొందించుకొని క్లీన్ అండ్ గ్రీన్ దిశగా పయనిద్దామని ఆశిద్దాం.



పందిరి శ్రీనివాసులు
ఎంఏ (జాగ్రఫీ)
బీఈడీ ఎంసీజే (జర్నలిజం)
పిజిడిసిజే (జర్నలిజం)
ఉస్మానియా యూనివర్సిటీ

# అమూల్య భారత రత్నం అమర్త్య సేన్

### నవంబర్ 3.. అమర్త్య సేన్ జన్మదినం

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

భారత దేశం గర్వించదగిన శాస్త్ర వేత్తలలో ప్రముఖులు అమర్త్యసేన్. ఆయన భారతీయ తత్త్వ శాస్త్రవేత్త, ఆర్థిక శాస్త్రంలో నోబెల్ బహుమతి స్వీకరించిన తొలి భారతదేశపు ఆర్థిక శాస్త్రవేత్త. 1998లో కరువు, మానవ అభివృద్ధి సిద్ధాంతము, సంక్షేమ ఆర్థిక శాస్త్రము, పేదరికమునకు కారణములు, పొలిటికల్ లిబరలిజం లలో చేసిన విశేష కృషికి 1999 లో నోబెల్ బహుమతి లభించింది. 1933 నవంబర్ 3న బెంగాల్‌లోని శాంతినికేతన్ లో జన్మించిన అమర్త్య సేన్ 1941లో ఉన్నత పాఠశాల విద్య ఢాకాలో పూర్తి చేసుకొన్నారు. 1947లో దేశ విభజన తర్వాత భారత దేశానికి తిరిగివచ్చి విశ్వభారతి, ప్రెసిడెన్సీ కళాశాలలలో అభ్యసించారు. కేంబ్రిడ్జిలోని ట్రినిటి కళాశాలలో 1956 గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్నారు. 1959లో పి.హెచ్.డి పట్టా పుచ్చుకున్నారు. సేన్ మాతామహుడు క్షితిమోహన్ సేన్ మధ్య యుగ చరిత్రలో పండితుడు. ఆయన రవీంద్రనాథ్ టాగూర్ కు సన్నిహితుడు. సేన్ తల్లి అమితా సేన్, తండ్రి అశుతోష్ సేన్. తండ్రి ఢాకా విశ్వ విద్యాలయంలో రసాయన శాస్త్రము బోధించేవారు.

1971 లో ఆయన లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో ఎకనామిక్స్ ప్రొఫెసర్‌గా చేరారు. అక్కడ 1977 వరకు బోధించాడు. 1977 నుండి 1988 వరకు, ఆక్స్ఫర్డ్ విశ్వ విద్యాలయంలో బోధించారు. అక్కడ మొదట ఎకనామిక్స్ ప్రొఫెసర్, నఫిల్డ్ కాలేజీ ఫెలో , తరువాత పొలిటికల్ ఎకానమీ ప్రొఫెసర్, ఫెలో ఆల్ సోల్స్ కళాశాల, ఆక్స్ఫర్డ్ 1980 నుండి 1987 లో, సేన్ థామస్ డబ్ల్యూ. లామోంట్ యూనివర్సిటీ ఎకనామిక్స్ ప్రొఫెసర్‌గా హార్వర్డ్‌లో చేరారు. 1998 లో కేంబ్రిడ్జ్‌ని మాస్టర్ ఆఫ్ ట్రినిటీ కాలేజీగా నియమించబడ్డారు. ఆక్స్బ్రిడ్జ్ కళాశాల యొక్క మొదటి ఆసియా వాసిగా అధిపతి అయ్యారు . జనవరి 2004 లో, సేన్ హార్వర్డ్‌కు తిరిగి వచ్చారు.సంక్షేమ ఆర్థిక శాస్త్రం, సామాజిక ఎంపిక సిద్ధాంతం , ఆర్థిక మరియు సామాజిక న్యాయం, కరువు యొక్క ఆర్థిక సిద్ధాంతాలు , నిర్ణయ సిద్ధాంతం, అభివృద్ధి ఆర్థిక శాస్త్రం, ప్రజారోగ్యం మరియు దేశాల శ్రేయస్సు యొక్క చర్యలకు సేన్ కృషి చేశారు. సంక్షేమం వైపు, పేదరికం, నిరుద్యోగం వైపు అమర్త్య సేన్ కృషి అమోఘమైనది. సంక్షేమ అర్థశాస్త్రం వైపు దృష్టి సారించి ప్రజలకు కనీస అవసరాలు ఎలాగో ప్రజాస్వామిక హక్కులు కూడా అంతే ముఖ్యమని ఉద్ఘాటించాడు. ప్రపంచంలోని అన్ని దేశాలు తమతమ రక్షణ బడ్జెట్ ను తగ్గించాలని హితవు పలికారు. పేదరిక స్థాయిని నిర్ధారించడానికి అమర్త్య సేన్ సోషల్ ఛాయిస్ అనే నూతన సూత్రీకరణను ప్రవేశపెట్టారు. పేదరికానికి, కరువుకు ప్రధాన కారణం ఆహార ధాన్యాల కొరత కాదని, ఉపాధి లేక పోవడంతో ప్రజల వద్ద కొనుగోలు శక్తి లేక పోవడమే ప్రధాన కారణమని తమ అధ్యయనాల ద్వారా నిరూపించారు. ప్రాథమిక విద్య, ఆరోగ్యం ఏ దేశ అభివృద్ధిలో నైనా కీలక పాత్ర వహిస్తాయని ఉద్ఘాటించారు. నీతిశాస్త్రం, తత్వశాస్త్రాల వెలుగులో అభివృద్ధి అర్థశాస్త్రానికి కొత్త రూపం చేర్చారు. 1943లో బెంగాల్ లో కరువు సంభవించి నప్పుడు అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం నియమించిన ఎంక్వైరీ కమిషన్... సకాలంలో వర్షాలు లేక పోవడం, బర్మా నుండి ధాన్యం దిగుబటి కాకపోవడం వంటి కారణాలను చూపించగా, అమర్త్యసేన్ దానికి పూర్తిగా విరుద్ధమైన కారణాలను అర్థశాస్త్ర పరంగా విశ్లేషించారు. కరువు అనేది ఆహారం లేకపోవడం వల్లనే కాదు, ఆహారాన్ని పంపిణీ చేసే యంత్రాంగాల్లో నిర్మించిన అసమానతల నుండి అని వాదించారు. ఆహార ధరలను పెంచిన పట్టణ ఆర్థిక వృద్ధి కారణంగా బెంగాల్ కరువు ఏర్పడిందని, తద్వారా వేతనాలు అందనపుడు లక్షలాది మంది గ్రామీణ కార్మికులు ఆకలితో చనిపోతారని సేన్ వాదించారు.సంక్షేమ అర్థశాస్త్రానికి కొత్త రూపం ఇచ్చారు. కరువు కారణాలపై ఆయన చేసిన ముఖ్యమైన పనితో



పాటు, ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం ప్రచురించిన " మానవ అభివృద్ధి నివేదిక " ను రూపొందించడంలో అభివృద్ధి ఆర్థిక శాస్త్రంలో సేన్ చేసిన కృషి గణనీయమైన ప్రభావాన్ని చూపింది. పౌరులు ఓటు వేసే సామర్థ్యాన్ని కలిగి ఉండాలంటే, వారు మొదట "విధులు" కలిగి ఉండాలని, ఈ "విధులు" విద్య లభ్యత వంటి చాలా విస్తృతమైనవని, ఎన్నికలకు రవాణా వంటి ప్రత్యేకమైనవి ఉండాలని, అలాంటి అడ్డంకులు తొలగించబడినప్పుడు మాత్రమే పౌరుడు స్వేచ్ఛా వాతావరణంలో మనగలరని వివరించారు. జిడిపి లేదా తలసరి ఆదాయం వంటి కొలమానాలపై దృష్టి పెట్టడం కంటే, వ్యక్తులు అనుభవించే నిజమైన స్వేచ్ఛను అభివృద్ధి చేసే ప్రయత్నంగా అభివృద్ధిని చూడాలని సేన్ వాదించారు. రాజకీయ స్వేచ్ఛలు, ఆర్థిక సౌకర్యాలు, సామాజిక అవకాశాలు, పారదర్శకత హామీలు మరియు రక్షణ భద్రత అనే ఐదు నిర్దిష్ట రకాల స్వేచ్ఛలను సేన్ వివరించారు.

రాజకీయ స్వేచ్ఛలు ప్రభుత్వంలో స్వరం కలిగి ఉండటానికి, అధికారులను పరిశీలించగల సామర్థ్యాన్ని సూచిస్తాయి. ఆర్థిక సౌకర్యాలు మార్కెట్‌లోని వనరులు మరియు మార్కెట్ విధానం రెండింటికీ సంబంధించినవి. దేశంలో ఆదాయం మరియు సంపదపై ఏదైనా దృష్టి పెడితే ప్రజలకు ఆర్థిక సౌకర్యాలు పెరుగుతాయి. సామాజిక అవకాశాలు ప్రజలకు ఆరోగ్య సంరక్షణ లేదా విద్య వంటి ప్రయోజనాలను అందించే సంస్థలతో వ్యవహరిస్తాయి, వ్యక్తులు మంచి జీవితాలను గడపడానికి వీలు కల్పిస్తాయి. పారదర్శకత హామీలు వ్యక్తులు కొంతవరకు నమ్మకంతో మరియు పరస్పర పరిజ్ఞానం గురించి సంభాషించడానికి అనుమతిస్తాయి. రక్షణ భద్రత అనేది సామాజిక భద్రత వలల వ్యవస్థ, ఇది పేదరికంతో బాధపడుతున్న సమూహాన్ని భయంకరమైన దు:ఖానికి గురిచేస్తుంది. అని నిర్దిష్ట స్వేచ్ఛలను సేన్ వివరించారు. పేదవారికి ఆర్థిక పరిస్థితులను మెరుగు పర్చడానికి ఉపయోగ కరమైన సమాచారాన్ని అందించే పేదరికాన్ని కొలిచే పద్ధతులను సేన్ రూపొందించారు.

ప్రేమ పునాదిగా పంచబడే న్యాయం ఒడంబడిక ద్వారా పంచబడే న్యాయం కంటే విలువైనదని, అశోకుడు బుద్ధిస్టు సూత్రాలపై ఏర్పరచిన రాజ్యంలో 'ప్రజాసంక్షేమం బలంగా అంతర్లీనమై ఉంటుందని,

అక్బర్ సెక్యులర్ న్యాయ పునాదులు వేసిన చక్రవర్తి అని, సర్వమత సమానత్వ సూత్రీకరణను రూపొందించిన తాత్వికుడని, ఇటలీలో 1600 సంవత్సరంలో బ్రూనోను మత విశ్వాసాలను ధిక్కరిస్తూ హేతుబద్ధ ఆలోచనలను ప్రకటించి నందుకు సజీవంగా కాల్చి చంపుతున్న కాలంలోనే... అక్బరు అద్భుత లౌకిక జాతీయ వాదానికి పునాదులు వేసాడని, భగవద్గీత లోని కృష్ణుని యుద్ధ నీతి పాజిటివ్ న్యాయ సిద్ధాంతం కాగా. గాంధీ అహింసలోనే హింసావాదం దాగి ఉందని అమర్త్య సేన్ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

1998లో అత్యున్నతమైన నోబెల్ బహుమతి స్వీకరించారు.

1999లో భారత ప్రభుత్వపు భారత రత్న అవార్డుకు ఎంపికైనారు. 2000లో లియోంటీఫ్ ప్రైజ్, 2000లో అమెరికా దేశపు ఐసెన్ హోవర్ మెడల్ పొందారు.అమూల్య భారత రత్నం అమర్త్య సేన్

# ఖండాంతర ఖ్యాతిని ఆర్జించిన ఏల్చూరి

## నేడు ఏల్చూరి విజయరాఘవ రావు జయంతి సందర్భంగా..

ఏల్చూరి విజయరాఘవ రావు (నవంబర్ 3, 1925 – నవంబర్ 30, 2011) ఖండాంతర ప్రఖ్యాత భారతీయ సంగీత కారుడు, వేణుగాన విద్వాంసుడు, సంగీత దర్శకుడు, సంగీత బాణీలు సమకూర్పులో నిష్ణాతుడు, నర్తకుడు, బహుభాషా కోవిదుడు, ప్రయోక్త, సంగీత నాటక అకాడమి అవార్డు గ్రహీత, "పద్మశ్రీ" విజేతయైన అత్యంత ప్రతిభా వంతుడు. "రఘుపతి రాఘవ రాజారాం" పాట స్వరకర్త. మహాత్మా గాంధీనే తన రామధున్ కార్యక్రమం ద్వారా మెప్పించాడు. సర్దార్ పటేల్ కు స్వస్థత చేకూర్పు కోసం, కొంత కాలం సంగీతం వినిపించాడు. ఖండాంతర ఖ్యాతి నార్జించాడు. ప్రపంచంలో మూడు ఖండాలలో ఒకసారి కాదు, ఎన్నోసార్లు ఆయన సంగీత కచేరీలు నిర్వహించాడు. ఆయన వేణునాద రికార్డులు ఇంగ్లండు, పారిస్‌లోనూ లభిస్తాయి. ప్రాచుర్యం పొందాయి. బహు భాషావేత్త గా, వాద్య కారునిగా, నర్తకునిగా, స్వరకర్తగా, రచయితగా, ప్రాసంగికునిగా, ఆయన చేసిన కృషి అనన్య సామాన్యం.

విజయ రాఘవరావు ఏల్చూరి రామయ్య, సుబ్బాయమ్మ దంపతుల ద్వితీయ సంతానంగా 1925, నవంబర్ 3 న జన్మించాడు. ఆయన పసి బిడ్డగా ఉండగానె తండ్రి మృతి చెందారు. అయన సోదరుడు నయాగరా కవుల్లో ఒకరైన శ్రీ ఏల్చూరి సుబ్రహ్మణ్యం. తండ్రి నుంచి ఆయనకు సంగీతా భిమానం సంక్రమించింది. ఆయన తెలుగు, ఇంగ్లీష్, హిందీ లతో బాటుగా బెంగాలీ వంటి ఇతర భాషలు కూడా క్షుణ్ణంగా అధ్య యనం చేశాడు. విజయ రాఘవ రావు తన కళాజీవితాన్ని భరత నాట్యంతో మొదలు పెట్టినప్పటికీ, ఆయన వేణువునే కాక, వాద్య బృంద నిర్వహణనూ, మెళుకు వలనూ, స్వరరచననూ, సంగీత ప్రసంగాలనూ అద్భుతంగా నిర్వహించాడు. తెలుగులో కవితలు అకాడమే కాదు, ఇంగ్లీషులో రచనలూ చేశాడు.

నరసరావుపేటలో చెరువు కట్ట మీద యాదవుల పిల్లలతో కూడి వారి వద్దనే వేణువు వాయించడం నేర్చుకున్న విజయ రాఘవరావుకు ప్రాథమికంగా గురువు ఎవరూ లేరు. మద్రాసు వెళ్ళి కళా క్షేత్రంలో సంగీతం, రుక్మిణీదేవి అరండేల్ వద్ద భరత నాట్యం అభ్యసించాడు. అక్కడికి వచ్చిన ప్రఖ్యాత నర్తకులు ఉదయ శంకర్ దృష్టిని ఆకర్షించి




వారి నృత్య బృందంలో సభ్యునిగా చేరి, దేశ విదేశాలు తిరిగాడు. ఆ ప్రదర్శనలు ఇస్తున్నప్పుడే ఒకసారి రష్యాలో నాట్య ప్రదర్శన అనంతరం వేణు గానంతో అక్కడి శ్రోతల్ని అబ్బుర పరిచాగా, ఆ సందర్భంలోనే ఉదయ శంకర్ సోదరుడు పండిట్ రవి శంకర్ తన శిష్యుడిగా స్వీకరించి హిందుస్తానీ సంగీత ప్రపంచం లోకి ఆయన్ని ఆహ్వానించాడు. అలా ఆయన ప్రతిభ మరింతగా విస్తరించింది.

సితార్ విద్వాంసుడైన రవిశంకర్ వద్ద సంగీతం నేర్చుకున్న విజయ రాఘవరావు ఆయనకు నికరమైన శిష్యుడు. రవిశంకర్ స్వయంగా సంగీతరచన చేసిన అనూరాధా, గోదాన్, మీరా మొదలైన హిందీ చిత్రాల రికార్డింగ్ లన్నిటిలోనూ రావు ప్రధానపాత్ర నిర్వహించాడు. ఫిల్మ్ డివిజన్‌వారి అసంఖ్యాక మైన డాక్యుమెంటరీల సంగీతంలో ఆయన రేడియో శబ్దాల దగ్గర్నుంచీ, రకరకాల ప్రపంచ వాద్యాల దాకా అనేకం వాడి వినూత్నమైన ప్రయోగాలు చేశాడు. 1955 నుండి 1958 వరకు ఢిల్లీ ఆకాశవాణి కేంద్రంలో విజయ రాఘవరావు సంగీత ప్రయోక్తగా, వాద్యబృంద కార్యక్రమ సంవిధాన కర్తగా పనిచేశాడు. గాంధీజీ హత్య జరిగినపుడు 'రఘుపతి రాఘవ రాజారాం' అనే గీతాన్ని శృతిలయ బద్ధంగా విడతెరిపులేకుండా వాద్యసంగీత రూపంగా ప్రసారం చేయించాడు. 24 గంటలు ఈ ప్రార్థన సందేశ గీతిక ప్రసార మవుతూనే ఉంది. దీనిని స్వరపరిచినది రాఘవరావే. ఆ తరువాత మహాత్మాగాంధీ సంస్మరణ నివాళిగా ఇది సంప్రదాయ నిబద్ధమైంది.

1950 ప్రాంతాలలో సర్దార్ పటేల్ కొద్ది రోజులు తీవ్ర అనారోగ్యంతో బాధ పడుతుండేవారు. అప్పుడు వరసగా కొన్ని రోజులు తనను సంగీతంతో సేదదీర్చ వలసిందని పటేల్ విజయ రాఘవరావును కోరారు. సాయంకాలం ఒక గంట విజయ రాఘవరావు, ఉస్తాద్ అల్లారఖా తబలా వాద్య సహ కారంతో పటేల్ మనస్సును స్వస్థ పరచేవారు, రంజింప జేసేవారు. అమెరికాలో వాషింగ్టన్, డి.సి.లో 'కార్నెజీ హాల్' అని అత్యంత ప్రతిష్ఠాత్మకమైన సభా భవనం ఉంది. ప్రపంచ ప్రసిద్ధులైన కళాకారుల గాన సభలు అక్కడ సంగీత కచేరీ నిర్వహించడం జీవిత సాఫల్యంగా భావిస్తారు. విజయ రాఘవరావు కార్నెజీ హాల్‌లో వారి ఆహ్వానంపై వేణుగానం విన్పించాడు.

అమెరికాలో జార్జియా రాష్ట్రంలో భారతీయ సంగీతం, సంస్కృతి, జ్ఞాన సాధన, చింతన ధారలను ప్రచారం చేసే ఒక పత్రిక వెలువడు తున్నది. ముఖ్యంగా ప్రవాస భారతీయులను ఉద్దేశించి కార్యక్రమ నిర్వహణ విశేషాలను ప్రకటిస్తుంది ఆ పత్రిక. ఏన్నోదేళ్ళ క్రిందట 'అట్లాంటా' నగరంలో 'ఇండియన్ క్లాసికల్ మ్యూజిక్ సొసైటీ ఆఫ్ గ్రేటర్ అట్లాంటా' అనే సాంస్కృతిక సంస్థ విజయ రాఘవరావు సంగీత కచేరీ ఏర్పాటు చేసింది. ఆయన గొప్ప నర్తకుడు కూడా. దేశవిదేశాలలో అనేక నృత్యప్రదర్శన లిచ్చాడు. పసిపిల్లల వంటి పరమ ఉల్లాస ప్రవృత్తి ఆయనది. సోనీ కంపెనీ వాళ్ళు విజయ రాఘవరావు హంసధ్వని గంటన్నర సేపు ఆలపించగా రికార్డు చేశారు. 'భువన్ షోమ్' కూడా నాకు వారు ప్రదర్శించి చూపారు. ఏల్చూరి విజయ రాఘవరావు ఇంగ్లీషులో, తెలుగులో కవిత్వం రాశాడు, కథలు రాశాడు. 1991 జనవరి- ఫిబ్రవరి ఇండియన్ లిటరేచర్ (సాహిత్య అకాడమి)లో ఆయన సాహిత్య ప్రస్థాన వ్యాసం ప్రచురితం. అందులో సంగీత సాహిత్యాలలో ఆయన ప్రజ్ఞ, హృదయ వైశాల్యం ఎంతో గొప్పగా అభివ్యక్తమైనాయి. ఆయనకు 1970లో భారత ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక అవార్డు అయిన పద్మశ్రీ వచ్చింది. 1982 లో సంగీత నాటక అకాడమీ అవార్డు లభించింది. జాతీయ అంతర్జా తీయ స్వర్ణ పతక సమ్మానితుడు గా సంగీత ప్రపంచం లో నిలిచి పోయాడు.

**– రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**



# తెల్లగా మారిన మీ జుట్టును అత్యంత సహజసిద్ధంగా..

అవని

# ఇలా నల్లగా మార్చుకోండి..

## ఈ చిట్కాలను పాటించండి..!

ప్రస్తుతం చాలా మందికి అనేక రకాల జుట్టు సమస్యలు వస్తున్నాయి. వాటిల్లో జుట్టు తెల్లబడడం కూడా ఒకటి. సాధారణంగా వయస్సు మీద పడిన వారికి ఇలా జరుగుతుంది. కానీ ప్రస్తుతం యుక్త వయస్సులో ఉన్నవారి జుట్టు కూడా తెల్లబడుతోంది. అందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. పోషకాహార లోపం, కాలుష్యం, ఒత్తిడి, ఆందోళన, దీర్ఘకాలికంగా మందులను వాడడం, మద్యం అధికంగా సేవించడం, పొగ తాగడం వంటి అనేక కారణాల వల్ల చాలా మందికి జుట్టు త్వరగా తెల్లబడుతోంది. ఈ సమస్య ఉన్నవారు ఖరీదైన చికిత్సలు తీసుకుంటారు. కానీ ఆ అవసరం లేదు. మనకు అందుబాటులో ఉండే పలు రకాల పదార్థాలను వాడడం వల్ల సహజసిద్ధంగానే జుట్టు నల్లగా మారుతుంది. తెల్లగా ఉన్న జుట్టును సులభంగా నల్లగా మార్చుకోవచ్చు. పైగా ఇతర జుట్టు సమస్యలు కూడా తొలగిపోతాయి.

**బ్లాక్ టీ..**
తెల్లగా ఉన్న శిరోజాలను నల్లగా మార్చేందుకు గాను బ్లాక్ టీ ఎంతగానో సహాయం చేస్తుంది. ఇందుకు గాను బ్లాక్ టీని తయారు చేసి అందులో ఒక టేబుల్ స్పూన్ ఉప్పును వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని గోరు వెచ్చగా ఉన్నప్పుడు జుట్టుకు బాగా పట్టించాలి. జుట్టుకు బాగా మర్దనా చేయాల్సి ఉంటుంది. ఈ మిశ్రమం జుట్టు కుదుళ్లకు బాగా తగిలేలా సున్నితంగా మర్దనా చేయాలి. అనంతరం 30 నిమిషాల పాటు వేచి ఉండాలి. తరువాత తలస్నానం చేయాలి. ఇలా తరచూ పాటిస్తుంటే తెల్లగా ఉన్న శిరోజాలు నల్లగా మారుతాయి. జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే ఉసిరికాయల రసం, కొబ్బరినూనెలను బాగా కలిపి జుట్టుకు బాగా పట్టించాలి. 30 నిమిషాలు అయ్యాక తలస్నానం చేయాలి. ఇలా తరచూ చేస్తున్నా కూడా ఉపయోగం ఉంటుంది. తెల్ల జుట్టు నల్లగా మారుతుంది.

**కొబ్బరినూనె, ఉసిరిక పొడి..**
కొబ్బరినూనెను కాస్త వేడి చేసి అందులో కొద్దిగా ఉసిరిక పొడి కలపాలి. ఈ మిశ్రమాన్ని రాత్రంతా అలాగే ఉంచాలి. మరుసటి రోజు ఆ మిశ్రమాన్ని తలకు రాసుకోవాలి. 60 నిమిషాలు అయ్యాక తలస్నానం చేయాలి. ఇలా తరచూ చేస్తున్నా కూడా సమస్య తగ్గుతుంది. తెల్ల జుట్టు నల్లగా మారుతుంది. గోరింటాకు కూడా జుట్టు సమస్యలను తగ్గిస్తుంది. గోరింటాకు పొడి లేదా హెన్నాలో కొద్దిగా పెరుగు, ధనియాలు, మెంతులు, కాఫీ డికాషన్, తులసి ఆకుల రసం, పుదీనా ఆకుల రసం కలపాలి. ఈ మిశ్రమాన్ని 15 నిమిషాల పాటు ఉడికించాలి. రాత్రంతా దీన్ని అలాగే ఉంచాలి. మరుసటి రోజు ఆ మిశ్రమాన్ని తలకు రాయాలి. 1 గంట తరువాత తలస్నానం చేయాలి. ఈ చిట్కాను తరచూ పాటిస్తుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. దీని వల్ల జుట్టు నల్లబడటమే కాదు అన్ని రకాల జుట్టు సమస్యలు తొలగిపోయి శిరోజాలు ఒత్తుగా దృఢంగా పెరిగి ఆరోగ్యంగా ఉంటాయి.

**కొబ్బరినూనె, కరివేపాకులు..**
కొబ్బరినూనెలో కొన్ని కరివేపాకులను వేసి బాగా మరిగించాలి. ఆకులు నల్లగా మారే వరకు మరిగించిన తరువాత ఆ మిశ్రమాన్ని చల్లార్చి వడకట్టాలి. అనంతరం దాన్ని సీసాలో నిల్వ చేయాలి. ఈ మిశ్రమాన్ని రాత్రి పూట తలకు పట్టించాలి. మరుసటి రోజు తలస్నానం చేసి కడిగేయాలి. లేదా మిశ్రమాన్ని తలకు పట్టించిన తరువాత 2 గంటలు ఆగి కూడా తలస్నానం చేయవచ్చు. ఇలా చేస్తున్నా కూడా ఉపయోగం ఉంటుంది. శిరోజాలు నల్లగా మారి ఒత్తుగా దృఢంగా పెరుగుతాయి. ఇలా పలు చిట్కాలను పాటించడం వల్ల సహజసిద్ధంగానే జుట్టును నల్లగా మార్చుకోవచ్చు. దీంతోపాటు అన్ని రకాల జుట్టు సమస్యలు సైతం తొలగిపోతాయి.

# రోజూ ఉసిరిక పొడిని తినండి.. ఎన్నో లాభాలు

చలికాలంలో ఉసిరికాయలు మనకు అధికంగా లభిస్తాయన్న విషయం అందరికీ తెలిసిందే. అందులో భాగంగానే చాలా మంది ఈ సీజన్‌లో లభించే ఉసిరికాయలను తినేందుకు ఆసక్తిని చూపిస్తుంటారు. ఇవి అత్యంత పుల్లగా ఉంటాయి. కనుక వీటితో ఊరగాయలు, పచ్చళ్లు, పులిహోర వంటివి తయారు చేస్తుంటారు. అయితే వాస్తవానికి ఆయుర్వేదంలో ఉసిరికి ఎంతో ప్రాధాన్యత ఉంది. ఉసిరిని రోజూ తీసుకోవడం వల్ల మనకు అనేక లాభాలు కలుగుతాయి. సాధారణ ఉసిరికాయలు మనకు కేవలం ఈ సీజన్‌లోనే లభిస్తాయి. కానీ ఉసిరిక పొడి మనకు మార్కెట్‌లో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది. ఈ క్రమంలోనే రోజూ ఒక టీస్పూన్ ఉసిరిక పొడిని తింటుంటే అనేక ప్రయోజనాలు కలుగుతాయి. దీన్ని రాత్రి పూట ఒక టీస్పూన్ తేనెతో కలిపి తినవచ్చు. లేదా ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కలిపి తాగవచ్చు. ఇలా తీసుకుంటే అనేక లాభాలు కలుగుతాయి.

**రోగ నిరోధక వ్యవస్థకు..**
ఉసిరిక పొడిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తుంది. రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తుంది. దీంతో ఇన్‌ఫెక్షన్లు, వ్యాధులు తగ్గిపోతాయి.

**కొలెస్ట్రాల్ స్థాయిలకు..**
ఉసిరిక పొడిని రోజూ తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. ఉసిరిక పొడిని తింటుంటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్తనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి మేలు జరుగుతుంది.

**జీర్ణ వ్యవస్థకు..**
ఉసిరిక పొడిని రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే జీర్ణ శక్తి



పెరుగుతుంది. ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. శరీరంలో కొవ్వు చేరదు. మెటబాలిజం సైతం పెరుగుతుంది. దీని వల్ల కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు నియంత్రణలో ఉంటుంది. అలాగే చర్మానికి, శిరోజాలకు కూడా ఉసిరిక పొడి మేలు చేస్తుంది. ఇందులో ఉండే విటమిన్ సి కొల్లాజెన్ ను ఉత్పత్తి చేసేందుకు సహాయం చేస్తుంది. దీని వల్ల చర్మం సాగే గుణాన్ని పొందుతుంది. యవ్వనంగా ఉంటుంది. ముడతలు పడకుండా నిరోధించవచ్చు. చర్మం కాంతివంతంగా మారుతుంది.




## జీఎస్టీ వసూళ్లు
## రూ.1.96 లక్షల కోట్లు

గత ఏడాదితో పోలిస్తే
4.6 శాతం పెరుగుదల




న్యూఢిల్లీ, (నినాదం): జీఎస్టీ వసూళ్లు మరింత పెరిగాయి. జీఎస్టీ రేట్లను తగ్గించినప్పటికీ వసూళ్లు మాత్రం భారీగా పుంజుకున్నాయి. అక్టోబర్ నెలకుగాను రూ.1.96 లక్షల కోట్ల జీఎస్టీ వసూలైనట్లు కేంద్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. క్రితం ఏడాది ఇదే నెలలో వసూలైన రూ.1.87 లక్షల కోట్లతో పోలిస్తే 4.6 శాతం పెరిగాయని తెలిపింది. కానీ, ప్రస్తుత సంవత్సరంలో ఇంత కనిష్ఠ స్థాయి వృద్ధి నమోదు చేసుకోవడం ఇదే తొలిసారి కావడం విశేషం. సరాసరిగా ఈ ఏడాది 9 శాతం వృద్ధి నమోదైంది. సామాన్యుడికి ఊరట కల్పించాలనే ఉద్దేశంతో నరేంద్ర మోదీ సర్కార్ 375 ఉత్పత్తులపై జీఎస్టీని తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. సెప్టెంబర్ 22 నుంచి అమలులోకి వచ్చేలా తీసుకున్న నిర్ణయంతో గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ ధరలు భారీగా తగ్గాయి. గత నెలలో వసూలైనదాంట్లో దేశీయంగా వసూలైనవి రూ.1.45 లక్షల కోట్లు కాగా, దిగుమతి చేసుకున్న వస్తువులపై విధించిన పన్నుతో రూ.50,884 కోట్లు సమకూరాయి. ఆగస్టు నెలలో జీఎస్టీ వసూళ్లు 6.5 శాతం పెరిగి రూ.1.86 లక్షల కోట్లకు చేరుకోగా, సెప్టెంబర్‌లో 9.1 శాతం ఎగబాకి రూ.1.89 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. పండుగ సీజన్ కావడం వల్లనే జీఎస్టీ వసూళ్లు ఈ మాత్రమైన నమోదయ్యాయి. సెప్టెంబర్ 22 నుంచి భారీ జీఎస్టీ రేట్ల కోతలు అమలులోకి వచ్చినప్పటికీ పన్ను వసూళ్లు మాత్రం స్వల్పంగా పెరిగాయని, ఈ డిమాండ్ క్రమంగా పెరుగుతుందని ఆశిస్తున్నట్లు ప్రైస్ వాటర్‌హౌజ్ అండ్ కో ఎల్‌ఎల్‌పీ పార్టనర్ ప్రతీక్ జైన్ తెలిపారు.

**రాష్ట్రాల్లో పెరిగిన వసూళ్లు**
పలు రాష్ట్రాల్లో జీఎస్టీ వసూళ్లు భారీగా పెరిగాయి. కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో రెండంకెల వృద్ధి నమోదైంది. ఆయా రాష్ట్రాల్లో తయారీరంగం, సర్వీసెస్, పండుగ సీజన్ కూడా తోడవడం కలిసొచ్చిందని జైన్ చెప్పారు. ముఖ్యంగా వాహన ధరలు భారీగా పడిపోవడం, పండుగ సీజన్ కూడా కావడంతో ఎగబడి కొనుగోళ్లు జరిపారు. అలాగే ఎఫ్ఎంసీజీ, దుస్తులు, ఎలక్ట్రానిక్స్, కన్స్యూమర్ విభాగాలు అంచనాలకుమించి రాణించినట్లు చెప్పారు.

# ఆటోకు పండుగ కిక్కు.. కలిసొచ్చిన జీఎస్టీ రేట్ల తగ్గింపులు..

## అక్టోబర్‌లో రికార్డుస్థాయి వాహన విక్రయాలు

న్యూఢిల్లీ, (నినాదం): దేశీయ మార్కెట్‌లో వాహన విక్రయాలు అదిరిపోయాయి. గత నెల అక్టోబర్‌లో మారుతి సుజుకీ, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటార్స్, కియా తదితర కంపెనీల కార్లు పెద్ద ఎత్తున అమ్ముడయ్యాయి. పండుగ సీజన్‌తోపాటు వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) తగ్గింపులు కలిసొచ్చాయని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఆటోమొబైల్ డీలర్ల సంఘం ఫాడా విడుదల చేసిన గణాంకాల ప్రకారం గత ఏడాది అక్టోబర్‌తో పోల్చితే ఈ ఏడాది అక్టోబర్‌లో కనిష్ఠంగా 5 శాతం నుంచి గరిష్ఠంగా 40 శాతం వరకు సేల్స్ పెరిగినట్లు తేలింది. 'మొత్తంగా అక్టోబర్‌లో గణనీయంగా కార్లు అమ్ముడయ్యాయి. నిరుడు ఇదే నెలతో చూస్తే 20 శాతానికిపైగా పెరుగుదల నమోదైంది' అని దేశీయ ఆటో రంగ దిగ్గజ సంస్థ మారుతీ సుజుకీ ఇండియా సీనియర్ ఎగ్జిక్యూటివ్ అధికారి, మార్కెటింగ్-సేల్స్ విభాగానికి చెందిన పార్థో బెనర్జీ మీడియాకు తెలిపారు. అక్టోబర్‌లో ఈ స్థాయిలో రిటైల్ అమ్మకాలు జరగడం ఇదే తొలిసారి అని చెప్పారు. ఇక నవరాత్రులతో మొదలైన 40 రోజుల పండుగ సీజన్‌లో 5 లక్షల బుకింగ్స్ ఉన్నాయని, 4.1 లక్షల



రిటైల్ సేల్స్ జరిగాయని వెల్లడించారు. 2024తో పోల్చితే సుమారు ఇది రెట్టింపు అని పేర్కొన్నారు. అలాగే జీఎస్టీ రేట్ల తగ్గింపుతో చాలామంది కస్టమర్లు కార్లను కొనేందుకు ఆసక్తి చూపారని వివరించారు. కాగా, ఆరంభ శ్రేణిలో ఆల్టో, ఎస్-ప్రెస్సో మాడళ్లకు ఈసారి గిరాకీ తగ్గుముఖం పట్టగా.. కంపాక్ట్ కార్లలో బాలెనో, సెలెరియో, డిజైర్, ఇగ్నిస్, స్విఫ్ట్, వాగనార్ మాడల్స్ విక్రయాలు పెరిగాయి. బ్రెజ్జా, ఫ్రాంక్స్, ఎర్టిగా, గ్రాండ్ విటారా, ఇన్విక్టో, జిమ్నీ, విక్టోరిస్, ఎక్స్‌ఎల్6 వంటి యుటిలిటీ వెహికిల్స్ విక్రయాలూ పుంజుకున్నాయి. ఈకో వ్యాన్‌కూ మంచి ఆదరణే లభించింది. ఇక దేశీయ మార్కెట్‌లో యావదాయ్ వాహన విక్రయాలు గతంతో చూస్తే 3 శాతానికిపైగా క్షీణించాయి. క్రెటా, వెన్యూ మాడళ్లకు తప్ప మిగతా వాటికి కస్టమర్ల నుంచి అంతంతమాత్రంగానే ఆదరణ లభించింది. మరోవైపు టాటా మోటార్స్ ప్యాసింజర్ వాహన విభాగంలో ఎస్‌యూవీల వాటానే 47,000 యూనిట్లకుపైగా ఉన్నది. మొత్తం అక్టోబర్‌లో 61,295 యూనిట్ల అమ్మకాలు జరిగాయి. ఎలక్ట్రిక్ వెహికిల్స్ సేల్స్ కూడా నిరుడుతో పోల్చితే 5,355 యూనిట్ల నుంచి 9,286 యూనిట్లకు పుంజుకున్నాయి. నవరాత్రి, దీపావళి మధ్య లక్ష వాహనాలకుపైగా టాటా మోటార్స్ డెలివరీ చేయడం గమనార్హం. గతంతో చూస్తే ఏకంగా 33 శాతం పెరిగాయి. ఇప్పటిప్పుడే మార్కెట్‌లో దూసుకు పోతున్న కియా ఇండియాకు ఇటీవలి కారెన్స్ క్లావిస్, కారెన్స్ క్లావిస్ ఈవీ మాడళ్లు మరింత జోష్‌నిస్తున్నాయి. అక్టోబర్ అమ్మకా ల్లో ఈ రెండింటి వాటానే 25 శాతందాకా ఉన్నది. మొత్తానికి దసరా, ధనత్రయోదశి, దీపావళి పండుగలతోపాటు జీఎస్టీ 2.0 సంస్కరణలు భారతీయ ఆటో మార్కెట్‌కు కొత్త కళను తెచ్చిపెట్టాయనే చెప్పవచ్చు.

# పసిడి ధరల్లో ఊహించని మార్పులు

## నిపుణుల అంచనా

డాలర్ విలువ పెరగడం, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు తగ్గడం, యూఎస్ ఫెడరల్ రిజర్వ్ రేట్ల తగ్గింపు వంటివన్నీ బంగారం ధరలు తగ్గడానికి ప్రధాన కారణమయ్యాయి. దీంతో గోల్డ్ రేటు వరుసగా రెండోవారం కూడా తగ్గుతూనే ఉంది. డిసెంబర్ నాటికి ఈ రేట్లు మరింత తగ్గే అవకాశం ఉందని అంచనా. రూ. 1,25,000 దాటేసిన 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేటు క్రమంగా తగ్గుతూ.. ఈ రోజు (నవంబర్ 02) రూ. 1,23,000 వద్ద నిలిచింది. ధరల తగ్గదల ఇదే విధంగా కొనసాగుతుందని నిపుణులు చెబుతున్నారు. గ్లోబల్ మార్కెట్లో గరిష్ఠ స్థాయి నుంచి ఔన్సుకు 4,000 డాలర్ల స్థాయికి చేరింది.. స్మాల్ కేస్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్ అండ్ వెల్త్ ట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ వ్యవస్థాపకుడు %c% సీఈఓ స్నేహ జైన్ అన్నారు.

**ధరలు తగ్గడానికి కారణమైన అంశాలు**
అక్టోబర్ ప్రారంభంలో బంగారం కొంతకాలం జీవిత కాల గరిష్టాలను తాకిన తర్వాత ఈ తగ్గదల



నమోదైంది. ఈ వారం పరిణామాలు బంగారం విషయంలో చాలావరకు ప్రతికూలంగా ఉన్నాయని రిలయన్స్ బ్రోకింగ్ %c% డిస్ట్రిబ్యూషన్ సీఈఓ అండ్ పీఎల్ క్యాపిటల్ డైరెక్టర్ సందీప్ రైచురా అన్నారు. రష్యా, ఉక్రెయిన్ మధ్య ఉద్రిక్తతలు తగ్గాయి, ట్రంప్-జిన్‌పింగ్ చర్చలు సానుకూలంగా ఉన్నాయి. భారతదేశంలో పండుగ సీజన్ కూడా ముగిసింది. ఈ అంశాలన్నీ స్వల్పకాలంలో బంగారంపై ప్రతికూల ప్రభావాన్ని చూపాయని ఆయన పేర్కొన్నారు.

**ఊహాకందని మార్పులు**
రెండు వారాల పాటు ఒడిదుడుకుల తర్వాత వెండి ధరలు తిరిగి స్థిరత్వాన్ని ప్రదర్శించాయి. అక్టోబర్ నెలలో రూ. 2 లక్షలు దాటేసిన సిల్వర్ రేటు రూ. 1.66 లక్షలకు చేరింది. ఈ ధర మరింత తగ్గుతుందని వెల్త్‌ట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్‌కు చెందిన జైన్ పేర్కొన్నారు. కాగా భవిష్యత్తులో రేట్ల తగ్గదల అనేది.. స్థూల ఆర్థిక డేటాపై ఆధారపడి ఉంటాయని ఫెడ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ చేసిన వ్యాఖ్యలు లోహాల ర్యాలీని చల్లబరిచాయని వెంచురాలోని కమోడిటీస్ %c% సీఆర్ఎం హెడ్ ఎన్ఎస్ రామస్వామి అన్నారు. మొత్తం మీద పసిడి ధరలలో ఊహాకందని మార్పులు జరిగే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు.

**తగ్గిన దిగుమతి ధరలు**
కేంద్ర ప్రభుత్వం బంగారం, వెండి బేస్ దిగుమతి ధరలను తగ్గించింది. బంగారం దిగుమతి ధర 10 గ్రాములకు 42 డాలర్లకు తగ్గింది. వెండి దిగుమతి ధర కేజీకి 107 డాలర్లకు తగ్గింది. ఈ నిర్ణయం ప్రపంచ మార్కెట్లో ధరల హెచ్చుతగ్గుల దృష్ట్యా తీసుకున్నది. దీని ఉద్దేశం దేశీయ మార్కెట్లో ధరలను స్థిరంగా ఉంచడం, వాణిజ్యాన్ని ప్రోత్సహించడం. తద్వారా ధరలలో వ్యత్యాసం కనిపిస్తోంది.

# క్రోమ్ యూజర్లకు.. కేంద్రం హెచ్చరిక

ఈ పని వెంటనే చేయకపోతే
మీరు ఇబ్బందులు పడక తప్పదు..!




ప్రముఖ టెక్ దిగ్గజం గూగుల్‌కు చెందిన క్రోమ్ బ్రౌజర్‌ను వాడుతున్న యూజర్లకు కేంద్ర ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. కేంద్రం ఆధ్వర్యంలో నడిచే కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ క్రోమ్ డెస్క్‌టాప్ యూజర్లకు హెచ్చరికలను చేసింది. పాత వెర్షన్‌లో కొన్ని తీవ్రమైన భద్రతా లోపాలు ఉన్నాయని.. వాటి కారణంగా యూజర్ల వ్యక్తిగత సమాచారం ప్రమాదంలో పడే అవకాశాలున్నాయని పేర్కొంది. బ్రౌజర్‌లోని లోపాలను ఆసరా చేసుకొని హ్యాకర్లు కీలక సమాచారాన్ని తస్కరించే అవకాశం ఉందని హెచ్చరించింది. విండోస్, మ్యాక్, లైనక్స్ ఆపరేటింగ్ సిస్టమ్స్‌లో క్రోమ్‌ని వినియోగిస్తున్న వారంతా జాగ్రత్తగా ఉండాలని సూచించింది. 142.0.7444.59 కంటే ముందున్న లైనక్స్, 142.0.7444.59/60 కంటే ముందున్న విండోస్, 142.0. 7444.60 కంటే ముందున్న మ్యాక్ వెర్షన్ బ్రౌజర్లను వాడుతున్న వారంతా తక్షణం లేటెస్ట్ వెర్షన్‌కు మారాలని.. లేకపోతే బ్రౌజర్‌ను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలని సూచించింది. బ్రౌజర్ అప్‌డేట్ చేసుకునేందుకు మొదట కంప్యూటర్‌లో క్రోమ్ బ్రౌజర్ ఓపెన్ చేయాలి. ఆ తర్వాత కుడిభాగంలో పైన మూడు చుక్కలు కనిపిస్తాయి. దానిపై క్లిక్ చేస్తే హెల్ప్ అనే మెనూ కనిపిస్తుంది. అందులో ఎబౌట్ గూగుల్ క్రోమ్ అని కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేయగానే ఆటోమేటిగ్గా బ్రౌజర్ అప్‌డేట్ అవుతుంది. అప్‌డేట్ పూర్తయ్యాక రీలాంచ్ బటన్‌పై క్లిక్ చేయాలి. దాంతో బ్రౌజర్ క్లోజ్ అయి.. మళ్లీ ఓపెన్ అవుతుంది. దాంతో మీ బ్రౌజర్ అప్‌డేట్ అయినట్లే. అయితే, ఇటీవల కాలంలో సైబర్ నేరగాళ్లు విరుచుకుపడుతున్నారు. సాధారణ వ్యక్తుల నుంచి ఉన్నత ఉద్యోగాలు చేస్తున్న వారిని సైతం నేరగాళ్లు బురిడీ కొట్టిస్తున్నారు. ఈ క్రమంలో జాగ్రత్తగా ఉండాలని టెక్ నిపుణులు సూచిస్తున్నారు.

# కొత్త స్కూటర్ అమ్మకాల నిలిపివేత!

ఓలా ఎలక్ట్రిక్ ట్రేడ్ సర్టిఫికేట్‌ను సస్పెండ్ చేస్తూ గోవా రవాణా శాఖ కీలక ప్రకటన చేసింది. సర్వీస్ సెంటర్లలో లోపాలు, మరమ్మతు జాప్యాలపై కస్టమర్ల నుంచి ఫిర్యాదులు పెరుగుతున్న నేపథ్యంలో.. రాష్ట్రంలో అన్ని కొత్త స్కూటర్ల అమ్మకాలను కూడా నిలిపివేసింది. గోవాలోని మూడు సర్వీస్ సెంటర్లలో దాదాపు 2,000 ఓలా స్కూటర్లకు సరైన మరమ్మతులు చేయకపోవడమే కారణం.. సిబ్బంది నుంచి సరైన స్పందన రావడం లేదని కస్టమర్లు చెబుతున్నారు. అప్పటికే ప్రతిస్పందనలు అందక రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్లు అందుకోలేకపోయామని కస్టమర్లు ఫిర్యాదు చేస్తున్నారు. దీనిపై చర్య తీసుకోవాలని.. రవాణా శాఖకు, ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్‌కు ఓలా ఎలక్ట్రిక్ వినియోగదారులు మెమోరాండం సమర్పించారు. దీంతో రాష్ట్ర వాహన్ పోర్టల్‌లోని అన్ని ఓలా ఎలక్ట్రిక్ రిజిస్ట్రేషన్లను బ్లాక్ చేస్తూ సంబంధిత శాఖ నిర్ణయం తీసుకుంది. ఈ సస్పెన్షన్ తాత్కాలికమని.. సమస్యలను పరిష్కరించిన తరువాత, దీనిని ఎత్తివేయనున్నట్లు రవాణా శాఖ అధికారులు తెలిపారు. ఈ చర్య గోవాలోని ఎలక్ట్రిక్ వాహన యజమానులలో చర్చలకు దారితీసింది. చాలామంది ఎలక్ట్రిక్ వాహన తయారీదారులకు బాధ్యత అలవాటుచేయాలని, జవాబుదారీతనం ఉండాలనే కఠినమైన చర్య తీసుకోవడం జరిగిందని అధికారులు పేర్కొన్నారు.



## సీసీ రోడ్డు పనులను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, నవంబర్ 2 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం బేగరా బస్తీవాసుల విన్నపం మేరకు నల్లపోచమ్మ గుడి నుండి మహంకాళి గుడి వరకు 47 లక్షలతో మంజూరైన నూతన సిసి రోడ్డు పనులను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ బేగరా బస్తీ వాసులతో కలిసి సిసి రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ద్వారా రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమా పథకాల లబ్ధి ప్రజలకు చేరుతుందని తెలిపారు. ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కృషితో నియోజకవర్గం గణనీయంగా అభివృద్ధి చెందుతుందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఇంద్రసేనా రెడ్డి, ఇంద్రసేనా గుప్తా, ఆర్. బాలరాజ్, యాంసాగర్, విద్యాసాగర్, లచ్చిరెడ్డి, వెంకట్ రెడ్డి, సురేష్, వెంకట్ స్వామి, జి.వి రమేష్, శ్రీకాంత్ రెడ్డి, నవీన్ గౌడ్, మురళి గౌడ్, దర్శన్ రెడ్డి, రఘు సాగర్, రఘు గౌడ్ తో పాటు బస్తివాసులు పాల్గొన్నారు.

## నందీశ్వరాలయ దేవస్థానం నూతన కమిటి ఏర్పాటు



**కాప్రా, నవంబర్ 2 (నినాదం) :** మల్లాపూర్ డివిజన్ ఓల్డ్ విలేజ్ లోని నందీశ్వరాలయంలో దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య సమావేశంలో నందీశ్వరాలయ దేవస్థాన నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. అధ్యక్షులుగా పీజీ.సుదర్శన్, ప్రధాన కార్యదర్శిగా కోయలకొండ రాజేష్, కోశాధికారిగా పొట్లచెరువు కృష్ణ, ఉపాధ్యక్షులుగా తోట నవీన్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ ప్రత్యేక ఆహ్వానితులు గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ముఖ్య సలహాదరులతో కలిసి నూతన కమిటీని సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ ముఖ్య సలహాదారులు నెమలి రవి కుమార్, భామిని అనంతరామ్, శ్రీహరి గౌడ్, పైళ్ల ప్రవీణ్, కమిటీ సభ్యులు సిహెచ్ మల్లేష్, నెమలి శ్రవణ్, తండా వాసు గౌడ్, గణేష్, తాండ్ర శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన అర్చకులు మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికపరంగా శివ, కేశవులకు ప్రీతికరమైనది కార్తీకమాసం : రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి ప్రతినిధి, (నినాదం) :** ఆధ్యాత్మికపరంగా శివ, కేశవులకు ప్రీతికరమైనది ఈ కార్తీకమాసమని, అందుకే శివ, కేశవ భక్తులు ఒకచోట చేరి ఐకమత్యంతో, ఆనందంగా గడపడానికి అవకాశం కల్పించేదే కార్తీకమాస వనభోజన మహోత్సవమని బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. ఆదివారం హైదర్ నగర్ డివిజన్, మిత్ర హిల్స్ కాలనీలో నిర్వహించిన కార్తీకమాస వనభోజన మహోత్సవ కార్యక్రమంలో బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ హైదర్ నగర్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు సీతారామరాజు, ఇతర బీజేపీ నాయకులతో కలిసి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనభోజన మహోత్సవం అంటే కేవలం భోజనం మాత్రమే కాదని, అందరం కలిసి ఐక్యంగా ఉండటం, చిన్నవారికి మన సంస్కృతిని తెలియజేసే శుభ సందర్భమని అన్నారు. మన ప్రకృతిని సంరక్షించుకోవడం, వ్యర్థాలను పోయకుండా శుభ్రతను పాటించాలన్నారు. ఈ కార్తీక వనభోజన మహోత్సవం మనందరికీ ఆరోగ్యం, సంతోషం, ఐక్యత ను ప్రసాదించాలని కోరుకుంటునానని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ రమేష్, దేశాయ్, సుబ్బారావు వెంకట్, అరుణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా, నవంబర్ 2 ( నినాదం ) :** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని కాలనీ ల అభివృద్ధి కి కృషి చేస్తా అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. కాప్రా డివిజన్ పరిధిలోని శ్రీ సాయి శివ నగర్ లో సిసి రోడ్డు ప్రారంభానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై ప్రారంభించారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డ్రైనేజీ వ్యవస్థ మరియు సీసీ రోడ్డు నిర్మాణానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బైరి నవీన్ గౌడ్, కాలనీ అధ్యక్షులు , కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు తీర్పు సాకుతో జర్నలిస్టుకు అన్యాయం

**17 ఏళ్లుగా ఇండ్ల స్థలాల కోసం, ఎదురు చూసి చనిపోయిన జర్నలిస్టు ఎందరో..**

**నవంబర్ 5న, గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ సమావేశం**

**సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య**



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, నవంబర్2, (నినాదం):** గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం నవంబర్ 5వ తేదీ బుధవారం ఉదయం 10గంటలకు చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభలో జరుగుతుందని సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు మామిడి సోమయ్య, బొల్లం శ్రీనివాస్ లు తెలిపారు. సొసైటీకి సంబంధించిన పలు విషయాలపై సర్వసభ్య సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పనిచేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు ఇండ్లు, ఇళ్లస్థలాల సాధన కోసం 2008 లో ఏర్పడిన ఈ సొసైటీలో దాదాపు 1400 మంది జర్నలిస్టులు సభ్యులై ఉన్నారని, చాలా మంది సీనియర్ జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం 17 ఏళ్లుగా ఎదురు చూస్తున్నారని,ఇండ్ల స్థలాలు పొందకుండానే చాలా మంది జర్నలిస్టులు చనిపోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమ సొసైటీకి స్థలం ఇవ్వాలని కోరుతూ ముఖ్య మంత్రికి, మంత్రులకు పలు మార్లు వినతి పత్రాలు సమర్పించడం జరిగిందని, అయినప్పటికీ ప్రభుత్వం సుప్రీం కోర్టు తీర్పును అడ్డం పెట్టుకొని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా తీవ్ర జాప్యం చేస్తుందని వారు ధ్వజమెత్తారు. నవంబర్ 5వ తేదీన జరిగే సొసైటీ జనరల్ బాడీ మీటింగ్ లో భవిష్యత్ కార్యాచరణపై కీలకమైన నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అత్యంత కీలకమ్కెన ఈ సర్వసభ్య సమావేశానికి సొసైటీ సభ్యులందరు తప్పని సరిగా ఉదయం 10 గంటల కల్లా హాజరు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.

## సాల గ్రామముకు విశేష అభిషేకాలు




**అల్వాల్, నవంబర్ 2(నినాదం) :** సాలగ్రామము సాక్షాత్తు మహావిష్ణు స్వరూపం - వీటికి ఆవాహన చేయకుండానే విష్ణుశక్తిని కలిగి ఉంటా యి.సర్వ శ్రేయస్కరమైనది- సర్వోత్కృష్టమైనది - సర్వంత ర్యామి యొక్క ప్రతీక సాల గ్రామం.కోటి యజ్ఞాలు చేసినంత - కోటి గోదానాలు చేసింత ఫలం సాలగ్రామ అభిషేకంలో ఉంటుంది. ఈ సంవత్సరమే మన దేవాలయంలో కొలువైనటు వంటి హిర ణ్య గర్భ మహా నారాయణ సాలగ్రామానికి కార్తీకద్వాదశి క్షీరాబ్ధి ద్వాదశి కార్తీకమాసం కైశిక ద్వాదశి సందర్భంగా మహా నారాయణ సాలే గ్రామం కు విశేష అభిషేక, అలంకరణ,తులసి సహస్రనామార్చన జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## పెద్దల పాలిట రక్షకులుగా.. భక్షకులుగా వ్యవహరిస్తున్న హైడ్రా అధికారులు

### ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్





**కుత్బుల్లాపూర్, నవంబర్ 2 (నినాదం):** బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు కుతుబుల్లాపూర్ మండలం గాజులరామారం గ్రామం సర్వే నంబర్ 307 లో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తన కుటుంబ సభ్యుల పేరు మీద ఆక్రమించిన 11 ఎకరాల ప్రభుత్వ భూమిని సందర్శించారు. ఈ సందర్భంగా అక్రమ నిర్మాణాల కూల్చివేతల విషయంలో పేదలకు, పెద్దలకు మధ్య హైడ్రా అనుసరిస్తున్న తీరును ఎండగట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదల ఒక న్యాయం, పెద్దలకు ఒక న్యాయమా? అంటూ హైడ్రా తీరును ఎండగట్టారు.ప్రభుత్వ భూములను ఖబ్జా చేసిన భాడా బాబులను రక్షిస్తున్న హైడ్రా పేదల ఇళ్లపై మాత్రం ప్రతాపం చూపడం సిగ్గు చేటన్నారు. 307 సర్వే నంబర్ లో పేదలకు చెందిన 270 ఇళ్లను కూల్చిన హైడ్రా అధికారులు అరికెపూడి గాంధీ 11 ఎకరాల స్థలానికి వేసిన బారికేడ్లను కూల్చిన వెంటనే తిరిగి మళ్లీ నిర్మిస్తే మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు ఒకనీతి పెద్దలకు మరో నీతి అన్నట్లుగా ఉన్నదని విమర్శించారు. హైడ్రా పేరుతో ప్రభుత్వ భూముల్లోని పేదలను బయటకు వెళ్లగొట్టి పెద్దలకు కట్టబెడుతున్నారు. పెద్దల పాలిట రక్షకులుగా పేదల పాలిట భక్షకులుగా హైడ్రా అధికారులు వ్యవహరిస్తున్నారని ఎండగట్టారు. బిఆర్ఎస్ పార్టీలో గెలిచి కాంగ్రెస్ లో చేరిన అరికెపూడి గాంధీ కుటుంబానికి 1100 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములను పార్టీ మారినందుకు నజరానాగా కట్టబెడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే గాంధీ కుటుంబానికి చెందిన 11 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని పేదలకు ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీ పేదల వ్యతిరేక నిర్ణయాలను గమనించాలని, ప్రభుత్వ భూములను పెద్దలకు దోచి పెడుతున్న విధానాలను ఎండగట్టి ఓటు ద్వారా కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఎంఎల్ఏ గాంధీ ఆక్రమించిన 11 ఎకరాల భూములను స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదనా చారి, పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీమంత్రులు, శాసన సభ్యులు జగదీశ్రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, సునీత లక్ష్మారెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, సీనియర్ నాయకులు పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి తో పాటు కూకట్పల్లి నియోజకవర్గం, శేరిలింగంపల్లి నియోజకవర్గం, కుతుబుల్లాపూర్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దుర్గ డయాగ్నస్టిక్ సెంటర్ ప్రారంభం



**అల్వాల్, నవంబర్ 2 (నినాదం) :** దుర్గా డయాగ్నస్టిక్ సెంటర్ను ప్రారంభించిన మైనంపల్లి హనుమంతరావు బసవరాజు సారయ్య ఆదివారం సాయి రెడ్డి నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన దుర్గ డయాగ్నస్టిక్ సెంటర్ ను ప్రారంభించారు. అపోలో డయాగ్నస్టిక్ సెంటర్ ల్యాబ్ వారి సౌజన్యంతో ప్రారంభించినట్లు డాక్టర్ పోతుల ఎల్లేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ ,బొబ్బిలి సురేందర్ రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బకాయిలు ఇవ్వకపోగా.. విజిలెన్స్ దాడులు చేయడం ఏంటి

### ఎమ్మెల్సీ డాక్టర్ చిన్న మైల్ అంజిరెడ్డి




**పటాన్ చెరు. నవంబర్. 02(నినాదం) :** కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందని ఎమ్మెల్సీ డాక్టర్ చిన్న మైల్ అంజిరెడ్డి అన్నారు. ఇవాళ బీజేపీ స్టేట్ ఆఫీస్ లో ఆయన మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయక ఇబ్బంది పెట్టిందని, అదే దారిలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రెండేళ్లుగా ఫీజు బకాయిలను విడుదల చేయడం లేదన్నారు. దాదాపు 1200 కోట్లలో సమ్మె చేస్తామని ఉన్నత విద్యా సంస్థల సమైక్య ప్రకటిస్తే కేవలం 300 కోట్ల విడుదల చేసి మిగతావి దశలవారీగా విడుదల చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. వాళ్ల కమిషన్ల కోసం కాంట్రాక్టర్లకు బిల్లులు ఇస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బడా కాంట్రాక్టర్ల మీద ఉన్న శ్రద్ధ పేద విద్యార్థులపై లేదన్నారు. గత బి ఆర్ ఎస్,ప్రస్తుత కాంగ్రెస్ విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారన్నారు. బకాయిలు ఇవ్వకపోగా ప్రైవేట్ కాలేజీలపై విజిలెన్స్ దాడులు చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఉన్నత విద్య అందక దాదాపు 10 లక్షల పేద విద్యార్థుల జీవితాలు ఆగమ్యాగోచరంగా తయారయ్యాయి అన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల సమైక్య చేస్తున్న సమ్మెకు తమ పార్టీ అధ్యక్షుడు ఇప్పటికే మద్దతు ప్రకటించారని, కేంద్ర మంత్రి బండి సంజయ్ త్వరలో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు. వాళ్ల సమ్మెకు బీజేపీ పార్టీ పూర్తి మద్దతు ప్రకటిస్తుందన్నారు. వెంటనే ఫీజు బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

## యాదవుల ఐక్యతకు నిదర్శనం సదర్ సమ్మేళనం

### ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి




**సిద్దిపేట(నినాదం):** సిద్దిపేట పట్టణంలోని నాసర్ పుర బాల హనుమాన్ టెంపుల్ దగ్గర సదర్ ఉత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి.కపిల్ యాదవ్, సాగర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ వేడుకలో ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ యాదవుల ఐక్యతకు నిదర్శనం సదర్ సమ్మేళనం అన్నారు మన ఆచారాలు సంప్రదాయాలు మన గౌరవానికి ప్రతీకలు. యువత సామాజిక సేవలో ముందుండాలి అన్నారు. సమాజ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు తన వంతు పాత్ర పోషించాలని అన్నారు.సదర్ సయ్యాట లో పాల్గొన్న వారికి శుభాకాంక్షలు తెలుపుతూ సమాజ ఐక్యతే అందరికీ బలమైన శక్తి ఉంటుందని తెలిపారు.

## ప్రభుత్వ భూమిని కాపాడండి



**వికారాబాద్, నవంబర్ 2(నినాదం):** జిల్లా పరిధిలోని ప్రధాన వ్యాపార కేంద్రమైన తాండూర్ పట్టణంలోని ప్రభుత్వ భూమిని కబ్జా చేసుకున్న వ్యక్తులకు సహకరించి రిజిస్ట్రేషన్ చేసి హౌస్ నెంబర్ ఇచ్చిన మున్సిపల్ రెవెన్యూ అధికారుల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం,కెవిపిఎస్ తెలంగాణ మైనార్టీ హక్కుల పోరాట సమితి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల పోరాట సమితి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కె శ్రీనివాస్, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య తెలంగాణ మైనార్టీ హక్కుల పోరాట సమితి కౌంటర్ ఇన్చార్జి సాధిక్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కె చంద్రయ్య లు ఆదివారం మాట్లాడుతూ తాండూరు పట్టణం వినాయక చౌక్ లో ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం చేసిన వ్యక్తులకు అక్రమ పద్ధతిలో రిజిస్ట్రేషన్ చేసిన సబ్ రిజిస్ట్రర్ పైన హౌస్ నంబర్ ఇచ్చి అసెస్మెంట్ చేసిన రెవిన్యూ అధికారిపై, మున్సిపల్ అధికారుల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వము భూకబ్జాలకు అక్రమ పద్ధతిలో రిజిస్ట్రేషన్ చేసిన ప్రభుత్వ భూములని కొల్లగొడుతూ భూకబ్జాదారులకు సహకరించిన అప్పట్లో విధులు నిర్వహించిన తాండూర్ ఆర్డిఓ ఇన్చార్జీ మున్సిపల్ కమిషనర్ పై సబ్ రిజిస్టర్ పైన, ఎమ్మార్వో పైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికార పార్టీ అండ దండాలతోని భూ కబ్జాదారులు రెచ్చిపోయి కోట్లకు విలువ చేసిన ప్రభుత్వం భూములను అక్రమ పద్దతిలో భూమి నుండి పేదలను వెలగొట్టి భయభ్రాంతులకు గురిచేసి రాత్రికి రాత్రి కూల్చివేతలు చేసినా తాండూర్ పట్టణంలో నడిబొడ్డున వినాయక చౌక్ లో కాంది శికుల ప్రభుత్వ భూములు కబ్జా గురైన అనేక పత్రికలు కోడై కూసిన ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు అధికారులు వ్యవహరిస్తున్నట్లు వారు ఆరోపించారు. స్థానిక స్థానిక అధికారులు ప్రభుత్వ భూములు రక్షించకుండా అక్రమ దారులకు వత్తాసు పలుకుతున్నారని అన్నారు. చట్టపరంగా వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో హైడ్రా కమిషన్ భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, మానవ హక్కుల కమిషన్ లకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని పేదలకు ఇండ్ల స్థలాలకు భూములు కేటాయించమంటే పేదలు ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకుంటే అక్రమ కేసులు పెట్టిన అధికారులు ఇప్పుడు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమిని ప్రభుత్వ అధికారులు వెంటనే స్వాదీనం చేసుకోవాలన్నారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు సిపిఎం, కేవీపీఎస్ నాయకులు నెత్తి.నర్సింలు,పల్లె శ్రీనివాస్ కృష్ణ ఎల్లప్ప, పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్‌రావును పరామర్శించిన జర్నలిస్టులు



**సిద్దిపేట(నంగునూర్) నినాదం:** మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు ఇటీవల అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివారం రోజు నంగునూరు మండల జర్నలిస్టులు వడితం కిరణ్ కుమార్, పరకాల రాకేష్ ముష్మీర్ పరశురాములు, చల్లారం రాజశేఖర్ రెడ్డి, , లు మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ని పరామర్శించి తన్నీరు సత్యనారాయణ రావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

## కాలనీ అభివృద్ధికి కృషి చేస్తాను ఆశీర్వదించండి




**మహేశ్వరం నవంబర్ 2 (నినాదం) :** ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ లోని మాధవ నగర్ కాలనీ లో ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎలక్షన్ ఆఫీసర్ శంభు ప్రసాద్ విజయసేనారెడ్డి చంద్రు నాయక్ సమక్షంలో ఆదివారం రోజు గోపాల్ ముదిరాజ్ కాలనీ ప్రెసిడెంట్ గా పోటీ చేయనున్నారు నేడు ప్యానల్ నామినేషన్ వేయడం జరిగింది 9వ తారీకునాడు ఎన్నికలు నిర్వహించనున్నారు కాబట్టి మాధవ నగర్ కాలనీ వాసులు అందరు ఉదయం 9 గంటల నుండి ఒంటిగంట వరకు ఎన్నికలు నిర్వహించబడును కావున కాలనీ వాసులు మీ అమూల్యమైన ఓటు గోపాల్ ముదిరాజ్ వర్గీయులకి కి ఓటు వేసి గెలిపించగలరని కాలనీ సభ్యులందరినీ మనసారా కోరుకుంటున్నాను మరియు ఈ యొక్క వర్గ సభ్యులు లక్ష్మణ్ యాదవ్ డాక్టర్ ప్రణీత్ ఉయ్యాల యాదయ్య గౌడ్ గట్ల ఈశ్వర్ ముత్యాల పుష్పమ్మ నామినేషన్ వేయడం జరిగింది కాబట్టి ఈ ప్యానల్ కాలనీ సభ్యులందరూ కూడా ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని మనసారా పేరుపేరునా కోరుకుంటున్నాము అని అన్నారు.

## కిరాతకంగా ముగ్గురి హత్య.. ఆపై ఆత్మహత్య

### జిల్లాలో కలకలం రేపిన వైనం







**వికారాబాద్, నవంబర్ 2(నినాదం):** అతికిరాతకంగా ముగ్గరిని హత్య చేసి తాను ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం జిల్లాను ఉలిక్కి పాటుకు గురి చేసింది. జిల్లా పరిధిలోని కుల్కచర్ల మండల కేంద్రంలో ముగ్గురిని అతిదారుణంగా కొడవలితో నరికి హత్య చేసి తాను ఆత్మ హత్య చేసుకున్న సంఘటన కలకలం రేపింది. పరిగి డి ఎస్పీ కథనం ప్రకారం కుల్కచర్ల మండల కేంద్రంలో భార్య, ఇద్దరు కూతుళ్ళతో జీవినం సాగిస్తున్న యాదయ్య ఆదివారం యమకింకరుడై భార్య అలివేణి, వదిన హన్మమ్మ, కూతురు శ్రావణి, లను కొడవలితో అతి కిరాతకంగా నరికి హత్య చేసి, తాను ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన జిల్లాను ఉలిక్కి పాటుకు గురి చేసింది. పరిగి డి ఎస్పీ శ్రీనివాస్ కథనం ప్రకారం. కుల్కచర్ల మండల కేంద్రంలో యాదయ్య, ఆయన భార్య అలివేణి, కూతుళ్ళు, అపర్ణ, శ్రావణి లతో దినసరి కూలీ పనులు చేస్తూ భార్య బిడ్డలు రోజులు వెళ్ళదీస్తున్నారు. ఈ తరుణంలో వారి మధ్య మనస్పర్ధలు చోటు చేసుకున్నాయి. దీంతో వారి మధ్య సాయోధ్య కుదుర్చాలని అలివేణి సోదరి అన్మమ్మ కుల్కచర్ల చేరుకుంది. ఈ నేపథ్యంలో కోపోద్రికుడైన యాదయ్య వారిని మట్టు పెట్టాలనుకున్నాడేమో ఆదివారం తెల్లవారు జామున ముహూర్తం ఖారారు చేసుకుని కొడవలితో భార్య అలివేణి, వదిన అన్మమ్మ, కూతుళ్ళు శ్రావణి, అపర్ణలపై విరుచుకుపడి విచక్షణ రహితంగా నరికికాడు ఈ నేపథ్యంలో భార్య అలివేణి, వదిన హన్మమ్మ, కూతురు శ్రావణిలను హత్య చేశారు. అపర్ణ తప్పించుకుని పారి పారి పారిపోయింది. ఈ తంతు ముగించుకున్న యాదయ్య కూడా అదే ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మ హత్య చేసుకున్నాడు. పారి పోయిన అపర్ణ విషయాన్ని గ్రామస్తులకు తెలపడంతో గ్రామస్తులు అత్యవసర సేవలైన 100 నంబర్ కు ఫోన్ చేయడంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితులను సమీక్షించారు. ఈ ఘటనకు సంబంధించిన అసలు నిజాలు దర్యాప్తులో తెలనున్నాయి. హృదయ విధారకమైన ఈ సంఘటనపై సర్వత్రా ఆందోళన వ్యక్తమైయింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆ పన్నులను ఆదుకోవడంలోనే ఆత్మసంతృప్తి

### గాంధీనగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు



**జవహర్ నగర్, నవంబర్2 (నినాదం):** ఆ పన్నులను ఆదుకోవడం లోనే ఆత్మసంతృప్తి దాగి ఉందని పరోపకార గుణం ప్రతి ఒక్కరికి అలవాడాలని ఆ గుణమే మనిషిని ఉన్నత స్థానాలకు చేరుస్తుందని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గాంధీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. బతుకుదెరువు కోసం ఓ నిరుపేద కుటుంబం పొట్ట చేత పట్టుకొని జవహర్ నగర్ కార్పొరేషన్ పరిధిలోని గాంధీనగర్ కాలనీకి వలస వచ్చి తమ ఇద్దరి పిల్లలతో చాలీచాలని జీతంతో ముందుకు సాగుతున్న ఓ అభాగ్య యువతికి కష్టాలే కన్నీళ్లు అయ్యాయి. దీనికి తోడు మూలిగే నక్క మీద తాటిపండు పడ్డ చందంగా సంవత్సరం క్రితం భర్తను కోల్పోయిన విధి వంచిత అనితను తిరిగిరాని లోకాలకు ఆ దేవదేవుడు తీసుకెళ్లాడు. గత నెల 26వ తేదీన అనిత ఓ రోడ్డు ప్రమాదంలో మరణించింది. వీరికి ఇద్దరు పిల్లలు ఒక బాబు కార్తీక్ ఒక పాప పల్లవి, వీరి ధమనీయ పరిస్థితిని చూసి కాలనీ పెద్దలు తగు సహాయం చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు ఆదివారం పిల్లల భవిష్యత్తు కొరకై కాలనీ ప్రజలందరూ, రూ.21 500 రూపాయలు ఆర్థిక సహాయం అందించడానికి ముందుకు రావడం జరిగింది. అలాగే ఈ దయార్థ ఘటనకు స్పందించిన 2006బి 2007 వేముల గట్టు పూర్వ విద్యార్థుల బృందం తమ వంతు సహాయంగా రూ. 3500 ఆర్థిక సహాయం అందించారు. ఈ మేరకు కాలనీ సభ్యుడు నాయకం భాస్కర్ మాట్లాడుతూ అనాథలైన ఈ పిల్లలకు ఇంకా ఎవరైనా సహాయం చేయదలచుకుంటే ఈ నెంబర్ను సంప్రదించాలని కోరారు. ఫోన్ నెంబర్లు: 9948353758. మరియు 9347597435, నెంబర్లను సంప్రదించాలని కోరారు. ప్రెసిడెంట్ భాస్కర్, సతీష్, రామచంద్ర చారి ,ఎండి రజాక్, వీరస్వామి, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలు

## శివాలయంలో అన్నదానం నిర్వహించిన కాంగ్రెస్ నేతలు



**జమ్మికుంట, నవంబర్ 2 (నినాదం) :** టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలు జమ్మికుంట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. వెంకట్ పుట్టిన రోజు సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పట్టణంలోని గాంధీ చౌరస్తాలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టి టపాసులు పేల్చి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా హుజరాబాద్ నియోజకవర్గ మైనార్టీ నాయకులు ఎండి సలీం పాషా మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్న యువ నేత బల్మూరి వెంకట్ పుట్టినరోజు సందర్భంగా శివాలయంలో అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన కార్యక్రమంలో పాల్గొని సుమారు 150 నుంచి 200 మందికి అన్నదానం చేయడం జరిగిందని తెలిపారు. నీతి నిజాయితీకి మారుపేరుగా ఉంటున్న బల్మూరి నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు పొంది ప్రజా సేవ చేస్తూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓల్లాల శ్రీనివాస్ డాన్ రమేష్ తంగళ్ళ కృష్ణమోహన్ సలీం పోతుల శ్రీనివాస్ గడ్డం రమేష్ శ్రీనివాస్ కోరే సదానందం సుమ రమేష్ వంశీ రెడ్డి చింటూ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల శ్రమ దోపిడీని తగ్గించాలి

## టీఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ తామస్ రెడ్డి



**జమ్మికుంట, నవంబర్ 2 (నినాదం) :** ఆర్టీసీ సంస్థ చేస్తున్న కార్మికుల శ్రమ దోపిడీనీ తగ్గించాలనీ టీఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆర్టీసీ జేఏసీ కో కన్వీనర్ టీ తామస్ రెడ్డి అన్నారు. ఆదివారం హుజురాబాద్ బస్టాండ్లో ఆయన మాట్లాడుతూ... గతంలో కన్నా ఆర్టీసీ కార్మికుల శ్రమదోపిడి ప్రస్తుత కాలంలో పెరిగిందని ఎంతోమంది కార్మికులు అధికారుల ఒత్తిడి వల్ల మానసిక శారీరక సమస్యలతో బాధపడుతూ ఇబ్బందులు పడుతూ విధులు కొనసాగిస్తున్నారన్నారు. ఎంతోమంది డ్రైవర్లు కండక్టర్లు కార్మికులు మానసిక ఒత్తిడి వల్ల మరణిస్తున్నారని అన్నారు. గతంలో హైర్ బస్సులతో ఆర్టీసీ ప్రైవేటు పరం చేయాలని చూసినా అప్పటి ప్రభుత్వాలను కార్మిక సంఘాలు అడ్డుకోవడం ద్వారా ఆగిపోయాయని నేడు ఎలక్ట్రికల్ బస్సుల పేరుతో డిపోలే ప్రవేట్ పరం అయ్యాయని అన్నారు. లేబర్ ఆక్ట్ ప్రకారం కార్మికులు చేయవలసిన పని గంటలకన్నా ఎక్కువ పని గంటలు కార్మికులతో చేయిస్తున్న సంస్థ వారికి వేతనాలు ఇవ్వడంలో మాత్రం శ్రద్ధ చూపడం లేదన్నారు. మహాలక్ష్మి పథకం పెట్టడం ద్వారా కార్మికులకు ఒత్తిడి పెరిగిందని, మహిళల టికెట్ల డబ్బులు సంస్థకు ప్రభుత్వం ఇవ్వకపోవడం వల్ల సంస్థ తీవ్రత తీవ్రమైన నష్టాల్లో ఉందని అన్నారు. ఆర్టీసీ అధికారులు జీరో టికెట్ కాకుండా డబ్బులు ఎన్ని తెచ్చావు ఎందుకు తేవడం లేదు అంటూ కండక్టర్లను ఒత్తిడి చేయడం వల్ల వారు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జేఏసీ చైర్మన్ టి ఎస్ సింగ్ వేల్పుల ప్రభాకర్ మార్తా రవీందర్ ఆగయ్య సమ్మిరెడ్డి వెంకట్రెడ్డి రాజమౌళి సారయ్య జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా 9వ రాష్ట్ర ఐఎంఏ రాష్ట్ర సదస్సు

## రాష్ట్ర ఐఎంఏ అధ్యక్షుడిగా డా.పి. కిషన్ ప్రమాణ స్వీకారం



**కరీంనగర్, నవంబర్ 2(నినాదం):** కరీంనగర్‌లోని వీ కన్వెన్షన్ లో ఆదివారం నిర్వహించిన 9వ రాష్ట్ర ఐఎంఏ (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) వైద్య సదస్సు ఘనంగా ముగిసింది. ఈ సదస్సుకు రాష్ట్రం నలుమూలల నుంచి 900 మందికి పైగా వైద్యులు, వైద్య విద్యార్థులు హాజరయ్యారు. సదస్సులో భాగంగా వివిధ వైద్య అంశాలపై విశేషమైన సైంటిఫిక్ సెషన్లు నిర్వహించిన ట్లు సదస్సు సైంటిఫిక్ ఇన్‌చార్జ్ డాక్టర్ విద్యాసాగర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ, సమాజ అభ్యున్నతికి వైద్యులు అందిస్తున్న సేవలు అపూర్వమైనవని కొనియాడారు. రోగి ఎవరో అని కాకుండా, మనిషిని కాపాడే వృత్తి వైద్య వృత్తి అని పేర్కొన్నారు. ఈ సదస్సుకు కరీంనగర్ పట్టణం ఆతిథ్యమి వ్వడం జిల్లాకు గర్వకారణం అన్నారు. వైద్యులు సేవాభావం, నైతికతను కాపాడుకుంటూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సదస్సులో ఆధునిక వైద్యంపై చర్చలు, క్యాన్సర్ నిర్ధారణ, నివారణ, తాజా చికిత్సా పద్ధతులపై డాక్టర్ నిషిత్, డాక్టర్ వసంతకుమారి, డాక్టర్ చిన్ని నాయక్ ప్రసంగించారు. ఆధునిక ఎండోస్కోపీ విధానాలపై డాక్టర్ రమేష్, డాక్టర్ రిషిత్, డాక్టర్ రోహన్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కరీంనగర్‌లో అత్యాధునిక వైద్య సేవల విస్తరణపై డాక్టర్ ప్రదీప్, డాక్టర్ సంజయ్, డాక్టర్ కిరణ్ వివరించారు. నూతన కమిటీ ఎన్నిక సదస్సు అనంతరం ఐఎంఏ రాష్ట్ర నూతన కమిటీ బాధ్యతలు స్వీకరించింది. రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రముఖ మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ కిషన్, ఉపాధ్యక్షుడిగా డాక్టర్ ఎం.ఎల్.ఎన్. రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఐఎంఏ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ దిలీప్ భానుశాలి విచ్చే శారు. వారు సదస్సు నిర్వాహణను అభినందించారు. ఆర్గనైజింగ్ కోశా ధికారి డాక్టర్ విజయ్ సదస్సు వివరాలను వెల్లడించారు. కరీంనగర్‌కు ఈ గౌరవం దక్కడంపై జిల్లా ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ ఆకుల శైలజ, కార్యదర్శి డాక్టర్ మహేష్ బాబు, సీనియర్ వైద్యులు డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి, డాక్టర్ భాగ్యరెడ్డి నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. సదస్సుకు 900 మందికి పైగా హాజరైనట్లు కరీంనగర్ ఐఎంఏ కోశాధికారి డాక్టర్ నీలిమ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ వైద్యులు పాల్గొన్నారు.

# వాట్సాప్ స్టేటస్ తెచ్చిన తంటా

## సీఎం, ప్రభుత్వ విప్ ఫొటోతో క్యాప్షన్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న వైనం



**వేములవాడ, నవంబర్ 02 (నినాదం) :** ఇటీవలి కాలంలో కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు తీరు చూస్తుంటే పేరుకు మాత్రమే ప్రభుత్వ కొలువు...డ్యూటీ అంతా సోషల్ మీడియాలోనే అన్న చందంగా తయారైంది. మొన్నటికి మొన్న రాజన్న సిరిసిల్ల జిల్లా అధికారి ఒకరు ప్రభుత్వ విప్ ను టార్గెట్ చేస్తూ సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసిన ఒక పోస్ట్ ఏకంగా ఆయన పదవికే ఎసరు తెచ్చి పెట్టింది. దీనిపై ప్రజల్లో తీవ్ర చర్చ కొనసాగింది. అప్పటి జిల్లా కలెక్టర్ సదరు ఉద్యోగిని విధుల నుండి తప్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పుడిప్పుడే ఆ సంఘటన గురించి ప్రజలు మరిచిపోతున్న తరుణంలో మరో ఉద్యోగి అదే బాట పట్టడం విశేషం.. గత జిల్లా అధికారి షేర్ చేసిన పోస్ట్ ప్రభుత్వ విప్ ను టార్గెట్ చేసినట్లు ఉంటే ఈ ఉద్యోగి ఏకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రభుత్వ విప్ ఇద్దరికీ సంబంధించిన ఫోటోను ఏకంగా తన స్టేటస్ లో పెట్టడమే కాకుండా దానికి జోడించిన క్యాప్షన్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలానికి చెందిన ఓ పంచాయతీ కార్యదర్శి తన వాట్సప్ స్టేటస్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లు పీఠాధిపతి శ్రీ విధుశేఖర భారతి స్వామివారి ముందు కింద కూర్చున్న ఫోటో షేర్ చేశాడు. అయితే ఆ ఫోటో తో పాటు స్టేటస్ లో సదరు ఉద్యోగి పెట్టిన క్యాప్షన్ కు సంబంధించిన ఫోటో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ప్రభుత్వ ఉద్యోగులు తమ ఉద్యోగ ధర్మాన్ని విస్మరిస్తూ సోషల్ మీడియాలో యాక్టీవ్ గా ఉండడం పట్ల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగులు తమ విధులను వదిలి సోషల్ మీడియాలో యాక్టీవ్ గా అనడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు కింది స్థాయి ఉద్యోగులపై దృష్టి సారించక పోవడం వలనసంఘటనలు చోటు చేసుకుంటున్నాయన్నారు.

## హరీష్ రావును పరామర్శించిన

# మాజీ ఎంపీపీ దంపతులు



**జమ్మికుంట, నవంబర్ 2 (నినాదం) :** రాష్ట్ర మాజీ మంత్రి టిఆర్ఎస్ నాయకులు తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు ఇటీవల మృతి చెందగా ఆదివారం హైదరాబాదులోని వారి నివాసంలో సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన వీణవంక మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి దంపతులు. ఇటీవల అనారోగ్యంతో సత్యనారాయణ రావు మృతిచెందగా ఆదివారం హరీష్ రావు నివాసానికి చేరుకొని ఆయనను పరామర్శించి సత్యనారాయణ రావు చిత్రపటం వద్ద ఘన నివాళులు అర్పించిన మాజీ ఎంపీపీ దంపతులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యనారాయణ రావు మృతి బాధాకరమని అందరితో ఎంతో ఆప్యాయంగా మాట్లాడే వ్యక్తి అకస్మాత్తుగా మృతి చెందడం జీర్ణించుకోలేని విషయమని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు.

## శుభకార్యానికి హాజరైన ఎమ్మెల్యే

# డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



**జమ్మికుంట, నవంబర్ 2 (నినాదం) :** కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదివారం జమ్మికుంట పట్టణంలోని ఇందు శ్రీ గార్డెన్లో జరిగిన శుభకార్యానికి హాజరై చిన్నారి ఆరాధ్యను ఆశీర్వదించారు. కాంగ్రెస్ పార్టీ ఇల్లంతకుంట మండల మహిళా అధ్యక్షురాలు కోడం రజిత శ్రీనివాస్ దంపతుల కుమార్తె ఆరాధ్య నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే సత్యనారాయణ. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ మండల అధ్యక్షులు పరశురామారావు జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు సాయిని రవి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి మార్కెట్ నాయినేని రాజేశ్వరరావు పాల్గొన్నారు.

## వధూవరులను

# ఆశీర్వదించిన బిజెపి నాయకులు



**జమ్మికుంట, నవంబర్ 2 (నినాదం):** బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ గుత్తికొండ రాంబాబు వివాహ రిసెప్షన్ ఆదివారం ఇళ్ళందకుంట మండలంలోని చిన్నకోమటి పల్లి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ సమీపంలో జరిగింది. ఈ శుభ కార్యక్రమానికి బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, ఇల్లందకుంట మండల బిజెపి మాజీ అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, జమ్మికుంట పట్టణ బీజేపీ మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్ మరియు బీజేపీ నాయకులు కలాల సంజీవ రెడ్డి,జంగం సమ్మయ్య,, బక్కతట్ల రాకేష్ ,అన్నాడి తిరుపతి,శ్రీపతి శ్రీకాంత్ తదితరులు హాజరై వధూవరులను ఆశీర్వ దించారు.

## జయప్రదంగా ముగిసిన శ్రీచైతన్య స్కాలర్షిప్ టెస్ట్



**కరీంనగర్, నవంబర్ 2(నినాదం):** కరీంనగర్లో ప్రసిద్ధిగాంచిన ఇంటర్మెడియేట్ విద్యాసంస్థల ఐఐటి, నీట్ అకాడమీ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులలో ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఆదివారం రోజు న నిర్వహించిన స్కాలర్షిప్ టాలెంట్ టెస్ట్-2025 రు రికార్డుసంఖ్యలో 12519 విద్యార్థులు నమోదు చేసుకొని హాజరయ్యారు. శ్రీచైతన్య విద్యాసంస్థలకు చెందిన పది కళాశాలలో ఈ పరీక్షను అత్యధిక నమోదు శాతంతో విజయవంతంగా నిర్వహించారు. పరీక్ష వ్రాసిన విద్యార్థులకు శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత రమేష్ రెడ్డి అభినందనలను తెలియచేశారు.

## అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో

# ఘన విజయం సాధించిన కర్ర రాజశేఖర్ ప్యానల్

**ఛాతికిల పడ్డ గడ్డం విలాసరెడ్డి ప్యానల్**

**ఒక్క డైరెక్టర్ కూడా గెలువలేని పరిస్థితి**

**బిసి సంఘాలు, పార్టీలకు అతీతంగా బిసి నాయకుల మద్దతు**

**రాజశేఖర్ ప్యానల్ కు అభినందనలు తెలిపిన ప్రముఖులు**



**కరీంనగర్, నవంబర్ 2(నినాదం)** అర్బన్ బ్యాంక్ ఎన్నికల లో విజయం సాధించిన కర్ర రాజశేఖర్ ప్యానల్ విజయ దుందుబి మోగించింది కని విని ఎరగాని విజయం సాధించింది. గత అనుభవం తో రాజశేఖర్ అంగు అర్భటాం లేకుండా నేరుగా ఓటర్లను కలవడం. బిసి సామాజిక వర్గం అంత పార్టీలకు అతితంగా మద్దతూ ఇచ్చారు. కేంద్ర మంత్రి సంజయ్, ఎంఎల్ ఏ గంగుల మాజీ మేయర్ సునీల్ రావు లాంటి నాయకులు, మంత్రి పొన్నం ఆశీస్సులు కూడా మద్దతూ తెలిపినట్లు తెలుస్తుంది దీనితో విజయం సులభతరం అయింది.. ఏదైనా గతంలో అర్బన్ బ్యాంక్ డైరెక్టర్, చైర్మన్ గా చేయడం తో రాజశేఖర్ కు కలిసివచ్చింది అర్బన్ బ్యాంక్ ఎన్నికలలో ఒకే పార్టీకి చెందిన ముగ్గురు మూడు ప్యానల్ లను ఏర్పచుకొని పోటీ చేయగా, ఇంచార్జి పాలన లో వున్నా గడ్డం విలాస్ రెడ్డి ప్యానల్ గోరంగా విఫలం అవగా ప్రతిష్టహత్మంగా తీసుకొని నిర్మల భోరోసా ప్యానల్ ఏర్పార్చుకొని పోటీ చేసిన వెలిచాల రాజేందర్ రావు ప్యానల్ బొక్కబోర్లా పడింది కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేము ప్యానల్ ప్రకటించలేదు అని పార్టీ అధ్యక్షులు చెప్పిన కతారు చేయకుండా మేమే కాంగ్రెస్ ప్యానల్ అంటూ బహిరంగానే చెప్పుకుంటూ మంత్రుల ఆశీస్సులు మా ప్యానల్ కూ మద్దతు ఉన్నది అని బ్యాంక్ ఎలక్షన్ ను పార్లమెంట్, ఏంఎల్ఏ ఎలక్షన్ హైపు తీసుకొని వచ్చి ఓటర్లను ప్రభావితం చేసిన వెలిచాల బ్యాంక్ ఎలక్షన్ వ్యాపారంగా మార్చినాడు దానితో ఓటర్ల లో అయ్యామయం నెలకొన్నది ఎలాగైనా గెలిచి పార్టీ అధిష్టానం దృష్టిలో మార్కులు సంపాదించి జిల్లా డిసిసి అధ్యక్షులుగా పదవి పొందాలని అయన స్థాయి కి సంబంధం లేని, ఒక కార్పొరేటర్ లాగ అన్ని తనై నడిపించిన వెలిచాల నవ్వేటోని ముందర బొక్కబోర్లా పడ్డాడు, గెలిచిన కర్ర రాజశేఖర్ ప్యానల్ బ్యాంక్ అభివృద్ధికి నిజాయితీగా కృషి చేయాలని కోరుకుంటున్నా బ్యాంక్ ఓటర్లు, సిబ్బంది, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## కిస్నా డైమండ్ గోల్డ్ జ్యువెలరీ

# షోరూమ్ ప్రారంభం

**ప్రారంభోత్సవ ఆపర్‌గా వజ్రాల ఆభరణాల మేకింగ్ ఛార్జీలపై 75శాతం వరకు తగ్గింపు**

**హరి కృష్ణ గ్రూప్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ ఘనశ్యామ్ ధోలాకియా**



కరీంనగర్, నవంబర్ 2(నినాదం) తెలంగాణలో తమ 5వ ప్రత్యేక షోరూమ్‌ను కరీంనగర్ లోని గౌరీశెట్టి కాంప్లెక్స్ వావిలాలపల్లిలో ఘనంగా ప్రారంభించినట్లు కిస్నా డైమండ్ అండ్ గోల్డ్ జ్యువెలరీ వెల్లడించింది. ఈ ప్రారంభోత్సవానికి హరి కృష్ణ గ్రూప్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ ఘనశ్యామ్ ధోలాకియా హాజరయ్యారు.,ఈ ప్రారంభోత్సవాన్ని వేడుక జరుపుకోవడానికి, వజ్రాల ఆభరణాల మేకింగ్ ఛార్జీలపై 75శాతం వరకు తగ్గింపు బంగారు ఆభరణాల మేకింగ్ ఛార్జీలపై శాతం వరకు తగ్గింపును కిస్నా అందిస్తోంది, అలాగే ఐసిఐసిఐ బ్యాంక్ క్రెడిట్, డెబిట్ కార్డులపై అదనంగా 5శాతం. తక్షణ తగ్గింపును అందిస్తోంది. కిస్నా ప్రత్యేక షాప్ విన్ ప్రచారాన్ని కూడా నిర్వహిస్తోంది, ఇక్కడ వినియోగదారులు వజ్రాలు , బంగారు ఆభరణాల కొనుగోలుపై 1000కు పైగా స్కూటర్లు , 200 కు పైగా కార్లను గెలుచుకునే అవకాశం ఉందన్నారు.హరి కృష్ణ గ్రూప్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ ఘనశ్యామ్ ధోలాకియా మాట్లాడుతూ,తెలంగాణ మాకు బలమైన , అభివృద్ధి చెందుతున్న మార్కెట్. రాష్ట్రంలో మా 5వ ప్రత్యేక షోరూమ్‌తో, కిస్నా తమ లక్ష్య కేంద్రీకృత రిటైల్ విస్తరణ, వ్యూహాన్ని కొనసాగిస్తోంది, భారతదేశ వ్యాప్తంగా ప్రతి కీలక ప్రాంతంలో తమ కార్యకలపాల ఉనికిని నిర్ధారిస్తుంది. భారతదేశం లోని ప్రతి మహిళకు వజ్రాభరణాలను అందుబాటులోకి తీసుకురావడానికి, కోరదగినదిగా చేయడానికి మేము మా ప్రయాణాన్ని కొనసాగిస్తున్నందున, ఇది మా లక్ష్యమైన 'హర్ ఘర్ కిస్నా'కి మమ్మల్ని మరింత దగ్గర చేస్తుంది.. అని అన్నారు. కిస్నా డైమండ్ గోల్డ్ జ్యువెలరీ సీఈఓ శ్రీ పరాగ్ షా మాట్లాడుతూ కిస్నా యొక్క పరిధిని కరీంనగర్‌కు విస్తరించడానికి మేము సంతోషిస్తున్నాము. ప్రత్యేక సందర్భాలలో మాత్రమే కాదు, ప్రతి రోజు, ప్రతి మహిళ ప్రయాణంలో వజ్రాల ఆభరణాలను ఒక భాగంగా చేయడమే మా లక్ష్యం అని అన్నారు. కిస్నా యొక్క ప్రత్యేక బ్రాండ్ అవుట్‌లెట్ భాగస్వాములు, సాయి వరుణ్ గౌరిశెట్టి సాయి కృష్ణ నార్లా మాట్లాడుతూ,కిస్నా యొక్క విశ్వసనీయ పనితనం. సొగసైన కలెక్షన్ లను కరీంనగర్‌కు తీసుకురావడానికి మేము సంతోషిస్తున్నాము.,సమాజానికి తిరిగి ఇవ్వడంలో కిస్నా నిబద్ధతకు అనుగుణంగా, బ్రాండ్ ప్రారంభ కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది. నిరుపేదలకు ఆహార పంపిణీ, మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో షోరూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

# ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం

**నగునూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజలో పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, నవంబర్ 2(నినాదం):** ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. కరీంనగర్ రూరల్ మండలం నగునూరు లో ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం పై ఆర్థిక భారం పడ్డప్పటికీ నియోజకవర్గానికి మూడు వేల అయిదువందల ఇండ్లు కట్టిస్తున్నామని అంతేగాక మిగిలిన అర్హత గల లబ్ధిదారులకు కూడా విడుతల వారీగా ఇండ్లు నిర్మించి ఇస్తామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. సాయిల్ల మౌనికా మహేష్ ఇంటికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి లక్ష్మణ్ మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిల్ల రాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్లపల్లి శేఖర్,ముద్దసాని యాదగిరి,బత్తిని శ్రీనివాస్,కొత్తకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న దిలీప్

## గాయపడ్డ వానరానికి సిపిఆర్



**జమ్మికుంట, నవంబర్ 2 (నినాదం)** ఆపదలో ఉన్న ఓ వానరానికి యువకుడు సిపిఆర్ చేసి ప్రాణాలను నిలబెట్టాడు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పద్మశాలి వీధికి చెందిన మొలుగు దిలీప్ అనే యువకుడు ఓ వానరం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురై అపస్మారక స్థితిలో ఉండగా వెంటనే స్పందించి సిపిఆర్ చేసి ఆ వానరాన్ని బ్రతికించాడు. వెటర్నరీ వైద్యుని వద్దకు తీసుకెళ్లి తగిన చికిత్స అందించి వానరాన్ని బతికించడంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఆపదలో ఎవరన్నా అడగకుండానే స్పందించే గుణం ఉన్న దిలీప్ నోరులేని ఒక వానరానికి సైతం సిపిఆర్ చేసి తన ప్రాణాలను కాపాడారు. తన వార్డులో ఎవరికి ఏ కష్టం వచ్చినా అన్నగా నేను ఉన్నాను అంటూ శుభకార్యమైన ఆశుభకార్యమైన వారికి అండగా నిలబడి ఆ కార్యక్రమాన్ని పూర్తి చేయడం దిలీప్ కు మొదటి నుండి అలవాటు. ప్రతి ఇంటికి ఒక కొడుకు లాగా దిలీప్ సేవలను అందిస్తూ అందరివాడుగా నిలిచాడు.

# నూతల శ్రీనివాస్‌కు ఘన సన్మానం

## బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు



జమ్మికుంట, నవంబర్ 2 (నినాదం) హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన నూతన శ్రీనివాస్ (అడ్వకేట్) ను ఆదివారం జమ్మికుంట లోని అతని స్వగృహంలో బిజెపి నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, జమ్మికుంట పట్టణ బిజెపి మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్ గార్లు మాట్లాడుతూ నుతాల శ్రీనివాస్ న్యాయ వృత్తిలో తనను నమ్ముకొని న్యాయం కోసం వచ్చే పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా న్యాయం వైపు కొట్లాడుతాడనే మంచి పేరున్న వ్యక్తి శ్రీనివాస్ అని బీజేపీ నాయకులు కొనియాడారు. చదువుకునే రోజుల్లో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్‌లో వివిధ బాధ్యతలల్లో పనిచేసి విద్యార్థుల సమస్యల కోసం ఉద్యమించాడని,బీజేపీలో కూడా అనేక బాధ్యతలు నిర్వర్తించి పార్టీ పటిష్టతకు కృషి చేశాడని బీజెపి నాయకులు కితాబిచ్చారు. 2021లో జరిగిన హుజురాబాద్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వ నిరంకుశానికి వ్యతిరేకంగా ఈటల రాజేందర్ గారికి అండగా నిలబడ్డాడని,అనాడు బిఆర్ఎస్ ప్రభుత్వం అతనిపై అక్రమంగా కేసులు పెట్టినా కూడా భయపడకుండా న్యాయం వైపు నిలబడి బీజేపీ గెలుపు కోసం కృషి చేసిన వ్యక్తి నుతాల శ్రీనివాస్ అని గుర్తు చేశారు. జమ్మికుంట పట్టణంలో కూడా నూతన కోర్టు ఆవశ్యకత ఉందని, అతని నాయకత్వంలో అది కూడా నెరవేరుతుందననే ఆశాభావాన్ని బీజేపీ నాయకులు వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో శ్రీనివాస్ మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షించారు.

# వృద్ధాశ్రమంలో ఎమ్మెల్సీ బల్మూరి జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, నవంబర్ 2 (నినాదం):** టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్ పుట్టినరోజు సందర్భంగా ఇల్లంతకుంట లోని శ్రీరామ సాయి మానవసేవ చారిటబుల్ ట్రస్టు లో వృద్ధులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబాజీ నాగరాజు మాట్లాడుతూ, "వెంకట్ అన్న యువతకు పేదలకు సహాయం చేసే గొప్ప మనసున్న వ్యక్తి. ఆయనకు ఇల్లంతకుంట శ్రీరాముల వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు చేపట్టాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం" అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సామల వెంకట్ రెడ్డి సుంకరి శ్యామ్, బొమ్మినేని అజయ్, మాచర్ల వినయ్, దొమ్మటి రాము విష్ణు మహేందర్ ప్రవీణ్ శివ పంజాల గణేష్ శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలైట్ హెూటల్‌ను ప్రారంభించిన నటి క్యాథరిన్ ట్రెసా



**కరీంనగర్ , నవంబర్02(నినాదం):** తెలంగాణలో తమ నూతన హెూటల్ బ్రాంచ్ ను కరీంనగర్ వద్ద రేకుర్తి రోడ్ లో ఘనంగా ప్రారంభించినట్లు ఏ యూనిట్ ఆఫ్ ఎల్లో సాఫ్ఫైర్ హెూటల్ వెల్లడించింది. ఈ ప్రారంభోత్సవానికి ప్రముఖ నటి రెజీనా కాసాండ్రా ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా నటి రెజీనా కాసాండ్రా మాట్లాడుతూ కరీంనగర్లో ఎలైట్ హెూటల్ ను ప్రారంభించడం పట్ల తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ అత్యాధునిక ,ఉన్నత స్థాయి పరిమాణాలతో హెూటల్ ను రెస్టారెంట్ ను రుచికరమైన భోజనం అందించడం యొక్క ప్రాముఖ్యతను చెప్పింది. అలాగే కరీంనగర్ స్మార్ట్ సిటీ కి రావడం చాలా సంతోషంగా ఉంది ని అని తెలిపింది. అలాగే యూనిట్ ఆఫ్ ఎల్లో స్యాఫ్ఫైర్ గ్రూప్ వ్యవస్థాపకుడు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ గోలి ప్రవీణ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## కర్ర రాజశేఖర్ ప్యానల్‌ను

# అభినందించిన మాజీ మేయర్



**కరీంనగర్, నవంబర్ 2(నినాదం):** కరీంనగర్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ పాలక మండలి ఎన్నికల్లో కర్ర రాజశేఖర్ ప్యానెల్ ఘన విజయం పొందిన సందర్భంగా వారి ప్యానెల్ విజయానికి సహకరించిన మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావును తన గృహమునందు కలిసి ధన్యవా దాలు తెలుపడం జరిగింది. ఈ క్రమంలో కర్ర రాజశేఖర్‌కు స్వీట్ తినిపించి శాలువాతో సత్క రించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు, మాజీ ఎంపీపీ వాసాల రమేష్ ..నిన్న జరిగిన కరీంనగర్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ పాలక మండలి ఎన్నికల్లో విజయవంతులైన ఉయ్యాల ఆనంద్ వారి విజయానికి కృషిచేసిన మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ను తన గృహం నందు కలిసి కృతజ్ఞత తెలుపడం జరిగింది. ఈ క్రమంలో మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ఉయ్యాల ఆనంద్‌కి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉయ్యాల ఆనంద్ కుమారులు తదితరులు పాల్గొన్నారు..

సెక్షన్ ఆఫీసర్ మృతికి కారణమైన

# డిఎఫ్ఓ ఎఫ్‌డిఓలను సస్పెండ్ చేయాలి

ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఫుల్ సింగ్ నాయక్



**మహదేవపూర్ నవంబర్ 2,(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండల అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ జాలింషా మృతికి కారణమైన డిఎఫ్ఓ నవీన్ రెడ్డి, ఎఫ్డిఓ సందీప్ రెడ్డి లను వెంటనే సస్పెండ్ చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఫుల్ సింగ్ నాయక్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఆదివారం మహదేవపూర్ ప్రెస్ క్లబ్ ఆవరణలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డీఎఫ్ఓ నవీన్ రెడ్డి, ఎఫ్డిఓ సందీప్ రెడ్డిలు పలిమెల సెక్షన్ ఆఫీసర్ జాలింషాపై మానసికంగా ఆర్థికంగా ఒత్తిడి చేసి హత్య చేశారని ఆరోపించారు. ఆయన మృతికి కారకులైన డి ఎఫ్ ఓ , ఎఫ్డిఓలపై అట్రాసిటీ కేసు నమోదు చేసి వారిని విధుల నుంచి తొలగించాలని, సెక్షన్ అధికారి కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం తో పాటు ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఓ రైతు పోడు చేయాలని ఉద్దేశంతో 22 చెట్లను నరికి వేయగా శిక్షణ అధికారిపై ఉన్నతాధికారులు 80 వేల రూపాయల జరిమానా వేశారని, అంతేకాకుండా అతన్ని సస్పెండ్ చేస్తానని బెదిరించారని ఆయన అన్నారు. అటవీ శాఖలో ఈ ఇద్దరి అధికారులు గిరిజన అధికారులపై చిన్న చూపు చూస్తున్నారని ఈ ఇద్దరి అధికారుల ఒత్తిడి వల్ల గోండు ఆదివాసీ తెగకు చెందిన సెక్షన్ అధికారికి మానసిక హత్యకు కారణమయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. కాళేశ్వరం పుష్కరాల సమయంలో అటవీ శాఖకు ప్రభుత్వం 30 లక్షల రూపాయలు కేటాయించగా డీఎఫ్ఓ ఐదు లక్షల రూపాయలు పనిచేయించి 25 లక్షలు స్వాహా చేశాడని, టైగర్ స్కీం క్రింద జిల్లాకు 20 లక్షల నిధులు కేటాయించగా ఐదుగురు వాచర్ల ను నియమించాల్సి ఉండగా ఎటువంటి నియామకాలు జరుపకుండానే ఆ నిధులను సైతం స్వాహా చేశాడని , జిల్లాలో అటవీ శాఖకు చెందిన తొమ్మిది రేంజ్ కార్యాలయాలు ఉన్నాయని ఎండాకాలంలో ఫైర్ స్కీం కింద ఒక్కో రేంజ్ కు నాలుగు లక్షలు ప్రభుత్వం కేటాయించగా ఒక్కో రేంజిలో ఒక జీవు ఐదుగురు వాచర్లను నియమించాల్సి ఉండగా అట్టి నియమకాలు లేకుండానే తొమ్మిది రేంజ్ కార్యాలయాల్లో డిఎఫ్ ఆధ్వర్యంలో నిధులను మింగేసారని పేర్కొన్నాడు. కాటారం వద్ద ఫారెస్ట్ చెక్ పోస్ట్ గత సంవత్సరం ఒక లారీకి 50 రూపాయలు తీసుకుంటుండగా ఈ డి ఎఫ్ ఓ వచ్చిన తర్వాత లారీకి 200 చొప్పున ఎటువంటి లెక్క పత్రం లేకుండా వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ ఇద్దరి అధికారులపై విజిలెన్స్ అధికారులతో సమగ్ర విచారణ జరిపించి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పలువురు గిరిజన నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని ఓర్వలేక అర్థరహితమైన ఆరోపణలు



**కోదాడ( నినాదం):** కోదాడ నియోజకవర్గంలో మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ అర్థరహితమైన ఆరోపణలు చేస్తున్నారని, మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి లను విమర్శించే స్థాయి బొల్లం మల్లయ్య యాదవ్ కు లేదని కోదాడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు అన్నారు ఆదివారం తన నివాసంలో మంత్రి ఉత్తం ఎమ్మెల్యే పద్మావతి లపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన నిరాధార అసత్య ఆరోపణలను ఖండిస్తూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎమ్మెల్యేగా ఉండే ఐదు సంవత్సరాల పాటు నియోజకవర్గంలో ల్యాండు సాండ్ లిక్కర్ దందా లపై కమిషన్లు బహిరంగంగా తీసుకున్నది ఎవరో కోదాడ ప్రజలందరికీ తెలుసు అన్నారు. కోదాడ నియోజకవర్గంలో జరిగిన అవినీతిపై అభివృద్ధిపై తాము చర్చలకు సిద్ధమేనని టైం ప్లేస్ డిసైడ్ చేసుకోవచ్చని సవాలు విసిరారు. అవినీతి పై మాట్లాడుతున్న మీరు దొంగే దొంగ అన్న చందంగా ఉందని ఎద్దేవ చేశారు. విమర్శలు మాని జరుగుతున్న అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# అడవిని నరికేస్తాం...అడ్డువస్తే అంతు చూస్తాం..?

అటవీ గ్రామాల్లో
భారీగా పోడు
క్రింది స్థాయి సిబ్బందిపై
ఉన్నతాధికారుల పోరు
ఆవేదనలో అటవీశాఖ సిబ్బంది





**మహాదేవపూర్ అక్టోబర్ 2, (నినాదం):** జయశంకర్ భూపాల పల్లి జిల్లా పలిమెల మండలంలో వేల ఎకరాల్లో పోడు చేస్తున్నారు. అడవిని నరికేస్తాం... అడ్డు వస్తే అంతు చూస్తామంటూ అటవీ గ్రామాల ప్రజలు అడవిని నరుకుతూ అటవీ శాఖ అధికారులకు బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆ శాఖలో చర్చ కొనసాగుతుంది. ఓవైపు ఉన్నతాధికారులు కిందిస్థాయి సిబ్బందిపై పోడు చేస్తుంటే మీరేం చేస్తున్నారంటూ ఒత్తిడి పెంచుతుండటం మరోవైపు పోడు చేస్తున్న వ్యక్తులు అటవీశాఖ సిబ్బందిని బెదిరిస్తుండటం వల్ల ఆత్మ రక్షణలో శాఖ సిబ్బంది ఏం చేయాలో తెలియక ఒత్తిడితో ఉద్యోగాన్ని చేస్తున్నామని ఆ శాఖలో పలువురు ఆవేదనతో ఉన్నట్లు చర్చ కొనసాగుతుంది. అసలే మారుమూల అటవీ మండలమైన పలిమెల మండలంలో ఉద్యోగం చేయడం అంటే అధికారులు బెదిరిపోతున్నారు. రాత్రింబవళ్లు ఈ మండలంలో ఉద్యోగం చేయాలంటే ఏ సమయంలో ఏం జరుగుతుందోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని లెంకల గడ్డలో సుమారు 40 నుండి 50 ఎకరాల పోడు జరిగితే అటవీశాఖ అధికారులు పోలీసుల సహాయంతో గ్రామంలోకి వెళ్తే కొంతమంది వ్యక్తులు తిరగబడడంతో వెను తిరిగి వెళ్లిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఓవైపు ఉన్నతాధికారులు పోడుపై క్రింది స్థాయి సిబ్బందిపై కఠినంగా వ్యవహరిస్తుండటం వల్ల ఆ శాఖ సిబ్బంది తీవ్ర ఆందోళనకు గురవుతున్నట్లు కొంతమంది అధికారులు ఈ ఒత్తిడిని తట్టుకోలేకపోతున్నామని బహిరంగంగానేచర్చించుకుం టున్నారు

**ఎవరి అండతో పోడు చేస్తున్నారు..?**

మండలంలో ఎన్నడు లేని విధంగా పగలు రాత్రి అనే తేడా లేకుండా అటవీ గ్రామాల ప్రజలు యంత్రాల సహాయంతో పోడు చేస్తున్నారు. లెక్కలగడ్డ అటవీ ప్రాంతంలో జరిగిన పోడుపై పోలీసుల సహాయంతో పోడు చేసిన వారి వద్దకు వెళ్లిన అటవీ శాఖ సిబ్బందిపై తిరగబడటంతో వెనక్కి వెళ్లినట్లు సమాచారం. ఎవరి అండ చూసుకొని పోడు చేస్తున్నారు తెలియక, పోలీసుల సహాయం తీసుకున్న తిరగబడటంతో అటవీశాఖ అధికారులు ఏం చేయాలో పోలు పోక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పలిమెల పోలీస్ స్టేషన్లో అటవీ శాఖ అధికారులు ఫిర్యాదు చేయగా పోలీసులు సైతం ఎలాంటి చర్యలు తీసుకోకుండా స్తబ్దంగా ఉండటం పట్ల పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ అటవీ మండలంలో ఉద్యోగం కత్తి మీద సాములా మారి తలనొప్పులకు గురి చేస్తుందని కొంత మంది ఉద్యోగస్తులు తీవ్ర ఆందోళన చెందుతూ ఉండటం గమనార్హం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పటిష్ట చర్యలు తీసుకుంటే తప్ప పోడు ఆగదనే విషయం తేటతెల్లమవుతుంది.

# డిజిటల్ పద్ధతిలో జనగణన నమోదు

కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ ప్రతినిధి నవంబర్ 2(నినాదం):** 2027- జనగణన ముందస్తు కార్యక్రమాన్ని జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లను ఆదేశించారు. ఆదివారం తిప్ప ర్తి మండలం లో జన గణన పై 2027 జనాభా లెక్కల సేకరణ లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో 3 ప్రాంతాలలో ముందస్తు గణన కార్యక్రమాన్ని పైలట్ పద్ధతిలో చేపట్టేందుకు ఎంపిక చేయగా, పట్ట ణ ప్రాంతంలో జిహెచ్ఎంసి, గ్రామీ ణ ప్రాంతంలో నల్గొండ జిల్లాలోని తిప్పర్తి మండలం, గిరిజన ప్రాంతం లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలు ఉన్నాయి. ఇందులో భాగంగా తిప్పర్తి మండలం లోని మామిడాల, ఇండ్లూ రు, సర్వారం, తిప్పర్తి ,జంగారెడ్డి గూడెంలలో జనగణన చేయనున్నారు. ఇందుకుగాను 35 మంది ఎన్యుమరేటర్లు, 6 మంది సూపర్వైజర్లకు ఉద్దేశించి తిప్పర్తి రైతు వేదిక లో ఆదివారం నుండి 3 రోజుల పాటు నిర్వహించే శిక్షణ కార్యక్ర మాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదివారం ప్రారంభించారు. తొలి సారిగా డిజిటల్ పద్ధతిలో జనగణన నిర్వహిస్తున్నందున ఎలాంటి తప్పులు లేకుండా నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు వస్తే రాష్ట్ర స్థాయికి ఈ సమస్యలను తీసు కువెళ్లడం ద్వారా సరిచేసుకునేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ ముం దస్తు జనగణన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 10 నుండి 15 వరకు పైన పేర్కొన్న 5 గ్రామాలలో ఎన్యుమరేటర్లు ఇండ్లకు వెళ్లి మొబైల్ యాప్ లో ఇండ్లను మ్యాపింగ్ చేయడం జరుగుతుంది. అనంతరం ఈనెల 15 నుండి 30 వరకు ఇంటింటికి వెళ్లి నిర్దేశించిన ప్రొఫార్మాలో డిజిటల్ విధానంలో జనాభా లెక్కలను పూర్తి వివరాలతో సేకరించడం జరుగుతుంది. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రాష్ట్ర గణాంక శాఖ జెడి లాజరస్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, తాసిల్దార్ రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ అధ్యక్షుడిగా పీక కిరణ్



**మహా ముత్తారం నవంబర్ 2, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండలంలో అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ అధ్యక్షునిగా పీక కిరణ్ ఎన్నికయ్యారు. ఆదివారం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు రామగిరి రాజు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆయా కుల సంఘాల నాయకులు పూలమాలవేసి సమావేశం నిర్వహించుకున్నారు. భవన సముదాయ నిర్మాణానికి నిధులు మంజూరు కై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి సాధించుకోవాలని తీర్మానించుకున్నారు. అనంతరం ఆయా కుల సంఘాల నాయకులు అంబేద్కర్ భవన నిర్మాణ సాధన కమిటీ ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పీక కిరణ్, ఉపాధ్యక్షులు గా ముకులోతు శ్రీనివాస్, రేవెల్లి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా లింగమల్ల సడవలి రావు, అధికార ప్రతినిధిగా రామగిరి రాజు, కార్యదర్శులుగా రామిల్ల సురేష్, జంగిడి శ్రీనివాస్, కోశాధికారిగా లింగమల్ల శంకర్, ప్రచార కార్యదర్శిగా వంగ సురేందర్, కమిటీ సభ్యులుగా వేల్పుల రావణ్, చాట్ల అంజిబాబు, పొడెం దామోదర్, పుట్టల పోచయ్య, ముఖ్య సలహాదారులుగా అజ్మీర ఫుల్ సింగ్ నాయక్, కందుగుల రాజన్నను ఎన్నుకున్నారు.

## కాళేశ్వరంలో కార్తీక శోభ


ముక్తేశ్వర స్వామికి గోదావరి జలాలతో అభిషేకం



**మహదేవపూర్ నవంబర్ 2, (నినాదం):** జయశంకర్ భూపాల పల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో కార్తీక శోభ సంతరించుకుంది. కార్తీక మాసం పంచరత్నాలలో భాగంగా రెండవ రోజు ద్వాదశినీ పురస్కరించుకొని ఆలయ పూజారులు భాజా భజంత్రీలతో గోదావరి నది నుండి జలాలను తీసుకొచ్చి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామికి అభిషేకం నిర్వహించారు. ఆదివారం సెలవు దినం కావ డంతో ఉదయం నుండే పలు ప్రాంతాల నుండి భక్తులు కాళేశ్వ రం చేరుకొని గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామికి అభిషేకం, శుభానంద దేవి ఆలయంలో అర్చనలు , ఆలయ ఆవరణలో ఉన్న ఉసిరి చెట్టు కింద కార్తిక జ్యోతులను వెలిగించి కార్తీక పురాణాన్ని పఠనం చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

చిన్నారి శతాక్షినీ ఆశీర్వదించిన

## మోకుదెబ్బ రమేష్ గౌడ్



**నల్లబెల్లి నవంబర్ 2(నినాదం):** వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణం లోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, మోకుదెబ్బ జిల్లా సలహాదారులు సొల్తీ ఇందిర సారయ్య గౌడ్‌ల పుత్రుడు సొల్తీ అనూష అనిల్ గౌడ్ దంపతుల కూతురు శతాక్షి గౌడ్ తొలి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారి శతాక్షిని ఆశీర్వదించారు. రమేష్ గౌడ్ మాట్లాడుతూ ,చిన్నారి శతాక్షి ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో పెరిగి కుటుంబానికి, సమాజానికి గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించారు. వేడుకల్లో మోకుదెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సదానందం గౌడ్, కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, రామగోని సుధాకర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శీలం వీరన్న గౌడ్, జర్నలిస్టులు కామగోని శ్రీనివాస్ గౌడ్, రడం శ్రీనివాస్ గౌడ్, కారుపోతుల విజయ్ కుమార్ గౌడ్, బూర వేణు గౌడ్, వడ్లకొండ పవిత్ర న్ గౌడ్, తాళ్లపెల్లి చంద్రమౌళి గౌడ్, డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్, బూర వెంకటేశ్వర్లు గౌడ్, కక్కెర్ల అశోక్ గౌడ్, ఊడ్గుల శ్రీనివాస్ గౌడ్, గంధం చంద్ర మౌళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కంటి సమస్యలతో బాధపడుతున్న వృద్ధులకు

# కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి భరోసా



**మునుగోడు నవంబర్ 2 (నినాదం) :** మును గోడు నియోజకవర్గంలోని ప్రజలు ఏ ఒక్కరు కూడా కంటి సమస్యతో బాధపడొద్దని తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఉచిత కంటి వైద్య శిబిరాలకు శ్రీకారం చుట్టారు మునుగోడు శాసనసభ్యులు. కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి జనవరి 19, 2025 న మొదలైన ఈ ఉచిత కంటి వైద్య శిబిరాల నిర్వహణ నిర్విరామంగా నియోజక వర్గంలో,కొనసాగుతోంది. మొదటి విడత, రెండో విడత ఉచిత కంటి వైద్య శిబిరా లను మునుగోడు మండల కేం ద్రంలో నిర్వహించగా, మూడవ ఉచిత కంటి వైద్య శిబిరం చండూ రు మున్సిపాలిటీలో, నాలుగవ కంటి వైద్య శిబిరం నాంపల్లి మండల కేంద్రంలో, ఐదవ కంటి వైద్య శిబిరం మర్రిగూడ మండల కేంద్రంలో, ఆరవ ఉచిత కంటి వైద్య శిబిరం చండూరు మండలంలోని బంగారుగడ్డ గ్రామంలో, ఏడవ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గట్టుపల్ మండల కేంద్రంలో, ఎనిమిదవ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నారాయణపూర్ మండల కేంద్రంలో, తొమ్మిదవ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని చౌటుప్పల్ మున్సిపాలిటీలో నిర్వహించారు... ఈ తొమ్మిది ఉచిత కంటి వైద్య శిబిరాలలో 6618 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 1330 మందికి సక్సెస్ ఫుల్ గా కంటి ఆపరేషన్లు పూర్తి చేయించారు.. ఈరోజు పదవ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని చౌటుప్పల్ మండలం లక్కారం గ్రామంలోని. ఓ ప్రైవేటు పాఠశాలలో జ్యోతి ప్రజ్వలన చేసి తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రారంభించారు. ఆరు కౌంటర్లలో కంటి పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించి కంటి సమస్యలతో బాధపడుతున్న వృద్ధులకు నేనున్నానని భరోసా ఇచ్చారు. అనంతరం కంటి పరీక్షలకు చేయించుకోవడానికి వచ్చినవారికి స్వయంగా భోజనం వడ్డించారు..కండ్లు చూయించుకోడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి భోజన వసతి కూడా కల్పించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలను ఫీనిక్స్ ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ నిర్వహిస్తోంది... ఈ పదవ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సక్సెస్ఫుల్గా నిర్వహించడానికి స్థానిక నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అభిమానులు గత వారం రోజులుగా గ్రామాలలో ప్రచారం చేస్తూ, కంటి సమస్యతో బాధపడుతున్న! వారిని గుర్తించి ఉచిత వైద్య శిబిరానికి తీసుకువచ్చి కంటి పరీక్షలు చేయించి ఆపరేషన్కు సెలెక్ట్ అయిన వారిని హైదరాబాద్ శంకర కంటి ఆసుపత్రికి పంపించడానికి పక్కా ప్రణాళికతో కార్యక్రమాన్ని నిర్వహించారు.

హనుమాన్ పేట శిరిడి సాయి మందిరంలో

## సత్యనారాయణ స్వామి వ్రతం



**మిర్యాలగూడ నవంబర్ 2 (నినాదం):** కార్తీక మాసం ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని హనుమాన్ పేట శిరిడి సాయి బాబా మందిరంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను ఆలయ కమిటీ వారు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు గోవింద్ పాండే ఆధ్వర్యంలో స్వామివారి కి ధూప దీప నైవేద్యాలతో శతనాయన స్వామి వ్రతాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి భక్తులు దంపతులు అధిక సంఖ్యలో పాల్గొన్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు అనంతరం చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసిన కమిటీ సభ్యులు.కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష కార్యదర్శులు దయాకర్, నీలా పాపారావు, పెండ్యాల పద్మ, గంధం సైదులు, పంతులు శ్రీనివాస్, గార్లపాటి శ్రీనివాస్, విజయ, కీర్తి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం



**హుజూర్ నగర్, గరిడేపల్లి నవంబర్ 02 ( నినాదం ):** కార్తీక మాసంలో అయ్యప్ప స్వాములు చేసే పూజలు అన్నదానాలు పుణ్య కార్యాలని ఉపేందర్ గురు స్వామి అన్నారు.నర్సింగ్ బాలకృష్ణ నివాసంలో ఆదివారం అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అన్నదాత నర్సింగ్ బాలకృష్ణ మాట్లాడుతూ అయ్యప్ప మాలదారులు 41 రోజు ఉపవాసాలతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి దీక్షలు చేపడతారని స్వాములకు అన్నదానం ఏర్పాటు చేయటం ఎంతో సంతోషంగా ఉంటుందని అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు. గురు స్వామి ఉపేందర్ గణపతికి అయ్యప్ప స్వామికి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. స్వాములకు సద్ది అనంతరం నర్సింగ్ బాలకృష్ణ సాయి కుమారి దంపతులు వారి కూతుర్లు కృష్ణవేణి, నిత్యశ్రీ స్వాములకు పండ్లు ప్రసాదాలు అందజేసి స్వాముల దగ్గర ఆశీర్వాదాలు పొందారు .ఈ కార్యక్రమంలో గురు స్వాములు శంబిరెడ్డి గురుస్వామి, కందుల సైదులు గురుస్వామి, రామకృష్ణ గురుస్వామి, రామకృష్ణారెడ్డి గురు స్వాములు, నరసింహారెడ్డి స్వామి కన్నె స్వాములు మాతలు తదితరులు పాల్గొన్నారు.

## బోరబండ డివిజన్లో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రచారం



**మునుగోడు నవంబర్ 2 (నినాదం) :** బోరబండ డివిజన్లో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి మాగంటి సునీత ని భారీ మెజార్టీతో గెలిపించాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రతి గడపగడపకు వెళ్లి ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి బిఆర్ఎస్ పార్టీ విజయానికి మద్దతు కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అరాచకాలు, అవినీతి, ప్రజలను మోసం చేసిన వాగ్దానాలు గురించి ప్రజలకు వివరించారు.బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న సమయంలో ప్రజల అభివృద్ధి కోసం చేపట్టిన సంస్కరణలు, సంక్షేమ పథకాలు గుర్తుచేశారు.తెలంగాణ రాష్ట్రాన్ని అద్భుతమైన శైలిలో తీసుకెళ్లిన కేసీఆర్ కృషి మరియు కారు గుర్తు పాలనలో వచ్చిన అభివృద్ధిను ప్రజలకు గుర్తు చేశారు. రాష్ట్ర అభివృద్ధి కొనసాగాలంటే కారు గుర్తుకే ఓటు వేయాలని ఆయన ప్రజలను కోరారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మాగంటి సునీత ప్రజలతో కలసి పనిచేసే నిబద్ధత కలిగిన నాయకురాలు అని చెప్పారు.బిఆర్ఎస్ పార్టీనే ప్రజల భవిష్యత్తు భద్రతకు హామీ ఇచ్చే పార్టీ అని ప్రజలకు తెలిపారు. తెలంగాణలో మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం రావడం ద్వారా సంపూర్ణ అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు.ప్రజలందరూ కారు గుర్తుకే ఓటు వేసి తెలంగాణ అభివృద్ధి చక్రం తిరగడానికి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.

## అయ్యప్ప మాలదారులకు అన్న ప్రసాద వితరణ



**కోదాడ(అనంతగిరి), నినాదం:** అనంతగిరి మండలం పాలవరం గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ బెల్లంకొండ రవి మౌ నిక దంపతులు ఆది వారం తమ వివాహ వార్షికోత్సవం పురస్కరించుకొని 70 మంది అయ్యప్ప మాలదారులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అత్యంత నిష్ఠతో అయ్యప్ప మాల ధరించిన స్వాములకు అన్న పసాద వితరణ కార్యక్రమం వివాహ వేడుక రోజు ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని ఎన్ఆర్ఐ రవి తెలిపారు. అనంతరం గురు స్వాములకు సన్మానం చేసి ఆశీస్సులు తీసుకున్నారు. గ్రామ ప్రజల ఆశీస్సులతో ఎన్ఆర్ఐ రవి ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

గొర్ల కురుముల సమస్యల పరిష్కారానికి

# ఐక్యంగా పోరాడుదాం



**నల్లబెల్లి, నవంబర్ 2 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లవెల్లి మండలంలో గొర్రెలు, మేకల పెంపకందార్ల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ముందుకు రావాలని తెలంగాణ గొర్రెలు మేకల పెంపకం దార్ల సంఘం జిఎంపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బొల్లం అశోక్ పిలుపునిచ్చారు. ఆదివారం రోజున నల్లబెల్లి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో జిఎంపిఎస్ వరంగల్ జిల్లా మూడవ మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం జిఎంపిఎస్ మండల అధ్యక్షులు భూస సదయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో బొల్లం అశోక్ మాట్లాడుతూ గొల్లకురుమల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాటాలు చేయాలి. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి. మూగజీవాల మేపుటలో ప్రమాదాలకు గురై చనిపోయిన కాపరుల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి అని అన్నారు.అదే విధంగా ఖాళీగా ఉన్న వెటర్నరీ పోస్టులను తక్షణమే భర్తీ చేసి, మూగజీవాలకు ఎల్లప్పుడూ వైద్యం అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే, గొర్రెల పెంపకందారుల సహకార సంఘాల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని, ప్రతి గ్రామంలో కమ్యూనిటీ హాళ్లు నిర్మించేందుకు నిధులు కేటాయించాలని ప్రభుత్వం కోరారు.బొల్లం అశోక్ మాట్లాడుతూ, ఈ అన్ని సమస్యలను చర్చించేందుకు భవిష్యత్తు పోరాట కార్యాచరణను నిర్ణయించేందుకు నవంబర్ 9న నర్సంపేట పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్ లో జరగబోయే జిఎంపిఎస్ వరంగల్ జిల్లా మూడవ మహాసభలో పాల్గొనాలని, ఈ మహాసభను ఘనవిజయం చేయాలని అన్ని గొల్లకురుమలకు పిలుపునిచ్చారు.

# పేద యువకుడి ప్రాణాలు కాపాడిన రాజ్ గోపాల్ రెడ్డి

హర్షం వ్యక్తం చేస్తున్న మునుగోడు నియోజకవర్గ ప్రజలు



**మునుగోడు నవంబర్ 2 (నినాదం) :** మునుగోడు నియోజకవర్గంలోని. చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామానికి చెందిన, నిరుపేద యువకుడు నెల్లి గణేష్(26) గత కొద్ది కాలంగా కిడ్నీ సంబంధిత సమస్యతో ఇబ్బంది పడుతున్నాడు.. కిడ్నీలు దెబ్బతిన్నాయని కిడ్నీ మారిస్తే కానీ బ్రతకడని డాక్టర్లు చెప్పారు.. కిడ్నీ మార్పిడి చికిత్సకు లక్షల రూపాయలు ఖర్చవుతాయని కూడా చెప్పారు.. తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు అంత డబ్బు తమ దగ్గర లేకపోవడంతో భగవంతునిపై భారం వేసి రోజులు వెలదీస్తున్నారు.. నెల్లి గణేష్ ఆరోగ్యం రోజురోజుకు క్షీణిస్తుండడంతో విషయాన్ని స్థానిక నాయకులు మునుగోడు శాసనసభ్యుల దృష్టికి తీసుకువచ్చారు.. వెంటనే తన వ్యక్తిగత సిబ్బందిని ఆసుపత్రికి పంపించి కిడ్నీ మార్పిడి చికిత్స చేయడానికి కావలసిన ఏర్పాటు చూడాలని ఆదేశించారు. 12 లక్షల 50 వేల రూపాయలను కామినేని ఆసుపత్రికి చెల్లించి గణేష్ కు కిడ్నీ మార్పిడి చికిత్స చేయించారు.. చికిత్స అనంతరం ఆదివారం కామినేని ఆసుపత్రికి వెళ్లి గణేష్ బాగోగులు తెలుసుకున్నారు.. గణేష్ కుటుంబ సభ్యులకు నేనున్నాను మీరు ధైర్యంగా ఉండండి అని భరోసా ఇచ్చారు.. తన కుమారునికి సొంత ఖర్చులతో కిడ్నీ మార్పిడి చికిత్స చేయించి కార్పొరేట్ వైద్యం అందించిన రాజగోపాల్ రెడ్డికి గణేష్ తల్లిదండ్రులు చేతులెత్తి నమస్కరించారు.. నా కుమారునికి పునర్జన్మ ప్రసాదించావన్నారు.నెల్లి గణేష్ కు సొంత ఖర్చులతో కిడ్నీ మార్పిడి చికిత్స చేయించడంతో మునుగోడు శాసనసభ్యులు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఉదార స్వభావానికి సహాయం చేసే గుణానికి నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

దాతల సహకారం

# అభినందనీయం

27వ రోజు 360మంది అయ్యప్ప మాలదారులు బిక్ష స్వీకరణ

**కోదాడ(నినాదం):**తెలంగాణ శబరిమల గా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి సూచనలతో 58 రోజులపాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా 27వ రోజు శనివారం 360 పైగా అయ్యప్ప మాలదారులు పాల్గొని బిక్షను స్వీకరించారు. కార్యక్రమంలో భాగంగా అనంతగిరి గ్రామానికి చెందిన కొమెర సతీష్ ( పోలీస్ కానిస్టేబుల్) సైదమ్మ దంపతులు వారి కుమారుడు తీరజ్ జన్మదినం పురస్కరించుకొని దాతలుగా వ్యవహరించారు.అత్యంత నిష్టతో అయ్యప్ప మాలదారులు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి దాతలు సహకారం అందించాలని ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు గురు స్వామి కోరారు. ఈ కార్యక్రమం లో కొమెర వెంకన్న,సంగబోయిన అంతయ్య, యరసాని మన్మధ కుమార్,పి. నరసింహారావు, ఐ. వెంకటేశ్వర్లు, గాదం శ్రీను పాల్గొన్నారు..

# రైతన్నలు అధైర్య పడకండి అండగా ఉంటా

**పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటాం**

**కటింగ్ లు లేకుండా కొనుగోల్లు**

**48 గంటల్లో రైతుల ఖాతాలోకి డబ్బులు..**

**రైతన్నకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం**

**ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**





**సుల్తానాబాద్, నవంబర్ 02 (నినాదం):** రైతన్నలు అధైర్య పడకం డి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలు స్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణా రావు హామీ ఇచ్చారు. సు ల్తానాబాద్ మండలం గర్రెపల్లి సింగిల్ విండో పరిధి లోని ఐతరాజుపల్లి,గర్రెపల్లి గ్రామాల్లో అలాగే ఎలి గేడు మండలంలోని నర్సాపూర్, ఎలిగేడు గ్రామా ల్లో ఆదివారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థాని క నాయకులతో అధికారులతో కలిసి ప్రారంభించా రు. అనంతరం ఆయన మాట్లాడుతూ,తుఫాను ప్రభావం వల్ల కురిసిన వర్షాలకు గాను పంటలు కోల్పో యి నష్టపోయిన రైతులను ఆదుకుం టామని అన్నారు. రైతులు ఎవ్వరూ అధైర్యపడవద్దని కోరారు. నష్టాలను అంచనా వేయాలని అధికా రులకు సూచించినట్లు చెప్పారు. తాను ఎమ్మెల్యే గా ఎన్నికైనప్పటినుండి 5వ సారి కొనుగోల్లు జరు పుతున్నామని, ఎప్పటిలాగే ఏ సెంటర్లో కూడా రై తులకు సమస్య రానీయమని చెప్పారు. ఎలాంటి కటింగులు లేకుండా కొనుగోళ్లు పూర్తి చేస్తామన్నా రు. రైతులు కూడా వడ్లను ఆరబెట్టి 17 శాతం లో పు తేమ ఉండేట్లు చూడాలని కోరారు. వడ్లను అ మ్మిన 48 గంట ల్లోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుం దని చెప్పారు. కేవలం కొనుగోలు కేంద్రాలలో వడ్లను అమ్మి ట్రక్ షీట్లు పొం ది రైతులు ఇండ్ల లో ఉండచ్చని, రైస్ మిల్లులకు తి రగాల్సిన అవసరం లేదని స్పష్టం చేశా రు. కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సమస్యలు ఉన్న తమకు రైతులు నేరుగా సంప్రదించాలని కోరారు.జిల్లా గ్రంథాల య చైర్మన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, డైరెక్టర్లు, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, మండల పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ నా యకులు పాల్గొన్నారు.

## పైడీశ్వర్‌కు పదోన్నతి

### సన్మానించిన బీసీ నేత పెంచాల



**గోదావరిఖని, నవంబరు 2(నినాదం):** రామగుండం రీజియన్,1 సిఎస్పీగా పనిచేస్తున్న పైడీశ్వర్ ఇఅండ్ ఎమ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఆదివారం బీసీ, ఓబీసి వైస్ ప్రెసిడెంట్ పెంచాల తిరుపతి సహా ఇంజనీర్ శ్రీనివాస్, పోచయ్య, నరేందర్, శ్రీనివాస్ లు ఘనంగా సన్మానించారు.పలు సాంకేతిక,ఇతర కారణాల మూలంగా గతంలో నిర్ణీత సమయానికి లక్ష్యానికి తగిన బొగ్గు వ్యాగాన్ లోడ్ చేయకపోవటంతో సంస్థ 60,నుండి 70 లక్షల ఫెనాల్టీ చెల్లించాల్సి వచ్చేది. పైడీశ్వర్ రాకతో ఆ భారం నుండి సింగరేణి సంస్థకు విముక్తి లభించింది.

## అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలి



**మంథని, నవంబర్ 2 (నినాదం):** తమకు సంబంధించిన సొంత భూమిలో రాకేష్ అను వ్యక్తి అక్రమ నిర్మాణం చేపడుతున్నాడని, రాకేష్ పైన అతనికి సహకరిస్తున్న అధికారులపైన చర్యలు తీసుకోవాలని ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన తీర్థాల కోమురెల్లి ఆదివారం తెలంగాణ డిజిపికి లేఖ రాసినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ భూమిలో అక్రమ నిర్మాణం చేపట్టకూడదని మంథని కోర్టు స్టే ఆర్డర్ ఇచ్చినప్పటికీ రాకేష్ అధికారుల సహకారంతో అక్రమంగా ఇంటి నిర్మాణం చేపట్టడం ఎంతవరకు సమంజసమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికంగా, మానసికంగా వేధిస్తున్నటువంటి రాకేష్, అతనికి సహకరిస్తున్న టువంటి అధికారుల పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన చైర్మన్



**ధర్మారం నవంబర్ 2 (నినాదం):** ఈ రోజు మండలంలోని కీలవనపర్తి, దొంగతుర్తి,రామయ్యపల్లి,కానంపల్లి, నర్సింహుల పల్లి, బుచ్చయ్య పల్లి, గ్రామాలలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశానుసారం వడ్ల కొనుగోలు కేంద్రలను, ప్యాక్స్ చెర్మెన్,బలరాం రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ రూప్ల నాయక్,లు ఈరోజు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో వైస్ చెర్మెన్,ఆరిగే లింగయ్య యూత్ అధ్యక్షులు సోగాల తిరుపతి, మరియు ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మండల కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ,ఆయా గ్రామాలలోని ప్రజలు,రైతులు పాల్గొన్నారు.

## అర్బన్ బ్యాంక్ సభ్యులకు, ఓటర్లకు ధన్యవాదాలు



**కరీంనగర్, నవంబర్ 2(నినాదం):** కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు, మాపై నమ్మకం విశ్వాసంతో మాకు మా ప్యానల్ సభ్యులకు ఓటు వేసి నా ప్రతి ఒక్కరికి సహకరించిన నాయకులకు ప్యానల్ పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపిన తాజా మాజీ చైర్మన్ గడ్డంవిలాస్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడారు.బ్యాంకు అభివృద్ధి ధ్యేయంగా అవినీతి అవినీతిరహిత సేవలం దించడం లక్ష్యంగా ఏర్పాటు చేసి పాలకవర్గ ఎన్నికల్లో పోటీ చేసాం. గౌరవ సభ్యుల తీర్పులు గౌరవిస్తున్నాం. మాకు పదవి అధికారం దక్కకపోయినా బ్యాంకు అభివృద్ధికి అవినీతిరహిత పాలనకు నిరంతరం పాటుపడతాం. ఖాతాదారులు, సభ్యుల డబ్బులకు భద్రత, మెరుగైన సేవలు అందించేందుకు ఒక బ్యాంకు సభ్యుడిగా మీ వెంట ఉంటానని , కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలిపారు.

## సీఎం అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బిజెపి ధర్నా



**సుల్తానాబాద్, నవంబర్ 02 (నినాదం):** జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారం లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి, బిజెపి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ల పై చేసిన అనుచిత వ్యాఖ్యల కు నిరసనగా మండల బిజెపి ఆధ్వర్యంలో సు ల్తానాబాద్ మున్సిపా లిటీలో ధర్నా నిర్వహించా రు. భారతీయ జనతా పార్టీ నాయకులు ఇట్టి కా ర్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు చౌదరి మహేందర్ యాదవ్, సుల్తానాబాద్ మండల అ ధ్యక్షులు కందుల శ్రీనివాస్, బిజెపి నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సీఎం కేంద్ర మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని సీఎం ప్రజా పాలన పేరుతో ప్రజలను మోసం



చేస్తున్నారని జరగబోవు జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ధి చెప్తారని అన్నారు ఇట్టి కార్యక్రమంలో పెద్ద ఎత్తున భారతీయ జన తా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాపై భౌతిక దాడి హేయమైన చర్య

**పి.ఆర్.టి.యు.టి.ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కర్రు సురేష్**



**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 02 (నినాదం):** పి.ఆర్.టి.యు.టి.ఎస్ రాష్ట్ర 36 వ సర్వ సభ్య సమావేశంలో నాపై భౌతిక దాడి హేయమైన చర్య అని పి.ఆర్.టి. యు.టి.ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రు సురేష్ అన్నారు.గత జూన్ మాసంలో సంఘ నియమావళికి విరుద్ధంగా సంఘం నుండి సస్పెండ్ చేయడాన్ని వ్యతిరేకిస్తూ కోర్ట్ కు వెళ్లి ఆ సస్పెన్షన్ ఎత్తివేస్తూ వచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సంఘ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు ఇచ్చేందుకు జిల్లెల్లగూడ లోని సామ యాదిరెడ్డి గార్డెన్స్ కు వెళ్లి వారికీ అందచేస్తున్న క్రమంలో ఎం ఎల్ సి శ్రీపాల్ రెడ్డి,రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్ రెడ్డి ఆజ్ఞల మేరకు వివిధ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు తనపై భౌతిక దాడి చేసి చంపుతామని బెదిరించారని అన్నారు.ఇలా ఒక సంఘ సర్వసభ్య సమావేశంలో భౌతిక దాడులకు దిగడం,చంపుతామని బెదిరించడం,కోర్ట్ ఉత్తర్వులను దిక్కరించడం హేయమైన చర్య, పిరికిపంద చర్య అని అభివర్ణించారు.ఇలా భౌతిక దాడులను చేసి, వ్యక్తులను బెదిరించి,కోర్ట్ ఉత్తర్వులను దిక్కరించడం ద్వారా ఏమి సాదించలేరని,ప్రజాస్వామ్య బద్దంగా రాజ్యాంగానికి లోబడి పని చేసినపుడే సంఘం సంస్కరించబడుతుందని తెలిపారు.

## హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం

**జమ్మికుంట, నవంబర్ 2 (నినాదం) :** ఇటీవల హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన న్యాయవాది నూతల శ్రీనివాస్ ను స్థానిక బిజెపి నేతలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇప్పటికే న్యాయవాద వృత్తిలో ఎంతోమందికి తన సేవలను అందిస్తున్న యువకుడు అనుభవజ్ఞుడు నూతల శ్రీనివాస్ ను హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నుకోవడం అభినందనీయమని ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు పొంది న్యాయ సేవ చేయాలని వారు ఆకాంక్షించారు. అనంతరం న్యాయవాది శ్రీనివాస్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో బార్ అసోసియేషన్ సభ్యులు అధ్యక్షుడిగా ఎన్నుకోవడం సంతోషంగా ఉందని ఈ పదవితో తనపై మరింత బాధ్యత పెరిగిందని ప్రజలకు న్యాయ సేవ చేస్తూ వారికి అండగా ఉంటానని అసోసియేషన్ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని నన్ను అభినందిస్తున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ



కార్యక్రమంలో జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ బీజేపీ నేత శీలం శ్రీనివాస్ ప్రముఖ వ్యాపారి మురికి మహేష్ నాయకులు కొండ్ల నాగేష్ తూడి రవి చందర్ రెడ్డి కొమ్ము అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజులను ప్రభుత్వం ఆదుకోవాలి

**భీమన్న గుట్ట స్థలానికి సంబంధించి ప్రభుత్వం వెంటనే స్పందించాలి**

**బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎంబడి చంద్రశేఖర్ డిమాండ్**



**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 2.(నినాదం):** ఈరోజు నిర్మల్ జిల్లా కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది . నిర్మల్ జిల్లా కేంద్రంలోని ముదిరాజ్లు గత వందల సంవత్సరాల నుండి వారసత్వంగా వస్తున్న భీమన్న గుట్టపై ముదిరాజ్ లఆరాధ్య దైవమైన భీమన్న దేవుడిని ఆరాధిస్తూ, అదేవిధంగా సర్వేనెంబర్ 530 లోని సుమారు 60 ఎకరాలలో కుల వృత్తి అయిన పండ్ల పెంపకాన్ని చేసుకొని జీవనం గడుపుతున్నారూ. ఇదే అంశమై 2003 వ సంవత్సరంలో గౌరవ పార్లమెంట్ సభ్యుల చొరవతో అదేవిధంగా ముదిరాజ్ నాయకుల అభ్యర్థన మేరకు 2003 వ సంవత్సరంలో మండల రెవెన్యూ అధికారి గారు సర్వే నిర్వహించి సర్వేనెంబర్ 530 లోని 63 ఎకరాల స్థలం ముదిరాజులకు సంబంధించినదని ఉత్తర్వులను కూడా ఇవ్వడం జరిగింది. కానీ ప్రస్తుతం ఆ ప్రాంతంలో ప్రస్తుతము వివిధ సంఘాలకు సంబంధించిన కమ్యూనిటీ హాల్ లను మరియు అదేవిధంగా ప్రభుత్వానికి సంబంధించిన మెడికల్ కళాశాల నిర్మాణాలను ప్రారంభించడానికి సన్నాహాలను చేస్తున్నారు. గత సంవత్సరాలుగా వారసత్వంగా వస్తున్న ముదిరాజ్ ల వారసత్వ సంపద అయినటువంటి భీమన్న గుట్టను కాపాడుతూ ఆ ప్రాంతంలో ఆరాధ్య దైవం అయిన భీమన్న దేవాలయాన్ని మరియు అదేవిధంగా ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ను నిర్మించుకోవడానికి కేటాయిస్తూ ఉత్తర్వులను ఇవ్వవలసిందిగా నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మేము డిమాండ్ చేస్తున్నాం .ఈ కార్య క్రమంలో సంక్షేమ సంఘం నిర్మల్ జిల్లా యువజన నాయకులు పాతర్ల హరీష్ ముదిరాజ్ గారు మరియు అడప చందు , మరియు రోహిత్ తదితరులు పాల్గొన్నారు .

## హైకోర్టు న్యాయమూర్తికి స్వాగతం పలికిన అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్

**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 2 (నినాదం):** ఆదివారం జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి కె.లక్ష్మణ్ కు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ స్వాగతం పలికారు. పట్టణంలోని అటవీ వసతి గృహంలో అదనపు కలెక్టర్, న్యాయమూర్తికి పూల మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. న్యాయమూర్తికి స్వాగతం పలికిన



వారిలో జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి, ఏఎస్పీ



రాజేష్ మీనా, ఆర్డీవో రత్న కళ్యాణి, ఇతర అధికారులు, తదితరులు



ఉన్నారు.

## ప్రభుత్వంతో రైతాంగాన్ని ఆదుకునేందుకు చర్యలు

**ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్**



**నిర్మల్ ప్రతినిధి,(ముధోల్) నవంబర్ 2.(నినాదం):** ముధోల్ మండలం లో పది గ్రామల్లో వరి కొనుగోలుకేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే రైతులకు మద్దత్తు ధర కల్పించేందుకే ప్రభుత్వం ద్వారా వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు .ఆదివారం ముధోల్ మండలం లోని అష్ట, బ్రహ్మణ్ గావ్, విటోలి బోరేగాం,వడ్తల్, చింతకుంట, ఎడ్ బిడ్, కారేగావ్, వెంకటాపూర్, చించాల గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు.రైతులకు కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు కలుగకుండా వెను వెంటనే ధాన్యాన్ని తరలించాలన్నారు.రైస్ మిల్లర్లు ధాన్యాన్ని తరలించేటప్పుడు కోత విధిస్తున్నారని గతం లో జరిగిందని రైతులు తెలుపడం తో ఇబ్బందులు పెడితే కలెక్టర్ కు, సబ్ కలెక్టర్ కు, తనకు సంప్రదిస్తే రైస్ మిల్ ల పై చర్యలు చేపట్టి సీజ్ చేస్తామన్నారు. రైతులు మద్దత్తు ధర పొందేందుకు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నియోజకవర్గం లో పెద్ద మొత్తం లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటయ్యేలా సహకరించినందుకు ధన్యవాదములు తెలిపారు. వర్షాలు పడుతున్న నేపథ్యం లో రైతులకు ఇబ్బందులు కలుగుతున్న మాట వాస్తవమేనని,ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రైతుకు సంబందించిన ప్రతి ధాన్యాపు గింజ కొంటామన్నారు. వరి, సోయా, మొక్కజొన్న, జొన్న, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని దళారులను నమ్మి రైతులు నష్టపోవద్దన్నారు. కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావ్ పటేల్, తో పాటు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## ఓట్లకోసం దేశాన్ని అవమానించడం సిగ్గుచేటు


**హామీల గురించి మాట్లాడే ధైర్యం సిఎంకి లేదు**

**సి.ఎం వ్యాఖ్యలకు నిరసనగా నేతల ఆందోళన**



**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 02 (నినాదం)** ఓట్లకోసం దేశాన్ని అవమానించడం సిగ్గుచేటని, రెండేళ్ళక్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి గురించి పట్టించుకోకుండా గుడ్డిగా పరిపాలన సాగిస్తున్నాదని,భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్, మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ ఆరో పించారు. భారత ప్రధాని నరేంద్రమోదీ, కిషన్ రెడ్డి, బండి సంజయిపై ముఖ్య మంత్రి రేవంత రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బి.జె.పి శ్రేణులు ఆది వారం కమాన్ కూడలిలో ఆందో ళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఒకవర్గం ఓట్లకోసం, ఆ వర్గాన్ని సంతృప్తి పరచడానికి ముఖ్యమంత్రి స్థాయిని మరిచి దిగజారి మాట్లాడటం పట్ల మండిపడ్డారు.పహల్గంపై దాడిచేస్తే బదులుగా ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్థాన్ దేశాన్ని ప్రపంచమే నివ్వరపో యేలా దెబ్బతీయడం జరిగిందని తెలిపారు. ముస్లీములను సంతృప్తిపరచడానికి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక వేళ మాజీ క్రికెటర్ అజహరుద్దీనుకు మంత్రి పదవి ఇవ్వడం,కాంగ్రెసుకు ఓట్లు వేయకపోతే పథకాలు రద్దు అవుతాయంటూ ఓటర్ల ను బెదిరించడం ఎన్నికల కోడ్ ఉల్లం ఘన కిందకే వస్తుందని వారు పేర్కొ న్నారు. అభివృద్ధిలో దేశాన్ని అగ్రభాగాన నిలిపిన బి.జె.పి నేతలపై అనుచిత వాక్యాలు చేయడం రేవంతరెడ్డి అవివేకానికి నిదర్శనమని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు పరచడంలో విఫలమై అతి తక్కువ కాలంలో ప్రజల ఛీదరింపులను మూట గట్టుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని ఎద్దేవా చేశారు.గతంలో ఇలాంటి నీతిమాలిన ముఖ్యమం త్రిని గతంలో ఎప్పుడు చూడలేదని, కోట్లాది రూపాయలు వెచ్చించి తెలంగాణ రాష్ట్రా న్ని అభివృద్ధి పథంలో నిలిపిన బి.జె.పి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నిధులకోసం ప్రధాని ముందు మోకరిల్లడం, రాష్ట్రానికి వచ్చి బి.జె.పి ని దూషిం చడం రేవంతరెడ్డికి అలావాటయ్యిందని దుయ్యబట్టారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై ఉన్న శ్రద్ధ రాష్ట్రంలో అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులపై లేకపోవడం సిగ్గుచేటన్నారు. రేవంతరెడ్డి తన వ్యాఖ్యలను వెనక్కితీసుకొని ప్రధాని, మంత్రుల కు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.సీనియర్ నాయకులు తంగెడ రాజేశ్వరరావు, పోల్సని సంపత్ రావు,జిల్లా కార్యదర్శి దాడి సంతోష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పాల్గొన్నారు.

## ఘనంగా ఆత్మల పండుగ



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 02(నినాదం):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో క్రైస్తవులు ఆదివారం ఆత్మల పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఉదయం జిల్లాలోని పలు చర్చిలలో మరణించిన వారి ఆత్మల కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమాధులను పూలతో అలంకరించి సాయంత్రం సమాధుల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. మృతుల ఆత్మలకు శాంతి కలగాలని కోరుకుంటూ జిల్లాలోని వివిధ చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. జిల్లాలోని కౌటాల మండలం విజయనగరంలో క్రైస్తవులు సమాధుల వద్ద ప్రత్యేక ప్రార్ధన నిర్వహించారు. వివిధ ప్రాంతాలలో ఉన్నవారు కూడా గ్రామానికి వచ్చి సమాధులను అలంకరించి ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఫాదర్లు మాదాను థామస్, పోలిశెట్టి జోసఫ్, మాదాను భాస్కర్, ఫాదర్ టోం, ఫాదర్ సీజో, సంఘస్తులు పాల్గొన్నారు.


## ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 2.(నినాదం):** హైదరాబాద్: జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఎర్రగడ్డ లోని డివిజన్ నెం. 1 లో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. కమలం పువ్వు గుర్తుపై ఓటువేసి బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, విప్లవాత్మక నిర్ణయాలు ప్రజలకు తెలియజేశారు. రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో అమలు కానీ 420 బూటకపు హామీలు ఇచ్చి గద్దెనెక్కారని విమర్శించారు. ఈ జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ ప్రజాపాలన చూసి కాంగ్రెస్‌లో చేరికలు

**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 2.(నినాదం):** రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారథ్యంలో నడుస్తున్న ప్రజాపాలనను చూసి ఇతర పార్టీల నేతలు కాంగ్రెస్ లో చేరుతున్నారని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. ఆదివారం లక్ష్మణచందా మండల కేంద్రానికి చెందిన బీజేపీ నాయకులు నక్కల దినేష్, నాయిడి రవి ఆధ్వర్యంలో యువకులు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో చేస్తున్న



అభివృద్ధి పనులు ప్రజా సమస్యలను పరిష్కరించే విధానాన్ని చూసి కాంగ్రెస్ లో చేరుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ అంటేనే పేదల పార్టీ అని అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, మండల అధ్యక్షులు వడ్నాల రాజేశ్వర్,, నగేష్, ఓసా రాజేశ్వర్ ప్రతాపరెడ్డి కల్లెడ భూమన్న, మైనారిటీ నాయకులు అస్గర్ ఆత్మ డైరెక్టర్ లు, కిరణ్ ఠాకూర్,సమ్మెట రవి తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి అండగా విశ్రాంత ఉద్యోగులు



**జమ్మికుంట, నవంబర్ 2 (నినాదం) :** వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పంజాల మల్లయ్య విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగి ఇటీవల ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న తన సహచర ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు ఆదివారం మల్లయ్య నివాసానికి వెళ్లి 10 వేల రూపాయల నగదు తో పాటు 25 కేజీల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులకు అందించి వారి మానవత్వాన్ని చాటుకున్నారు. అరకొర జీతాలతో బతుకు బండిని నడిపిస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు రిటైర్మెంట్ తర్వాత వారి పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. అయినప్పటికీ తమతో పాటు 30 సంవత్సరాలు ఆర్టీసీ డ్రైవర్ గా సేవలు అందించి ఇటీవల ఆత్మహత్య చేసుకున్న మల్లయ్య కుటుంబ సభ్యులను ఆదుకోవాలని వారికి తోచినంత సహాయంగా 10000 రూపాయల నగదు తో పాటు 25 కేజీల బియ్యాన్ని వారికి అందించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల యూనియన్ ప్రెసిడెంట్ మార్త రవీందర్ సెక్రెటరీ పి ఎల్ రావు గోలి ఉపేందర్ ముంజాల రాజేశం ఆధ్వర్యంలో విశ్రాంత కార్మికులు ఆ కుటుంబానికి అండగా నిలిచారు.

# జూబ్లిహిల్స్ ఓటర్ల తీర్పు .. తెలంగాణ ప్రజల భవిష్యత్ నిలబెడుతుంది

**రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు మహిళల ఆత్మస్థైర్యం దెబ్బతీసే విధంగా ఉన్నాయి**

**మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, నవంబర్2 (నినాదం) :** జూబ్లీహిల్స్ 4లక్షల ఓటర్ల తీర్పు 4కోట్ల తెలంగాణ ప్రజల భవిష్యత్తును నిలబెడుతుందని రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా ఆదివారం మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి తో కలిసిసోమాజిగూడ విజయ టవర్స్ నందు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు మహిళల ఆత్మస్థైర్యం దెబ్బతీసే విధంగా ఉన్నాయని అన్నారు. ఇందిరా గాంధీ, సోనియాగాంధీ పాలనా దక్షత మెచ్చుకుంటూ మాగంటి సునితమ్మను కించపరచడం రేవంత్ కు తగదన్నారు. మహిళలకు అవకాశం వస్తే అద్భుతాలు సృష్టిస్తారని చరిత్ర చెబుతుందని, అటువంటి మహిళలను కించపరుస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సునీతమ్మను ఉద్దేశించి మాట్లాడడం బాధాకరం అని అన్నారు. ఒక గృహిణిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డి అనుకోని పరిస్థితుల్లో రాజకీయాలకు వచ్చి తన ప్రతిభతో పాలన సాగించి చూపించారని ఆయన కొనియాడారు. సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ నాయకత్వంలో పనిచేస్తున్న రేవంత్ రెడ్డి మాగంటి సునీత పాలనకు ఎందుకు అర్హులు కారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికలలో గెలుపు ఓటములు సహజమని, చేసిన చేయబోయే అభివృద్ధి పనులు చెప్పి ఓట్లు అడగాలి కానీ కెసిఆర్, కెటిఆర్ ని వ్యక్తిగతంగా విమర్శిస్తూ పబ్బం గడుకోవడం వల్ల పేదల కడుపులు నిండవని హితవు పలికారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ తాను కూడా అనివార్యంగా రాజకీయలలోకి వస్తే గృహిణి ఏమి చేస్తుందని కించపరిచారని, మహిళగా ఒంటరిగా పోరాడి ధీటుగా సమాధానం చెప్పానని అన్నారు. మాగంటి సునీతను గెలిపిస్తే మాగంటి గోపీనాథ్ స్ఫూర్తితో అభివృద్ధి చేస్తుందని, ఆమెకు మేము, పార్టీ అండగా ఉంటామని అని అన్నారు. ఈ సందర్భంగా సబితమ్మ, నిరంజన్ రెడ్డి సమక్షంలో పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. నిరంజన్ రెడ్డి అపార్ట్మెంట్ వాసులకు సునితమ్మను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.ఎల్.సి గిడుగు రుద్రరాజు, విజయ టవర్స్ అధ్యక్ష, కార్యదర్శులతో పాటు కార్యనిర్వాకులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతాంగాన్ని సీఎం వెంటనే పట్టించుకోవాలి

**దెబ్బతిన్న పంటలను పరిశీలించిన బీజేపీ నేతలు**



**పాలేరు, అక్టోబర్2 (నినాదం) :** తుఫాను కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ముఖ్యమంత్రి వెంటనే పట్టించుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రికి పాకిస్తాన్ దేశంపై ఉన్న ప్రేమ మన రైతాంగంపై లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఆదివారం నాడు నెలకుండపల్లి మండల పరిధిలోని పలు గ్రామాలలో పర్యటిం చిన ఆయన, దెబ్బతిన్న పంట పొలాలను స్వ యంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల తో నేరుగా మాట్లాడి పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. తుఫాన్ ప్రభావంతో పంటలు దెబ్బతిని నాలుగు రోజులైనా నేటి వరకు ఏ ఒక్క అధికారి కూడా క్షేత్రస్థాయికి వచ్చి పంట లను పరిశీలించలేదని రైతులు తమ ఆవేదనను జిల్లా అధ్యక్షులకు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎన్నికలపై పెట్టిన దృష్టి కాస్త పంటలు దెబ్బతిన్న రైతులపై పెట్టాలని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల వల్ల రైతులు పూర్తి స్థాయిలో నష్టపోతున్నారని విమర్శించారు. గత ఏడాది జిల్లాలో కురిసిన తుఫాన్ వల్ల దాదాపు 40 వేల ఎకరాలపైగా పంట నష్టం జరిగినప్పటికీ, నేటి వరకు వారికి నష్టపరిహారం అందలేదని గుర్తు చేశారు. గత మూడు రోజుల క్రితం సంభవించిన 'మెంత' తుఫాన్ వలన ఖమ్మం జిల్లాలో 62 వేల ఎకరాలపైగా పంట నష్టం జరిగిందని చెప్పారు. అధికారులు మాత్రం పంట నష్టం జరిగిందని కాకి లెక్కలు ప్రభుత్వానికి చూపించారు తప్ప క్షేత్రస్థాయిలో పరిశీలనకు మాత్రమే రాలేదని విమర్శించారు. జిల్లాలో అధికారులు ప్రకటించిన దాని కంటే పెద్ద ఎత్తున పంట నష్టం జరిగిందని, అంచనా ప్రకారం జిల్లాలో 90,000 ఎకరాలపైగా పంట నష్టం వాటిల్లిందని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల విషయంలో భీమా (బీమా) ను అమలు చేయకపోవడం వల్ల ప్రతి ఏటా రైతులు పూర్తిస్థాయిలో నష్టపోతున్నారని, అదేవిధంగా ఎన్నికల సమయంలో ప్రకటించిన రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు కాలేదని గుర్తు చేశారు. దీంతో పాటుగా రైతులకు పెట్టుబడి అవసరమైన రుణాలను ఇవ్వకుండా చేతులు దులుపుకున్నారని, వ్యవసాయానికి సంబంధించిన ఏ విషయంలోనైనా కూడా రేవంత్ ప్రభుత్వం సవతి ప్రేమ చూపిస్తుందని విమర్శించారు. ఎక్కడికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారాలలో పాకిస్థానీ పోగొట్టడం ఆపి రాష్ట్రంలో నష్టపోయిన రైతులను పట్టించుకోవాలని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఇక జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ వారికి కాంటాక్ట మీద పైసల మీద ఉన్న ప్రేమ రైతులపై కనిపించడం లేదని విమర్శించారు. జిల్లాలో వేలాది ఎకరాల్లో పంటల నష్టపోయి రైతులు విలవిలలాడుతున్న జిల్లా మంత్రులు మొఖం కూడా చూపించడం లేద ని ఆరోపించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మం డల అధ్యక్షులు పాగర్తి సుధాకర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కళ్యాణం నాగేశ్వరావు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రవి రాథోడ్, బీజేపీ సీనియర్ నాయకులు సుబ్బారావు,జిల్లా నాయకులు మన్నె కృష్ణారావు, మండల ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, మండల నాయకులు కందరబోయిన వెంకటర మణ, సయ్యద్ మోహినుద్దీన్, కందరబోయిన గోపి, కొండా హర్షవర్ధన్, తంగెళ్ల సతీష్, బానోత్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు



# మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం



**కల్వకుర్తి, నవంబర్ 2 (నినాదం) :** కల్వకుర్తి మండలం పంజుగుల గ్రామానికి చెందిన జక్కుల బాలమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందింది. బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఫోన్లో కుటుంబ సభ్యులను పరామర్శించి బాలమ్మ మృతికి ప్రగాఢ సానుభూతి తెలిపి, మృతురాలు కుటుంబానికి తక్షణమే ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అధైర్య పడొద్దు అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు దారమోని గణేష్, కాజా, సాయిబాబా, పెద్దిరాజు, చంద్రయ్య, శ్రీను, సురేందర్, మేస్త్రిరి శీను తదితరులు ఉన్నారు.

# యువత తమ శక్తిని తెలుసుకుంటే ప్రపంచాన్నే మార్చగలరు

**ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్, నవంబర్ 2 (నినాదం):** కుత్బుల్లాపూర్ సర్కిల్లోని మున్సిపల్ కార్యాలయం సమీపంలో స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో "ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలకు ఎమ్మెల్యే కే వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరై ఘనంగా నివాళులర్పించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకల సందర్భంగా నిర్వహించిన "3కె రన్" లో భారీ సంఖ్యలో పలు పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు, యువకులు పాల్గొనగా ఈ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత తమలోని శక్తిని తెలుసుకొని సమాజ హితం కోసం పని చేసినట్లయితే ప్రపంచాన్నే మార్చవచ్చని అన్నారు. యువత డ్రగ్స్, మద్యం వంటి దుర్ వ్యసనాలకు అలవాటు కాకుండా ఉజ్వల భవిష్యత్తుకై ఆలోచించి అందుకు తగ్గ ప్రణాళికలతో సాగితే బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. పిల్లల నడవడికపై తల్లిదండ్రులు ఒక కన్నేసి ఉంచాలన్నారు. అనంతరం "3కె రన్" లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులకు, యువకులకు ప్రశంసా పత్రాలను ఎమ్మెల్యే చేతుల మీద అందజేశారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల సీఐ మల్లేశం, సాయి సిద్ధార్థ హాస్పిటల్ ఎండి. కిరణ్ గ్రంధి, ప్రముఖ వ్యాపారవేత్త మోహన్ రావు, స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షులు జల్దా లక్ష్మీనాథ్, సభ్యులు శ్రీకాంత్, మధుబాబు, తిమ్మయ్య, నవీన్, విజయ్, సత్యనారాయణ, శ్రీనివాస్, సందీప్, అల్లావుద్దీన్, సంతోష్ బాబు, ఆనంద్, రమ్మీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





NINADAM CINEMA

## నేను చేసిన క్యారెక్టర్.. ఇప్పటి వరకూ ఏ హీరో చేయలేదు


**: సుధీర్ బాబు**




నవ దళపతి సుధీర్ బాబు సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలలో నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ 'జటాధర'. ఈ సినిమాకు వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సమర్పిస్తున్న ఈ మూవీని శివిన్ నారంగ్, అరు?ణ అగర్వాల్, ప్రేరణ అరోరా నిర్మించారు. ఈ చిత్రంలో శిల్పా శిరోద్కర్ కీలక పాత్ర పోషించారు. జటాధర నవంబర్ 7న హిందీ, తెలుగు భాషల్లో విడుదల కానుంది. ఈ సందర్భంగా.. మూవీ మేకర్స్ గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఇందులో పాల్గొన్న సుధీర్ బాబు మాట్లాడుతూ.."కృష్ణ గారి అల్లుడు, మహేష్ బాబు గారి బావ. ఇది నేను గర్వంగా ప్రేమగా ఒప్పుకుంటున్నాను. నేను యాక్టర్ అవ్వాలనుకున్న మూమెంట్ తలుచుకుంటే భయమేస్తుంది. యాక్టర్ అవ్వాలని కోరికనే పర్మినెంట్‌గా చంపేయాలనుకున్నాను. ఎందుకంటే కోరిక ఎంత బలంగా ఉందో రెస్పాన్సిబిలిటీ కూడా అంతే ఉంది. యాక్టర్‌గా సక్సెస్ అవుతానా? ప్రేక్షకులు నన్ను యాక్సెప్ట్ చేస్తారా? ఇలా చాలా భయాలు ఉండేవి. కాకపోతే నేను మొండి వాడిని. కృష్ణ అల్లుడు, మహేష్ గారి బావగానే ప్రయత్నాలు మొదలు పెట్టాను. ఎంతోమంది నిర్మాతలను కలిసాను. అడిషన్స్ ఇచ్చాను. యాక్షన్ వీడియోలు పట్టుకుని ప్రతి ఆఫీస్‌కి తిరిగాను. నాకు దొరికింది ఒక ఎక్స్ట్రాగా ఒక కాఫీ మాత్రమే. కృష్ణానగర్ కష్టాలు తెలియకకోవచ్చు కానీ ఫిలింనగర్ బాధలు తెలుసు. తిండి లేకపోతే ఆ బాధ ఎలా ఉంటుందో నాకు తెలియదు గానీ, కళ్ళ ఎదురుగా తిండి ఉండి నిరాశతో ముద్ద దిగని ఆ బాధ ఎలా ఉంటుందో నాకు తెలుసు. బస్సులో నేను ట్రావెల్ చేయకపోవచ్చు. కానీ కారులో కూర్చుని ఏడవడం తెలుసు. ఇవన్నీ నేను సింపతి కోసం చెప్పట్లేదు. అలా అయితే నా మొదటి సినిమా అప్పుడే చెప్పేవాడిని. ఇప్పుడు నాకు సింపతీ అవసరం లేదు. ప్రేమ గౌరవం చాలు. మీరందరూ మహేష్ బాబు గారిపై ప్రేమతోనే వచ్చారు. అందరికీ థాంక్యూ సో మచ్. కానీ ఇందులో ఎవరో ఒకరు ఏదో మూలన నాకోసం వచ్చి ఉంటారు. నా కోసం చప్పట్లు కొట్టి ఉంటారు. నాకు మన సుకు తెలుస్తుంది. ఎవరో ఒకరు నా కోసమైతే వచ్చారు. మీ కష్టపడతాను. కానీ ఆ ఒక్కడి కోసం ప్రాణం పెట్టేస్తాను. గెలిచే వరకు కూడా పోరాడాలి. లేదా చచ్చే వరకు పోరాడాలి. జటాధరలో డైలాగ్ ఇది. నా రియల్ లైఫ్ లో కూడా యూజ్ అవుతుంది. మహేష్ గారు హెల్ప్ చేయడానికి రెడీగా ఉన్నా ఏ ఒక్క రోజు కూడా హెల్ప్ చేయమని అడగలేదు. జటాధర నేను చేసిన 20 సినిమాల్లో ది బెస్ట్ స్క్రిప్ట్. సినిమా చూస్తున్నప్పుడు మీకే అర్థమ వుతుంది. ఇప్పటివరకు తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఇలాంటి క్యారెక్టర్ ఏ హీరో చేయలేదు. ఘోస్ట్ హంటర్ క్యారెక్టర్ లో కనిపిస్తాను. ఈ సినిమా దెయ్యాలు దేవుడు ఉన్నాయని నమ్మేవారికి, లేవని నమ్మేవారికి ఇద్దరికీ సమానంగా నచ్చుతుంది. ప్రతి దానికి ఒక సైంటిఫిక్ రీజన్ తో చెప్పడం జరిగింది. నవంబర్ 7న అందరూ రెడీ అయిపోండి" అని అన్నారు.

## ఫైనల్లీ గుడ్‌న్యూస్ ప్రకటించిన రామ్ పోతినేని..

**ఫుల్ ఖుషీలో అభిమానులు**



ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని మోస్ట్ ఎవైటెడ్ యూనిక్ ఎంటర్‌టైనర్ 'ఆంధ్రా కింగ్ తాలూకా' పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి మహేష్ బాబుపి దర్శకత్వం వహిస్తున్నారు. అద్భుతమైన ప్రమోషనల్ మెటీరియల్‌తో ఈ సినిమా భారీ బజ్‌ను సృష్టించింది. టైటిల్ గ్లింప్స్, పాటలు, టీజర్ ప్రతి ప్రమోషనల్ కంటెంట్ ఉత్సాహాన్ని పెంచింది. తాజాగా సినిమా షూటింగ్ మొత్తం పూర్తి చేసుకుంది. చివరి పాట చిత్రీకరణతో సినిమా నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా హీరో రామ్ ఒక స్పెషల్ నోట్ షేర్ చేశారు. "ఫైనల్లీ షూటింగ్ పూర్తయింది. నేను గర్వపడే సినిమా.. మనమందరం గర్వపడే ప్రాజెక్ట్ ఇది. నా కెరీర్‌లో ఈ అందమైన సినిమా ఇచ్చిన మహేష్‌కి ధన్యవాదాలు. నవంబర్ 28న 'ఆంధ్రా కింగ్ తాలూకా' మీ ముందుకు వస్తోంది" అని రాసుకొచ్చారు. ఈ విషయం తెలుసుకున్న రామ్ అభిమానులు సంతోషపడుతున్నారు. కాగా.. ఇప్పుడు సినిమా టీమ్ మొత్తం పోస్ట్ ప్రొడక్షన్ పనులు, ప్రమోషనల్ క్యాంపైన్‌పై ఫోకస్ చేస్తోంది. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తుండగా, కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర ఈ సినిమాలో సూపర్‌స్టార్‌గా కనిపించనున్నారు. రావు రమేశ్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణేష్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## లోకేష్ కనగరాజ్‌కు జోడీగా యంగ్ బ్యూటీ..


**వేశ్యగా కనిపించడంతో నెటిజన్లు షాక్**



కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ మరో కొత్త అవతారంలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఎన్నో బ్లాక్ బస్టర్ అందుకున్న ఆయన ఇటీవల 'కూలీ' చిత్రంతో ఘన విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. ప్రస్తుతం ఖైదీ-2, మరో భారీ ప్రాజెక్ట్ తెరకెక్కించాల్సి ఉండగా.. డైరెక్షన్‌కి బ్రేక్ ఇచ్చి కొత్త అవతారమెత్తబోతున్నాడు. హీరోగా బిగ్ స్క్రీన్‌పై కనిపించి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నాడు. ఈ సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలతో పాటు షూటింగ్ కూడా మొదలవగా.. నటీనటులను ఎంపిక చేసే పనిలో మేకర్స్ ఉన్నట్లు సమాచారం. ఇక ఇందులో లోకేష్‌కు జోడీగా పలువురి భామలను లైన్‌లో పెట్టినప్పటికీ చివరగా.. బాలీవుడ్ హీరోయిన్‌ను ఫైనల్ చేసినట్లు టాక్. తాజాగా, ఈ విషయంపై చిత్రబృందం స్పందించి బిగ్ అప్డేట్ ఇచ్చింది. లోకేష్ కనకరాజ్ సినిమాకు సంబంధించిన టైటిల్ టీజర్ విడుదల చేసి బిగ్ సర్‌ప్రైజ్ ఇచ్చారు. టైటిల్‌తో రాబోతుండగా.. ఇందులో లోకేష్ కనగరాజ్ దేవదాసుగా కనిపించనుండగా.. ఆయనకు జోడీగా చంద్ర పాత్రలో బాలీవుడ్ బ్యూటీ వామిక గబ్బి నటించనుంది. ఇక ఇందులో వేశ్యగా కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఇక రిలీజ్ చేసిన టీజర్‌లో లోకేష్ ముఖమంతా రక్తంతో గన్ పట్టుకుని హోటల్ నుంచి బయటకు పోతుండగా.. ఇక ఆమె జడలో గులాబీ పువ్వు పెట్టుకుని నిరోధ్ ప్యాకెట్ తీసుకుని అతని కోసం ఒక గదిలోకి వెళ్లడం.. అక్కడ వాళ్లిద్దరూ ఎదురు పడటం.. అక్కడితో ఈ టైటిల్ టీజర్ ను కట్ చేశారు. ఇది చాలా బోల్డ్ గా ఉంది. ఈ టీజర్ చూస్తుంటే ఫుల్ యాక్షన్‌తో రాబోతున్నట్లు తెలుస్తోంది. ఇక అది చూసిన నెటిజన్లు షాక్ అవుతున్నారు. కాగా.. ఈ సినిమా అరుణ్ మాతేశ్వరన్ దర్శకత్వం వహిస్తుండగా.. బడా నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం అందిస్తున్నారు. వచ్చే ఏడాది వేసవిలో మూవీని సమ్మర్ స్పెషల్‌గా విడుదల చేయబోతున్నారు.

## షారుఖ్ ఖాన్ బర్త్‌డే సర్‌ప్రైజ్..

**'కింగ్' సినిమా నుంచి బిగ్ అప్డేట్ విడుదల**



బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ వరుస సినిమాలతో బాక్సాఫీసు వద్ద సందడి చేస్తున్నారు. ఆయన నటిస్తున్న చిత్రాల్లో 'కింగ్' ఒకటి. రీవెంజ్ యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతుండగా.. ఈ సినిమాకు సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో విలన్‌గా అభిషేక్ బచ్చన్ అనిల్ కపూర్, రాఘవ్ జుయల్, హర్షద్ వార్సీ, జాకీ షరఫ్ కీలక పాత్రలో కనిపించనుండగా.. దీపికా పదుకొణె హీరోయిన్‌గా నటిస్తోంది. అలాగే ఈ సినిమాతో షారుఖ్ కూతురు సుహానా ఖాన్ కూడా భాగం కావడం విశేషం. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న 'కింగ్' మూవీ నుంచి అప్డేట్స్ ఎప్పుడెప్పుడు వస్తాయా? అని అంతా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో.. నేడు షారుఖ్ ఖాన్ పుట్టినరోజు కావడంతో 'కింగ్' సినిమాకు సంబంధించిన టైటిల్ టీజర్ విడుదల చేసి అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఇక ఇందులో బాద్‌షా ఊహించని అవతారంలో కనిపించాడు. చెవి పోగుతో.. నోట్లో కింగ్ కార్డు పెట్టుకుని ముక్కులోంచి రక్తం కారుతున్నా పట్టించుకోకుండాయాక్షన్ మోడ్ లో ఉన్నాడు. వర్షంలో విలన్స్‌ను చితక్కొడుతూ.. కొత్త అవతారంతో అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇక అది చూసిన ఫ్యాన్స్‌లో అంచనాలు పెరిగిపోతున్నాయి. కాగా.. వచ్చే ఏడాది విడుదల కాబోతున్నట్లు సమాచారం.

## ఆ సినిమా నా కెరీర్‌పై చాలా ప్రభావం చూపింది..

**శ్రీలీల షాకింగ్ కామెంట్స్**



క్రేజీ బ్యూటీ శ్రీలీల 'మాస్ జాతర'తో సినీ ప్రియులను అలరిస్తోంది. అప్పుడే మరో సినిమాను లైన్‌లో పెట్టేసింది. ప్రస్తుతం ఈ భామ 'ఉస్తాద్ భగత్ సింగ్' పనుల్లో ఫుల్ బిజీ అయిపోయింది. వరుస చిత్రాల్లో నటిస్తున్న శ్రీలీల 'పుష్ప-2'లో ఐటమ్ సాంగ్ కూడా చేసి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇదిలా ఉంటే.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె షాకింగ్ కామెంట్స్ చేసింది. "పుష్ప సినిమా నా కెరీర్‌పై ప్రభావం చూపింది. అలాంటి పెద్ద ప్రాజెక్టులో భాగం కావడం నాకు గర్వకారణం. కానీ ఇలాంటి ఐటమ్ సాంగ్స్ వేరే సినిమాల్లో మాత్రం చేయను. ఇకపై ఐటమ్ సాంగ్ చేసి తప్పు చేయాలనుకోవడం లేదు. ప్రపంచవ్యాప్తంగా రికార్డులు సృష్టించిన చిత్రంలో నేను భాగం అవ్వడం నాకు గర్వంగా అనిపించింది. ఇండస్ట్రీలో నన్ను చాలామంది బెస్ట్ డ్యాన్సర్‌గా మాత్రమే చూస్తున్నారు. కానీ నేను కేవలం డ్యాన్సర్ కాదు, మంచి నటిని కూడా అని గుర్తించడం లేదు. నా పర్ఫామెన్స్ అందరికీ తెలిసినప్పటికీ డ్యాన్సర్‌గానే చూస్తున్నారు. అలాంటి ఆలోచనలు మార్చడం అంత తేలిక కాదు.. ఎవరి అభిప్రాయం వారిది. నా పని మాత్రం ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయడం. అందుకే ప్రతి సినిమాలో కొత్తగా ఏదైనా చూపించాలని ప్రయత్నిస్తున్నాను" అని చెప్పుకొచ్చింది. దీంతో ఈ విషయం తెలుసుకున్న నెటిజన్లు షాక్ అవుతున్నారు. ఐటమ్ సాంగ్స్ చేయడం అంత పెద్ద తప్పేమి కాదు.. ఫేమ్ పెరుగుతుందని సలహాలు ఇస్తున్నారు.

## హీరోగా ఎంట్రీ ఇవ్వబోతున్న మరో వారసుడు..

**హీరోయిన్‌గా క్రేజీ బ్యూటీ ఫిక్స్!**





సినీ ఇండస్ట్రీలో స్టార్ కిడ్స్ హవా నడుస్తోంది. ప్రముఖుల వారసులు హీరోలుగా, హీరోయిన్లుగా ఇండస్ట్రీకి పరిచయం అవుతూ సత్తా చాటుతున్నారు. తల్లిదండ్రుల లెగసీని కాపాడుకోవడంతో పాటు తమ టాలెంట్‌ను బయటపెడుతూ ప్రశంసలు పొందుతున్న వారెందరో. ఇక ఇప్పుడు మరో వారసుడు ఇండస్ట్రీకి ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు సమాచారం ప్రముఖ సంగీత దర్శకుడు విద్యాసాగర్ తనయుడు హర్షవర్ధన్ హీరోగా పరిచయం కాబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. తెలుగు, హిందీ, మలయాళ, హిందీ భాషల్లో అనేక చిత్రాలకు సంగీతాన్ని అందించి పేరు సంపాదించుకున్న విద్యాసాగర్.. ఇప్పటికీ పలు ప్రాజెక్టులు చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన కుమారుడు హర్షవర్ధన్ కూడా సంగీతాన్ని నేర్చుకుని సంగీత కచేరిలో పాల్గొంటూ గుర్తింపు తెచ్చుకుని.. నటనపై ఆసక్తితో హీరోగా ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. ఇక ఈ చిత్రానికి లింగస్వామి దర్శకత్వం వహిస్తున్నట్లు టాక్. ఇది రోడ్డు ట్రావెలింగ్ ఇతివృత్తంతో సాగే యాక్షన్‌తో కూడిన కథ అని తెలుస్తోంది. ఇక ఇందులో హర్షవర్ధన్ సరసన రుక్మిణి వసంత్ ను తీసుకోవాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు వార్తలు వైరల్ అవుతున్నాయి. ఇటీవల మదరాసీ, కాంతార:చాప్టర్1 సినిమాలతో వరుస హిట్స్ సాధించిన రుక్మిణి అయితే బాగా సెట్ అవుతుందని భావించి ఆమెకి కథ చెప్పగా.. నటించేందుకు ఒప్పుకున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే షూటింగ్‌లోనూ పాల్గొనబోతుందట. ఇందులో నిజమెంత అనేది తెలియనప్పటికీ ఈ విషయం తెలుసుకున్న వారంతా అమ్మడు లక్కీ చాన్స్ కొట్టేసిందని అంటున్నారు.

ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787